అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సోమవారం 17-4-2023



న్యూఢిల్లీ: రెడ్ లైట్ సిగ్నల్ వద్ద ట్రాఫిక్ లో కార్మికుడు.

సంపుటి : 9 | సంచిక : 106 | Published from Hyderabad,Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50





గంటలు

56 ప్రశ్నలు



ఇంటరాగేషన్..

సీబీఐ ముందు హాజరైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

- దేశ రాజధాని వీధుల్లో ఆప్ నిరసనలు
- సీబీఐ కార్యాలయం వద్ద పంజాబ్ సీఎంతో పాటు ఢిల్లీ మంత్రులు ధర్నా
- వందలాది మంది అరెస్టు.. వివిధ పోలీస్ స్టేషన్లకు తరలింపు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ను సీబీఐ అధికారులు తొమ్మిది గంటలు పాటు విచారించారు. ఆదివారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కార్యాలయంలో సీబీఐ అధికారుల ముందు కేజ్రీవాల్ హాజరయ్యారు. దాదాపు తొమ్మిది గంటల పాటు ..56 ప్రశ్నలు వేశారు. ఇలా సుదీర్ఘంగా సీబీఐ అధికారులు ఆయనను ప్రశ్నించారు. లిక్కర్ కుంభకోణంలో సాక్షిగా వాంగ్మూలం నమోదుకే కేజ్రీవాల్‌ను సీబీఐ ప్రశ్నించనున్నట్లు సమాచారం. అంతకుముందు ఆయన రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీ సమాధి వద్ద ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి ...5లో

ఢిల్లీ మద్యం కేసు ఓ కల్పితం : ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

వివరాలు 5లో


ఎన్సీఆర్టీ చూపు

విద్యార్థులపై ప్రతికూల ప్రభావం

లెక్కలు..సైన్స్ వైపు

- ప్రాథమిక అవగాహన లోపిస్తుంది
- ప్రవేశ పరీక్షలకు కూడా సన్నద్ధం కాలేరు : ఎన్సీఈఆర్టీ నిర్ణయంపై విద్యావేత్తలు

ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుంచి చరిత్ర, రాజకీయ శాస్త్రానికి సంబంధించిన కొన్ని చాప్టర్లను తొలగించడమే కాదు... లెక్కలు, సైన్స్ సబ్జెక్టులలోని కొన్ని కీలక అంశాల 'హేతుబద్ధీకరణ' ప్రయత్నాలు కూడా విద్యార్థుల అభ్యసనంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



న్యూఢిల్లీ : పాఠశాల విద్యకు సంబంధించిన విధానాలు, కార్యక్రమాలపై ఎన్సీఈఆర్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలు సూచనలు చేసింది. విద్యార్థులపై భారం తగ్గించే పేరిట, హేతుబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా చాప్టర్లను తొలగించామని కుంటిసాకులు చెప్పింది. లెక్కల సబ్జెక్టులో యూక్లిడ్ డివిజన్ లెమ్మా (రెండు సంఖ్యల గసాభాను కనుగొనడం), వెక్టర్ ఆల్‌జీబ్రా (సదిశ బీజగణితం) చాప్టర్లను, జీవశాస్త్రంలోని రీప్రొడక్టివ్ సిస్టమ్స్ (ప్రత్యుత్పత్తి వ్యవస్థ) చాప్టర్‌ను తొలగించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు అమలులోకి వస్తాయి. ఈ చాప్టర్లను తొలగించడం వల్ల విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై ప్రాథమిక అవగాహన లోపిస్తుందని విద్యావేత్తలు, ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక జేఈఈ, నీట్, నాటా వంటి ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల అవకాశాలపై కూడా ప్రభావం పడుతుంది. ఈ నిర్ణయంతో 11, 12 తరగతుల పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని పర్వీథ్ బంబా అనే ఉపాధ్యాయుడు చెప్పారు. దేశంలో అనేక ప్రవేశ పరీక్షలకు సీబీఎస్ఈ సిలబస్ ప్రామాణికంగా ఉంటోంది. గత కొంతకాలంగా ఈ సిలబస్‌ను బోర్డు తగ్గించి వేస్తోంది. దీంతో ప్రవేశ పరీక్షలకు సిద్ధపడడం విద్యార్థులకు కొంచెం సులభమవుతోంది. అయితే పదో తరగతిలో సిలబస్‌ను తొలగించడం వల్ల 11,12 తరగతుల సిలబస్‌ను అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. పాఠ్యాంశాలను మరింత లోతుగా అధ్యయనం చేయాలనుకునే విద్యార్థులకు ఆ అవకాశం లేకుండా పోతుంది.

'సెకండరీ గ్రేడ్‌లో మొక్కలు, జంతువులకు సంబంధించిన చాప్టర్లను తొలగించడంతో పాటు ప్రాథమిక తరగతుల నుండి కూడా తీసేశారు. ఈ పాఠ్యాంశాలను గురించి విద్యార్థులు ఇక ఎలా తెలుసుకుంటారు ?' అని ఒక ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు ప్రశ్నించారు. జేఈఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన ముఖ్యమైన చాప్టర్లను సైతం భౌతికశాస్త్రం నుంచి తొలగించారు. ఎన్సీఈఆర్టీ నిర్ణయం వల్ల మంచి కంటే చెడే ఎక్కువ జరిగిందని ఢిల్లీ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ ఒకరు వ్యాఖ్యానించారు. కొన్ని పాఠశాలల్లో మాత్రం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తొలగించిన చాప్టర్లను సైతం బోధిస్తున్నారు. మరికొన్ని పాఠశాలలు విద్యార్థుల కోసం బ్రిడ్జి కోర్సులు నడుపుతున్నాయి.

అదానీ అంటేనే స్పీకర్‌కు భయం

పార్లమెంట్‌ను సజావుగా నడపనివ్వని బీజేపీ సర్కార్ : రాహుల్ గాంధీ



బెంగళూర్ : కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక కసరత్తు కొలిక్కిరావడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారంపై దృష్టి పెట్టాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆదివారం కోలార్ ర్యాలీలో పాల్గొని ఓటర్లపై వరాల జల్లు కురిపించారు. అదానీ అంశాన్ని పార్లమెంట్ ముందుకొచ్చేలా చేసేందుకు స్పీకర్ భయపడ్డారని రాహుల్ గాంధీ అన్నారు. అదానీ డొల్ల కంపెనీ నడుపుతున్నారని పార్లమెంట్ వేదికగా తాను చెప్పాననీ, చరిత్రలో తొలిసారిగా బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌ను సజావుగా సాగనివ్వలేదని రాహుల్ మండిపడ్డారు. తనపై వచ్చిన ఆరోపణలపై స్పందిస్తానని తాను రెండుసార్లు స్పీకర్‌కు లేఖ రాసినా తనకు అవకాశం ఇవ్వలేదన్నారు. తానేమీ చేయలేనని స్పీకర్ నవ్వుతూ నిస్సహాయత వ్యక్తం చేశారని చెప్పారు.

కర్నాటకలో అవినీతి బీజేపీ సర్కార్‌ను గద్దె దింపాలని ఓటర్లకు పిలుపు ఇచ్చారు. కాగా, కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు టికెట్ల పంపిణీ కాషాయ పార్టీలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇక కనకపుర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సోమవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నట్టు కర్నాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ వెల్లడించారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం 130 స్థానాల్లో విజయం సాధిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ సీఎం వీరప్ప మొయిలీ ధీమా ...5లో



భారీ అగ్ని ప్రమాదం

- టింబర్ డిపో నుంచి భవనంలోకి మంటలు
- దంపతులతో సహా చిన్నారి సజీవ దహనం
- ప్రభుత్వం తరపున రూ.6 లక్షలు, టింబర్ యాజమాన్యం రూ.25లక్షల సాయం
- హైదరాబాద్ కుషాయిగూడలో ఘటన

నవతెలంగాణ-కాప్రా/ సిటీబ్యూరో

హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కుషాయిగూడ లోని ఓ టింబర్ డిపోలో ఆదివారం తెల్లవారుజామున మంటలు చెలరేగి.. పక్కనే ఉన్న భవనంలోకి వ్యాపించడంతో అందులో ఉన్న దంపతులతో సహా ఓ చిన్నారి సజీవ దహనమయ్యారు. వివరాల్లోకెళ్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తికి చెందిన నరేశ్, సుమ దంపతులు రెండేండ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి కుషాయిగూడలోని సాయినగర్ కాలనీలో వారి ఇద్దరి కొడుకులతో కలిసి నివసిస్తున్నారు. నరేశ్ ఓ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. ఇదిలా ఉండగా ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వీరు నివసిస్తున్న భవనం పక్కనే ఉన్న టింబర్ డిపోలో మంటలు చెలరేగాయి. అవి అలాగే వ్యాపించి భవనానికి అంటుకోగా నరేశ్(35), సుమ(28), వారి చిన్న కొడుకు జోషిత్(5) సజీవ దహనమయ్యారు. పెద్ద కుమారుడు సమీప బంధువుల ఇంట్లో పడుకోవడంతో ప్రమాదం బారి నుంచి తప్పించుకున్నాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అగ్ని మాపక ...5లో



మాతృభాషలో సీఏపీఎఫ్ కానిస్టేబుల్ పరీక్ష

- దక్షిణాది రాష్ట్రాల ఒత్తిడితో కేంద్రం వెనకడుగు

న్యూఢిల్లీ : కేంద్ర సాయుధ పోలీసు బలగాల్లో (సీఏపీఎఫ్) కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించే పరీక్షను ఇకపై 13 ప్రాంతీయ భాషల్లోనూ జరుపుతారు. తెలుగుతో పాటు అసోమీ, బెంగాలీ, గుజరాతీ, మరాఠీ, మళయాళం, కన్నడ, తమిళం, ఒడియా, ఉర్దూ, పంజాబీ, మణిపురి, కొంకణి భాషల్లో ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇందుకు కేంద్ర హోం శాఖ ఆమోదముద్ర వేసింది. ఎప్పటి మాదిరిగానే ఇంగ్లీషు, హిందీ భాషల్లో కూడా ...5లో

అవార్డుల ప్రదానోత్సవంలో అపశ్రుతి

- మహారాష్ట్ర లో ఎండ వేడికి తట్టుకోలేక 8 మంది మృతి
- అమిత్ షా ఉన్న సభలోనే పిట్టల్లా రాలిన జనం..
- సరైన ఏర్పాట్లు చేయని శిండే సర్కార్





ముంబయి: మహారాష్ట్ర భూషణ్-2022 అవార్డు ప్రదానోత్సవంలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఎండ వేడిమి భరించలేక 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మంది వడదెబ్బకు గురయ్యారు. వారిని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే వెల్లడించారు. కార్యక్రమం పూర్తయిన ...5లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

సంబల్‌పూర్‌లో పథకం ప్రకారమే హింసాకాండ

- 79 మంది అరెస్టు : ఎస్పీ
- బాధ్యులపై కఠిన చర్యలు : డీజీపీ
- కొనసాగుతున్న కర్ఫ్యూ, ఇంటర్నెట్ నిషేధం



12 నుంచే అల్లర్లు

సంబల్‌పూర్‌లో హనుమాన్ జయంతికి ముందు నుంచే అల్లర్లు ప్రారంభమయ్యాయి. ఈ నెల 12న హనుమాన్ జయంతి సమన్వయ సమితి నేతృత్వంలో జరిగిన బైక్ ర్యాలీ సందర్భంగానూ ఘర్షణలు జరిగాయి. పట్టణంలో అనేక ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. వివిధ వర్గాలతో చర్చల అనంతరం హనుమాన్ జయంతి నిర్వహించుకోవడానికి ప్రజలకు పోలీసులు అనుమతి ఇచ్చారు. మళ్లీ తీవ్ర స్థాయిలో అల్లర్లు జరిగాయి.

భువనేశ్వర్ : ఒడిశాలోని ప్రముఖ రాజకీయ, సాంస్కృతిక నగరమైన సంబల్‌పూర్‌లో పథకం ప్రకారమే హనుమాన్ జయంతి సందర్భంగా మతతత్వ మూకలు హింసాకాండకు పాల్పడ్డాయని సంబల్‌పూర్ ఎస్పీ బి.గంగాధర్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం ముందస్తు పథకం ప్రకారమే హింసాకాండకు పాల్పడ్డారని తెలిపారు. ఇందుకు కారకులైన వారిని మరింతమందిని అరెస్టు చేస్తామని చెప్పారు. ఈ నెల 12న బైక్ ర్యాలీ సందర్భంగా రాళ్ల దాడి, 14న ఊరేగింపు సందర్భంగా హింస, వాహన, దుకాణాలు, ఇండ్లకు నిప్పుపెట్టడం వంటి ఘటనలు జరిగాయన్నారు. తప్పుడు వార్తల వ్యాప్తిని అడ్డుకోవడానికి సోమవారం ఉదయం 10 గంటల వరకూ ఇంటర్నెట్‌ను ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. అల్లర్లకు సంబంధించి ఇప్పటివరకూ 79 మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరిలో 26 మంది ఈ నెల 12న రాళ్ల దాడికి పాల్పడిన వారని, మరో 53 మంది ఈ నెల 14న గృహ, దుకాణ, వాహన దహనాలకు, అల్లర్లకు పాల్పడినవారని చెప్పారు. ఈ అల్లర్లలో ఒక వ్యక్తి హత్యకు గురయ్యాడు. అల్లర్లతో అతనికి సంబంధం లేదని ఎస్పీ చెప్పారు.

ఒకటి రెండు రోజుల్లో సాధారణ వాతావరణం : డీజీపీ

హింసాకాండలో పాల్గొన్న భాగస్వాములైన వారందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఒడిశా డీజీపీ సునీల్ కె బన్సాల్ తెలిపారు.


ఒకటి రెండు రోజుల్లో సాధారణ పరిస్థితులు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ఫ్యూ సందర్భంగా ఆయన పట్టణంలో పర్యటించారు. పోలీసులకు, ఇతర పాలనా అధికారులకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఘర్షణలు చెలరేగిన నేపథ్యంలో శనివారం నుంచి అధికారులు కర్ఫ్యూ, ఇంటర్నెట్ నిషేధం విధించారు.

నగరంలోని ప్రతి వీధిలోనూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. సాధారణ అవసరాల కోసం ఆదివారం కొన్ని గంటల పాటు కర్ఫ్యూను సడలించారు.

రాజకీయ లబ్ది కోసం బీజేపీ యత్నం : బీజేడీ

సున్నితమైన పరిస్థితి నుంచి రాజకీయ లబ్ది కోసం బీజేపీ ప్రయత్నిస్తోందని బీజేడీ ఎమ్మెల్యే రాజ్‌కిషోర్ విమర్శించారు. బీజేపీకి ప్రతిదానిని మతతత్వ కోణంలో చూడటం అలవాటని అన్నారు. పరిస్థితిని అదుపు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రభుత్వం చట్టప్రకారం అన్ని చర్యలు తీసుకుందని బీజేడీ నాయకుడు, ఎమ్మెల్యే అమర్ సత్పతి చెప్పారు.

ప్రపంచ గమనం



మధ్యప్రాచ్యంలో అడుగంటుతున్న అమెరికా ఆధిపత్యం!

వాషింగ్టన్ : పశ్చిమ ఆసియాలోని ఉపప్రాంతం పేరే మధ్యప్రాచ్యం. ఆఫ్రికా, ఆసియా, ఐరోపా ఖండాలు కలిసే వ్యూహాత్మక ప్రాంతమే మధ్యప్రాచ్యం. భౌగోళిక-రాజకీయ ఆధిపత్యం కోసం చరిత్రలో ఈ ప్రాంతంలో ఈజిప్షియన్లు, గ్రీకులు, పర్షియన్లు, రోమన్లు, అరబ్బులు, టర్కులు, బ్రిటీష్, ఫ్రెంచ్, అమెరికన్లు, రష్యన్లవంటి అనేక జాతుల మధ్య ఎన్నో పోరాటాలు జరిగాయి. అలాగే పరస్పరం కత్తులు దూసుకునే మూడు మతాలకు (క్రైస్తవం, జుదాయిజం లేక యూదు మతం, ఇస్లాం) మధ్యప్రాచ్యమే జన్మస్థలం.

ఈ మధ్యకాలందాకా అప్రతిహత ఆధిపత్యాన్ని చెలాయించిన అమెరికా ఈ ప్రాంతంపై వేగంగా తన పట్టును కోల్పోతోంది. మధ్యప్రాచ్యంలో ప్రధాన పాత్రధారులందరికీ అమెరికా దూరమైంది. ఈ ప్రాంతంలో దాదాపు అన్ని దేశాలూ అమెరికాను ఆనందపరచటానికి నిర్ణయాలు తీసుకోవటం మానేశాయి. టర్కీలో అమెరికా పలుకుబడి నామమాత్రం అయింది. ఇరాన్‌తో అమెరికా శత్రుత్వం పెంచుకుంది. సౌదీ అరేబియాతో సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పాలస్తీనాతో అమెరికాకు ఎటువంటి సంబంధమూ లేదు. రష్యా, చైనాలతో సంబంధాల విషయంలో వచ్చిన తేడావల్ల అమెరికాకు ఇజ్రాయిల్‌తో కూడా ఇబ్బందికరంగానే ఉంది. ఈజిప్టుకు అమెరికా అంటే అంత గౌరవం లేదు. తన ప్రయోజనాలను తాను చూసుకుంటూ పక్కా వ్యాపార దేశంగా మారిపోయిన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అమెరికాతో ఎంతవరకు ఉండాలో అంతవరకే ఉంటోంది.

అమెరికా మాత్రమే ఈ ప్రాంతంపైన తన పట్టును కోల్పోలేదు. ఒకప్పుడు ఈ ప్రాంతంపై ఆధిపత్యాన్ని చెలాయించిన గత కాలపు సామ్రాజ్యవాద దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్ కూడా తమ పలుకుబడిని కోల్పోయాయి.

ఈ కాలక్రమంలో ఇరాన్‌తో అమెరికా శత్రుత్వం పెంచుకుంది. ప్రచ్ఛన్న యుద్ధానంతర కాలంలో ఇరాక్, సిరియాలలో అమెరికా అనేక వ్యూహాత్మక తప్పిదాలను చేసింది. పర్యవసానంగా వివిధ మధ్యప్రాచ్య దేశాలలో ఇరాన్ పలుకుబడి పెరిగి ఇరాన్ అనుకూల శక్తులవల్ల ఇజ్రాయిల్, ఇతర గల్ఫ్ దేశాలలో అభద్రతాభావం ఏర్పడింది. ఈ అభద్రతవల్లే ఇరాన్ అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. ఇరాన్‌ను తన సైనిక శక్తితో అమెరికా భయపెడుతున్నప్పటికీ గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ పలుకుబడిని తగ్గించలేకపోయింది.

ఈమధ్య కాలంలో అమెరికా-సౌదీ అరేబియా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇస్లాం వ్యతిరేకత, సౌదీ అరేబియా టెర్రరిస్టుల స్థావరం అనే అపోహ అమెరికాకు ఉండటంవల్ల ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. అత్యంత కరడుగట్టిన ఇస్లామిక్ సమాజంగావున్న సౌదీలో ఎమ్ బి ఎస్ గా పిలవబడుతున్న రాకుమారుడు మహమ్మద్ బిన్ సల్మాన్ పెద్ద ఎత్తున్న సంస్కరణలను ప్రవేశపెట్టాడు. తత్ఫలితంగా సౌదీలో వేగంగా సామాజిక ఉదారీకరణ జరుగుతోంది. అయినప్పటికీ అమెరికాలోవున్న సామాజిక విలువలకు, సౌదీ సమాజానికి మధ్య తేడా పూడ్చనలవికానంతగా ఉంది.

అమెరికా అధ్యక్షుడు బైడెన్ అవలంబిస్తున్న "అమెరికా ఫస్ట్" విధానంవల్ల సౌదీతో సహా ఇతర దేశాలలో కూడా జాతీయ ప్రయోజనాలతో రాజీపడకూడదనే భావన ఏర్పడింది. అమెరికాలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో తమ డెమోక్రాటిక్ పార్టీ గెలుపుకు అనుకూలంగా ఉంటుందని చమురు ధరను తగ్గించటానికి చమురు ఉత్పత్తి స్థాయిని పెంచాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ కోరినప్పుడు సౌదీ అరేబియా సానుకూలంగా స్పందించలేదు. అలాగే తన ప్రత్యర్థులైన చైనా, రష్యాలకు వ్యతిరేకంగా అమెరికా సౌదీ మద్దతు కోరినప్పుడు కూడా సౌదీ అంగీకరించలేదు. ఉక్రెయిన్‌లో రష్యా చేస్తున్న యుద్ధం తప్పైనప్పటికీ అది నాటో విస్తరణవల్ల, అమెరికా జోక్యంవల్ల జరుగుతోందని సౌదీ అరేబియా భావిస్తోంది. ఈ సందర్భంగా లెబనాన్, సిరియాలలో ఇజ్రాయిల్ దాడులు, ఇరాక్‌పైన అమెరికా చేసిన ఘోరమైన యుద్ధం, లిబియాలో నాటో జోక్యం, సిరియాలో అమెరికా రహస్య కార్యకలాపాలు సౌదీ అరేబియా గుర్తుచేసింది. మధ్యప్రాచ్యంలో అమెరికా ఆచరణకు భిన్నంగా చైనా వ్యవహరిస్తోంది. చైనా చమురు దిగుమతుల్లో మూడవ వంతు జీసీసీ దేశాల నుంచే వస్తోంది. అన్నింటికంటే ఎక్కువగా సౌదీ అరేబియా నుంచే చైనా చమురును దిగుమతి చేసుకుంటోంది. జీసీసీ దేశాల చమురు ఎగుమతుల్లో 6వ వంతు, ఇరాన్ చమురు ఎగుమతుల్లో 5వ వంతు, ఇరాక్ చమురు ఎగుమతుల్లో సగం వరకు చైనా దిగుమతి చేసుకుంటూ ఈ ప్రాంతంలో ప్రముఖ వ్యాపార భాగస్వామిగాను, పెట్టుబడిదారుగాను చైనా ఎదిగింది. పర్యవసానంగా మధ్యప్రాచ్య దేశాలు చైనాతో సంపర్కాన్ని మరింతగా కోరుకుంటున్నాయి. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో 17 అరబ్ దేశాలు పాల్గొంటున్నాయి. అమెరికా పెట్టిన ఆక్షలవల్ల ఇరాన్ ముందుగా చైనావైపు, ఆ తరువాత రష్యావైపు మొగ్గింది.

సౌదీ అరేబియాతో సహా మధ్యప్రాచ్య దేశాలలో చాలావరకు అమెరికాపైన అతిగా ఆధారపడకూడదనే భావనకు వచ్చాయి. అందువల్ల అవి చైనా, రష్యా, ఇండియావంటి దేశాలతో సంబంధాలను మెరుగుపరుచుకుంటున్నాయి. అంతర్జాతీయ రాజకీయాలలో తమ ప్రయోజనాలకు భిన్నంగా అమెరికాకు కొమ్ముకాయటం మానుకున్నాయి. అమెరికావలే చైనా ఈ ప్రాంతంలోని దేశాల రాజకీయ వ్యవస్థలను, సామాజిక విలువలను మార్చుకోమని కోరటం లేదు. చైనా ఈ దేశాలను, నాయకులను అవమానించటం లేదు. ఇలా చైనా వాణిజ్యం, పెట్టుబడుల మీద దృష్టిని సారించి పశ్చిమాసియాలోని రాజకీయ తగాదాల జోలికి పోకపోవటంవల్ల ఇరాన్, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, జోర్డాన్, సిరియాలతోసహా అన్ని మధ్యప్రాచ్య దేశాలతో చైనాకు సత్సంబంధాలు ఏర్పడ్డాయి. ఒకవైపు చైనా వివిధ దేశాల మధ్య సంబంధాలను మెరుగుపడేలా చేస్తుంటే మరోవైపు అమెరికా మధ్యప్రాచ్యంలో చైనా పలుకుబడిని తగ్గించే ప్రయత్నం చేస్తోంది.

ఆవిధంగా లోపభూయిష్టమైన అమెరికా విధానాలవల్ల మధ్యప్రాచ్యంలో అమెరికా ఆధిపత్యం బలహీనపడి చైనా, రష్యాల ప్రాబల్యం వేగంగా పెరుగుతోంది.

ఫూలే, అంబేద్కర్ గొప్ప విప్లవకారులు

దేశ ఆర్థిక వ్యవస్థకు అంబేద్కర్ దిక్సూచి

- ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి
- ఎస్వీకేలో ఆకట్టుకున్న సాంస్కృతిక కళారూపాలు, షార్ట్ ఫిలిం ప్రదర్శన



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తుపాకీ గొట్టం ద్వారానే పోరాడే వాళ్లే కాదు జనంలో ఉంటూ సమాజ మార్పు కోసం కృషి చేసేవాళ్లు విప్లవకారులేనని టీఎస్‌పీఎస్‌సీ మాజీ చైర్మెన్, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. సమాజంలోని మూఢనమ్మకాలను, కుల వ్యవస్థ, మనువాద కోరల్ని కూకటివేళ్లతో సహా పీకి వేసేందుకు తమ వంతు కృషి చేసిన పూలే, అంబేద్కర్ గొప్ప విప్లవకారులు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, ఎస్వీకే ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిలను పురస్కరించుకుని సామాజిక సాంస్కృతికోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను బాగా ప్రభావితం చేసింది పూలే, కారల్ మార్క్స్ అనీ, అంబేద్కర్ ప్రతి ఆలోచనలోనూ, రచనలోనూ మార్క్సిస్టు భావజాలం కనిపిస్తుందని చెప్పారు. ఐదేండ్లు అధికారంలో ఉండి పదవి కోల్పోతేనే ప్రజలు గుర్తించని ఈ కాలంలోనూ వందల ఏండ్లు అయినా మార్క్స్, అంబేద్కర్ జనం నోళ్లలో నానటం గొప్ప విషయం అన్నారు. వారిద్దరి గురించి మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం నేటి యువతపై ఉందని నొక్కి చెప్పారు. లండన్ మ్యూజియంలో అంబేద్కర్, కారల్ మార్క్స్ విగ్రహాలు పక్కపక్కనే ఉండటం గమనార్హమన్నారు. విగ్రహాలు అలంకారప్రాయం కాదనీ, మహనీయులను స్మరించుకుంటూ వారి పోరాట స్ఫూర్తిని కొనసాగించేందుకు దోహదపడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు అంబేద్కర్ దిక్సూచి అనీ, ఇండియా ఆర్థిక నిర్మాణంపై పరిశోధనాపత్రం అందజేశారని గుర్తుచేశారు. అందుకే ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా అంబేద్కర్ బొమ్మ ఉంటుందని తెలిపారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఏడున్నరేండ్ల కోర్సును రేయింబవళ్లు కష్టపడి రెండేండ్లలో పూర్తిచేసిన గొప్ప జ్ఞాని అంబేద్కర్ అని కొనియాడారు. తమ వర్శిటీలో చదివి ప్రపంచాన్ని అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తిగా అంబేద్కర్‌ను కొలంబియా విశ్వవిద్యాలయం గుర్తించిందన్నారు. కొలంబియా వర్సిటీ ఏర్పడి 250 ఏండ్లు అయిన సందర్భంగా 2004లో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందన్నారు. బ్రిటన్‌లో అందరికీ హక్కు లేనిరోజుల్లోనే భారతీయులందరికీ సార్వత్రిక ఓటు హక్కు కావాలనే డిమాండ్‌ను బ్రిటీష్ పాలకుల ముందు పెట్టి దాని ఆవశ్యకతను వారికి వివరించిన మహనీయుడన్నారు. సైమన్ కమిషన్‌ను స్వాగతించి భవిష్యత్‌లో గొప్ప ఆధునిక రాజ్యంగా భారత్ రూపుదిద్దుకోవాలంటే పరిపాలనా వ్యవస్థ, చట్టసభల్లో అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం ఎలా ఉండాలనే ప్రతిపాదనను దాని ముందు పెట్టారని గుర్తుచేశారు. రాజ్యాంగ కమిటీలోని సభ్యులు లేవనెత్తిన ప్రతి ప్రశ్నకూ ఓపికగా సమాధానం ఇస్తూ భవిష్యత్ భారతానికి అవసరమైన రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. అంబేద్కర్ రచనలను నిషేధించినవాళ్లు, ఆయన రాసిన రాజ్యాంగాన్ని అంగీకరించని మనువాదులు నేడు రాజకీయాల కోసం ఆయన జపం చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ చేసిన సేవలకు తగిన గుర్తింపు రాకపోవడానికి మనువాదమే కారణమని నొక్కి చెప్పారు. అంబేద్కర్ కోరుకున్న ప్రజాస్వామ్య, లౌకిక, సార్వభౌమాధికార విలువలపై దాడి జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మనుషులను మనుషులుగా గౌరవించాలనీ, అందరికీ స్వేచ్ఛ కల్పించాలనే ఆయన ఆశయాలకు కేంద్రంలోని పాలకులు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు.



ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

కుల రక్కసి పసిమొదళ్లను ఏవిధంగా గాయపరుస్తున్నదనే అంశంపై జాన్ శ్రీధర్ నిర్మించిన 'చంద్రుడు' అనే షార్ట్‌ఫిలిం ద్వారా చక్కగా చూపెట్టారు. చిన్నచిన్న లోపాలుంటేనే భయపడి అమ్మో అని వెనకడుగు వేసేవారికి యూట్యూబ్ స్టార్ భాగ్య తన ఒంటికాలితో చేసిన నృత్యప్రదర్శన అబ్బురపరిచింది. ఔరా! ఏమి ప్రదర్శన..అనేలా కర్రసాము చేసి వీక్షకుల ప్రశంసలను చూరగొన్నది. 'మనువాదానికి మరణ శాసనం రాస్తున్నాం.... దేశాన్ని ప్రేమించుమన్నా!....జయహో అంబేద్కర్..' తదితర పాటలకు యువ కళాకారులు డ్యాన్స్‌లు చేశారు. గాయకులు తమ పాటలను ఆలపించారు.

అమెరికాలో మరో తెలుగు సంస్థ మాటా ఏర్పాటు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఉత్తర అమెరికాలో నివసిస్తున్న ప్రవాస తెలుగు ప్రజల కోసం సేవ, సంస్కృతి, సమానత్వం అందిస్తూ మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, యువతను ప్రోత్సహిస్తూ వయోదిక పౌరులకు ఉత్తమమైన సంరక్షణను అందించడం లక్ష్యంగా మన అమెరికన్ తెలుగు అసోసియేషన్(మాటా) పేరిట ఒక కొత్త తెలుగు సంఘం ఏర్పడింది. ఏప్రిల్ 14 శుక్రవారం న్యూజెర్సీలోని రాయల్ ఆల్బర్ట్ పాలస్‌లో జరిగిన ఈ గ్రాండ్‌లాంచ్ ఈవెంట్‌లో దాదాపు 2500 మంది తెలుగు ప్రజలు పాల్గొన్నారు. డా.వడ్డేపల్లి కృష్ణ రచించిన 'మాటా' స్వాగత గీతానికి పార్థసారథి సంగీతం అందించారు. ప్రముఖ నృత్యదర్శకులు స్వాతి అట్లూరి తన 70 మంది శిష్యబృందంతో ప్రదర్శించిన నృత్యం సభికుల్ని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మాటా వ్యవస్థాపకులు శ్రీనివాస్ గనగోని, ప్రదీప్‌సామల మాట్లాడుతూ సేవా, సంస్కృతి, సమానత్వం అనే 3 ప్రధాన సూత్రాల ఆధారంగా ఈ సంస్థను స్థాపించడం జరిగిందని వివరించారు. లక్ష్మీ మోపర్తి ఆధ్వర్యంలో యూత్‌టీమ్ మిషన్, విజన్‌ను ప్రదర్శించారు. ప్రముఖ నేపథ్య గాయని సునీత, గాయకుడు అనిరుధ్ తమ మరపురాని సంగీత కచేరితో సభికులను అలరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

సమస్యల పరిష్కారంలో మధ్యవర్తిత్వం కీలక పాత్ర

- 'ఇండియా మీడియేషన్ డే' లో మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సమస్యల పరిష్కారంలో మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషిస్తున్నదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ చెప్పారు. హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఎఎంసీ)లో ఆదివారం నిర్వహించిన 'ఇండియా మీడియేషన్ డే' లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ మీడియేషన్ డే కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో మీడియేషన్ కేంద్రం ఏర్పాటుపై జస్టిస్ లావు నాగేశ్వరరావు, తాను ఎన్నో సార్లు చర్చించుకున్నామని చెప్పారు. మొదట్లో చిన్న స్థాయిలో మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటు చేద్దామనుకున్నాం.. కానీ లావు నాగేశ్వరరావు దాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దారని చెప్పారు. హైదరాబాద్ మీడియేషన్ కేంద్రం ఏర్పాటు వెనుక జస్టిస్ లావు నాగేశ్వరరావు కృషి ఎంతో ఉందన్నారు. మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటుకు జస్టిస్ హిమా కోహ్లి కూడా ఎంతో సహకరించారని చెప్పారు. ప్రస్తుత కాలంలో మధ్యవర్తిత్వ ప్రాధాన్యం క్రమంగా పెరుగుతున్నదనీ, దీనివల్ల ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బాధ తప్పుతుందని చెప్పారు. మధ్యవర్తిత్వం అనేది మన పురాణాల కాలంలోనూ ఉందన్నారు. కౌరవులు, పాండవులు మధ్య కృష్ణుడి మధ్యవర్తిత్వం విఫలం వల్లే మహాభారత యుద్ధం జరిగిందని గుర్తుచేశారు. ఆర్థిక సంస్కరణల కారణంతో పాటు మీడియేషన్ బిల్లు రాక వల్ల మధ్యవర్తిత్వ ప్రాధాన్యం భారత్‌లోనూ పెరిగిందని వివరించారు. మధ్యవర్తిత్వ ప్రక్రియ విశ్వసనీయతతో వేగవంతంగా సాగాలనీ, ఉభయపక్షాలకు ఉపయోగకరంగా మధ్యవర్తిత్వ ప్రక్రియ ఉండాలనీ జస్టిస్ ఎన్‌వి రమణ ఆకాంక్షించారు. మీడియేషన్‌లో కృత్రిమమేధనూ భాగం చేయడం మంచి పరిణామమని చెప్పారు. జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ లావు నాగేశ్వరరావు, జస్టిస్ రవీంద్రన్, పలువురు న్యాయకోవిదులు పాల్గొన్నారు.

కర్నాటకలో బీజేపీకి మరో షాక్



బెంగళూరు : కర్నాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ షెట్టర్ ఆదివారం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. బీజేపీకి కూడా రాజీనామా చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. 'నేను అసెంబ్లీ సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా చేస్తున్నాను. పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాను. అయితే వాళ్లు ఇప్పుడు నేను బయటికి పోయేలా చేశారు' అని షెట్టర్ చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసేందుకు ఆయనకు బీజేపీ నాయకత్వం టికెట్ నిరాకరించిన విషయం తెలిసిందే. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన షెట్టర్ హుబ్బళ్లి-ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గం నుండి మరోసారి టికెట్ ఆశించారు. అయితే పార్టీ అధినాయకత్వం ఆయనకు మొండిచేయి చూపింది. కాగా షెట్టర్ కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. షెట్టర్‌ను బుజ్జగించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రయత్నించారని, అయినా ప్రయోజనం లేకపోయిందని ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. ఢిల్లీలో పెద్ద పదవి ఇస్తామని షా హామీ ఇచ్చారని కూడా అన్నారు. బొమ్మైతో పాటు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ కూడా షెట్టర్‌కు నచ్చచెప్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

షెట్టర్ రాజీనామా బీజేపీకి పెద్ద ఎదురు దెబ్బగా పరిశీలకులు భావిస్తున్నారు. ఉత్తర కర్నాటకలో ఆయన కీలక నేతగా వ్యవహరిస్తున్నారు. ఇరవై నుంచి ఇరవై ఐదు నియోజకవర్గాలలో ఆయన ప్రభావం ఉంటుంది. మాజీ ఉప ముఖ్యమంత్రి లక్ష్మణ్ సావడి కూడా బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే.

అదే బాటలో జగదీష్ శెట్లర్ కూడా రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

2022-23లో విద్యుత్ వినియోగం 9.5 శాతం వృద్ధి



న్యూఢిల్లీ: 2022-23లో దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం 9.5 శాతం వృద్ధి చెందింది. మొత్తం విద్యుత్ వినియోగం 1,503.65 బిలియన్ యూనిట్లకు చేరుకుంది. కరోనా అనంతరం దేశంలో ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడటం వల్ల విద్యుత్ డిమాండ్ పెరిగినట్టు కేంద్ర ప్రభుత్వ గణాంకాల ద్వారా తెలుస్తున్నది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఈఏ) విద్యుత్ సరఫరా డేటా ప్రకారం, 2021-22లో విద్యుత్ వినియోగం 1,374.02 బిలియన్ యూనిట్లుగా (బీయూ) ఉంది. గరిష్ఠ విద్యుత్ డిమాండ్ లేదా ఒక రోజులో అత్యధిక సరఫరా కూడా 207.23 గిగా వాట్లకు పెరిగింది. 2021-22లో నమోదైన 200.53 గిగా వాట్ల కంటే కూడా ఇది ఎక్కువ.

కాగా, 2023-24లో విద్యుత్ వినియోగం, డిమాండ్ గణనీయంగా మెరుగుపడుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ వేసవిలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 229 గిగావాట్లకు చేరుతుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో థర్మల్ విద్యుత్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో నడిచేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఆ మేరకు బొగ్గును దిగుమతి చేసుకోవాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు బ్లెండింగ్ కోసం బొగ్గును దిగుమతి చేసుకోవాలని దేశీయ బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లకు సూచించింది.

మరోవైపు ఈ ఏడాది మార్చిలో దేశ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో విద్యుత్ వినియోగంపై వర్షాల ప్రభావం పడింది.

గతంతో పోల్చితే ఈ ఏడాది మార్చిలో విద్యుత్ వినియోగం 128.47 బిలియన్ యూనిట్లు (బీయూ) నుంచి 126.21 బిలియన్ యూనిట్లకు పడిపోయింది. అయితే 2022 ఏప్రిల్ నుంచి 2023 ఫిబ్రవరి వరకు విద్యుత్ వినియోగం 1,377.43 బిలియన్ యూనిట్లు (బీయూ). 2021-22 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 1,374.02 బిలియన్ యూనిట్ల (బీయూ) కంటే ఇది ఎక్కువ.

కాగా, ఈ ఏడాది మార్చిలో వర్షాలు లేకపోతే విద్యుత్ వినియోగం గత ఆర్థిక సంవత్సరం కంటే మరింతగా పెరిగేదని విద్యుత్ రంగ నిపుణులు తెలిపారు. 2023-24లో విద్యుత్ వినియోగం రెండంకెల వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా వేశారు. విద్యుత్ వినియోగం పెరుగడం వల్ల దేశంలో ఆర్థిక కార్యకలాపాలు మెరుగు పడుతున్నాయని అభిప్రాయపడ్డారు. తద్వారా విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడుతుందని విద్యుత్ రంగ నిపుణులు పేర్కొన్నారు.

దేశంలో 57 వేలకు పైనే..
కొత్తగా 10,093 మందికి కరోనా



న్యూఢిల్లీ: దేశంలో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో యాక్టివ్ కేసులు కూడా అధికమవుతూ వస్తున్నాయి. దేశవ్యాప్తంగా గత 24 గంటల్లో 10,093 మంది వైరస్ బారిన పడగా, 23 మంది మృతిచెందారు. తాజా కేసులతో మొత్తం బాధితుల సంఖ్య 4,48,18,115కు చేరింది. ఇందులో 57,542 కేసులు యాక్టివ్‌గా ఉండగా, 5,31,114 మంది మరణించారు. మరో 4,42,29,459 మంది వైరస్ నుంచి కోలుకున్నారు.

రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతుండటంతో రోజువారీ పాజిటివిటీ రేటు 5.61 శాతానికి చేరింది. మొత్తం కేసుల్లో 0.13 శాతం కేసులు యాక్టివ్‌గా ఉండగా, 98.68 శాతం మంది కోలుకున్నారు. మరణాల రేటు 1.19 శాతంగా ఉన్నది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 220.66 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యత : హరీశ్‌రావు

ఎంఎన్‌జే క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో అంకాలజీ బ్లాక్ ప్రారంభం



నవతెలంగాణ-అంబర్‌పేట

పేదల వైద్యానికి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వ ఆస్పత్రులను పట్టించుకున్న పాపన పోలేదని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్ లక్డికపూల్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో నూతన అంకాలజీ బ్లాక్‌ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎంఎన్‌జే చారిత్రక ఆస్పత్రిలో నూతన బ్లాక్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇంత మంచి బిల్డింగ్‌ను నిర్మించి ప్రభుత్వానికి అందించినందుకు అరబిందో ఫార్మాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బిల్డింగ్ రావడంతో పడకల సంఖ్య 750కి పెరిగిందని.. ప్రభుత్వం పరంగా రూ. 60 కోట్లతో ఇక్కడ అన్ని సదుపాయలు కల్పించామని చెప్పారు. దేశంలోనే ప్రభుత్వ రంగంలో కాన్సర్ ట్రీట్మెంట్‌కు 2వ అతి పెద్ద ఆస్పత్రిగా ఎంఎన్‌జే నిలిచిందన్నారు. కొత్త బ్లాక్‌లో ప్రత్యేకంగా వుమెన్ వింగ్, పెడియాట్రిక్ వింగ్ రానున్నాయని తెలిపారు. చికిత్స కోసం వచ్చే చిన్నారుల చదువు దెబ్బ తినకుండా ఉండేందుకు పెడియాట్రిక్ వింగ్‌లో లైబ్రరీ, టీచర్‌ను ఏర్పాటు చేసి ట్రీట్మెంట్‌తో పాటు విద్యను కూడా అందిస్తామన్నారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేశామని చెప్పారు. వీరికి ఆరోగ్య శ్రీ కింద జీవితాంతం మందులు ఉచితంగా ఇస్తామని ప్రకటించారు. ఇక ఆస్పత్రి శానిటేషన్, సెక్యూరిటీ నిర్వహణకు ముందుకొచ్చిన ప్రముఖ వైద్యులు అద్దంకి శరత్, సినీనిర్మాత సునీతను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వైద్య సేవలను ఎంతో పటిష్టం చేశామని తెలిపారు. గాంధీ, ఉస్మానియా, నిమ్స్, ఏంఎన్‌జే వంటి హాస్పటళ్లు బలోపేతం చేశామన్నారు. మరోవైపు నాలుగు టిమ్స్, వరంగల్ హెల్త్ సిటీ, నిమ్స్ విస్తరణతో 10వేల పడకలు సూపర్ స్పెషాలిటీ బెడ్స్‌ను మరో ఏడాదిలో అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. వైద్య విద్యకు కూడా ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని, ఈ సంవత్సరం మరో 9మెడికల్ కాలేజీలు ప్రారంబిస్తామని తెలిపారు. కాన్సర్ రోగులకు త్వరలో జిల్లాల్లో కీమో, రేడియో థెరపీలను జిల్లాల్లో ప్రారంభిస్తామని చెప్పారు. టీ డయాగ్నోస్టిక్ సెంటర్స్ ద్వారా కాన్సర్ డిటెక్షన్ చేయనున్నామని తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ఆహార నియమాలతో పాటు వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీఎస్ఎంఎస్ ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, అరబిందో ఎండీ నిత్యనంద రెడ్డి, అరబిందో డైరెక్టర్ రఘునాథన్, హెల్త్ సెక్రటరీ రిజ్వి, ఎంఎన్‌జే ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ జయలత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో జోరుగా చేరికలు

- కేసీఆర్ సమక్షంలో చేరిన మహారాష్ట్ర నేతలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

బీఆర్ఎస్ పార్టీలోకి మహారాష్ట్ర నుంచి చేరికల జోరు కొనసాగుతున్నది. నాందేడ్, కాందార్‌లోహ వంటి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల నుంచి మొదలైన ఈ చేరికల పర్వం, మధ్య మహారాష్ట్రకు చేరుకున్నది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే అన్నా సాహెబ్‌మానె, సంతోష్ మానె, ప్రశాంత్ పాటిల్, గంగాపూర్ నియోజక వర్గానికి చెందిన సంతోష్ కుమార్, ఔరంగాబాద్ ఎన్‌సీపీ యూత్ అధ్యక్షులు ప్రశాంత్ పాటిల్, సంతోష కుమార్‌కు సీఎం కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, విప్ బాల్కసుమన్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102)
శ్రీ ఆర్.నాగి రెడ్డి యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

సంబంధిత వివరాలు

1	పర్సనల్ గ్యారెంటర్ పేరు	శ్రీ. ఆర్.నాగిరెడ్డి
2	తండ్రి పేరు	శ్రీ.కోటిరెడ్డి
3	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వద్ద అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం పర్సనల్ గ్యారెంటర్ చిరునామా	ఇ.నెం.21/ఏ, బి.కె.గూడ, సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్-500038
4	ఐబిసి, 2016లోని సెక్షన్ 95 క్రింద చేసిన ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ దరఖాస్తు తేది, మొరటోరియం ప్రారంభమయ్యే తేది నుండి	18-07-2022
5	పర్సనల్ గ్యారెంటర్ (పిజి) పై ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క అడ్మిషన్ ఆర్డరింగ్ ప్రారంభ తేది మరియు కంపెనీ పిటిషన్ నెం. మరియు గౌరవ అడ్జుడికేటింగ్ అథారిటీచే డిక్లరేషన్ ఆఫ్ మొరటోరియం తేది.	సిపి(ఐబి) నెం.217/95/హెచ్‌డిబి/2022. (సెక్షన్ 95 క్రింద ట్రస్ట్ అసెట్స్ స్టెబిలేషన్ ఫండ్ (ఎస్ఏఎస్ఎఫ్) ముంబయిచే ఫైల్ చేయబడినది) ఉత్తర్వు తేది: 10.04.2023
6	పర్సనల్ ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ (పిఐఆర్‌పి) ముగింపు అంచనా తేది	07.10.2023 ((పిఐఆర్‌పి) ప్రారంభ తేది నుండి 180 రోజులు)
7	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కల్వకొలను మురళీ క్రిష్ణ ప్రసాద్ IBBI/IPA-001/IP-P00967/2017-2018/11588
8	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి చిరునామా మరియు ఇ-మెయిల్	8-27, మైత్రీపురం కాలనీ, జిల్లెలగూడ, కర్మన్‌ఘాట్, వైశాలినగర్ పోస్ట్, హైదరాబాద్- 500079. E-mail kmk123ip@gmail.com
9	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారితో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	పై పేర్కొన్నది
10	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	08-05-2023.
11	సంబంధిత ఫారాలు ఇక్కడ లభించును.	kmk123ip@gmail.com/ or ibbi.gov.in/home/downloads

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **10-04-2023**న **మెసర్స్ విష్ణుప్రియ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)** యొక్క పర్సనల్ గ్యారెంటర్, **శ్రీ ఆర్.నాగిరెడ్డి తండ్రి కోటిరెడ్డి** పై పర్సనల్ ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ (పిఐఆర్‌పి) ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ ఆదేశించింది.

శ్రీ ఆర్.నాగిరెడ్డి తండ్రి కోటిరెడ్డి యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయిమ్స్ ఫారం-బిను **08-05-2023**న లేదా ముందుగా క్ర.సం. 8 ఎదురుగా పేర్కొన్న చిరునామా వద్ద రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి రుజువుతో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, లేదా కొరియర్/స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డు పోస్టు రూపంలో (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 7(1) క్రింద) దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.


తప్పుడు లేదా తప్పుత్రోవపట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.

రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి పేరు & సంతకం
కల్వకొలను మురళీ క్రిష్ణ ప్రసాద్
IBBI/IPA-001/IP-P00967/2017-2018/11588
ఏఎఫ్ఏ చెల్లుబాటు 24.11.2023 వరకు

తేది: 17-04-2023
ప్రదేశం: హైదరాబాద్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి నారాయణ రెడ్డి, పి కృష్ణమూర్తి
- మహాసభలో పలు తీర్మానాలు ఆమోదం
- పెన్షనర్ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఉద్యమాలు



నారాయణ రెడ్డి



కృష్ణమూర్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసీయేషన్(టీఏపీఆర్‌పీఏ) రాష్ట్ర ఐదో మహాసభలు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 15, 16 తేదీల్లో జరిగాయి. ఈ మహాసభలకు 28 జిల్లాల నుంచి 500మంది ప్రతినిధులుగా హాజరయ్యారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న అంశాలపై సభలో పలు తీర్మానాలను ఆమోదించారు. నూతన రాష్ట్ర కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు పి నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి కృష్ణమూర్తి, కోశాధికారిగా కే నాగేశ్వర్‌రావుతో పాటు ఉపాధ్యక్షులుగా 8మంది, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ మరో 7గురు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా 12 మంది, కార్యదర్శులుగా 19మంది, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఇద్దరు, 62 మందిని కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. రెండు రోజుల మహాసభలో ఐదు తీర్మానాలు ఆమోదించారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రికమండేషన్ ప్రకారంగా 65ఏండ్లకు చేరిని వారికి ఐదుశాతం, 70ఏండ్లకు చేరిన వారికి 10శాతం,75 ఏండ్లకు చేరిన వారికి 15శాతం ఎడిషనల్ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీజీహెచ్ఎస్ వసతి లేనివారికి ఎఫ్ఎంఏ రూ.మూడు వేలు చిల్లించాలని తీర్మానించారు. కోల్‌మైన్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.1500 నిర్ణయించాలనీ, మెడికల్ స్కీంలో వ్యత్యాసాలు తొలగించి, కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తారీఖున పెన్షన్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్‌లో ఉన్న మూడు డీఎలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎస్-95 పతకంలో దేశవ్యాప్తంగా 72లక్షల మంది పెన్షనర్లు ఉన్నారనీ, వారిలో రూ.1000లోపు పెన్షన్ పొందుతున్న వారు 40లక్షల మంది ఉన్నారనీ, సుప్రీంకోర్టు తీర్పువల్ల లబ్దిపొందేవారు 10లక్షలకు మించి ఉండరని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్లు సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించి పెన్షనర్లను మోసం చేస్తున్నారని తెలిపారు.ఆన్ లైన్ ఆప్షన్ వల్ల లక్షలాది మంది పెన్షనర్లు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షనర్ల పట్ల పాలకులు అనుసరిస్తున్న విధానాల పట్ల మహాసభలో ఆమోదించిన తీర్మానాల ఆధారంగా రాబోయే కాలంలో సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన అవసరముందని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



నవతెలంగాణ -హనుమకొండ

సుదీర్ఘకాలం పాటు పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లా సుబేదారిలోని ప్రభుత్వ లా కళాశాలలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు అధ్యక్షతన ఉపాధ్యాయులు, అధ్యాపకులతో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులపై ఉన్న స్టే తొలగించడానికి ఎర్లీ హియరింగ్ పిటీషన్ వేసి, ఈ వేసవి సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని తెలిపారు. వేతనాలు ప్రతి నెల ఒకటవ తారీఖున చెల్లించాలని, ఉపాధ్యాయుల పీఎఫ్, టీఎస్జీఎల్ఐ, తదితర పెండింగ్ బిల్లులను అదే టోకెన్ నెంబర్‌పై ఏప్రిల్ చివర్లో చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేస్తూ తక్షణం ఉత్తర్వులు విడుదల చేయాలని, పండిట్, పీఈటీ అప్‌గ్రేడ్ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలని, డీఈఓ చేతిలో ఉన్న 7,000 ఉపాధ్యాయ ఖాళీలను ఐఎఫ్ఎస్ఎంఐఎస్ వెబ్‌సైట్‌లో చూపాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అధ్యాపకుల వేతనాలు 30శాతం పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్పు చేసి అధ్యాపక పోస్టులను మంజూరు చేయాలని కోరారు. కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని, ఎయిడెడ్, రెసిడెన్షియల్, కేజీబీవీ, డిగ్రీ కళాశాలలో కేర్ టేకర్లను నియమించి మహిళా ఉపాధ్యాయులు, అధ్యాపకులకు రాత్రివేళ డ్యూటీ నుంచి మినహాయించాలన్నారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం బేసిక్ పే ఇవ్వాలని, మోడల్ స్కూల్ టీచర్లకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే. సోమశేఖర్, ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కుమార్ లోధి, కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వస్కుల శ్రీనివాస్, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు నన్నేపోయిన తిరుపతి, రావుల రమేష్, డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆసనాల శ్రీనివాస్, టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎం. సదాశివరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, బద్దం వెంకటరెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు..

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102)
శ్రీ ఎస్‌హెచ్ శివ మోహన్ రెడ్డి యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

సంబంధిత వివరాలు

1	పర్సనల్ గ్యారెంటర్ పేరు	శ్రీ. ఎస్‌హెచ్ శివ మోహన్‌రెడ్డి
2	తండ్రి పేరు	శ్రీ.శివారెడ్డి
3	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వద్ద అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం పర్సనల్ గ్యారెంటర్ చిరునామా	ఇ.నెం.8-2-584/5బి, రోడ్ నెం.9, బంజారా హిల్స్, హైదరాబాద్-500034
4	ఐబిసి, 2016లోని సెక్షన్ 95 క్రింద చేసిన ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ దరఖాస్తు తేది, మొరటోరియం ప్రారంభమయ్యే తేది నుండి	18-07-2022
5	పర్సనల్ గ్యారెంటర్ (పిజి) పై ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క అడ్మిషన్ ఆర్డరింగ్ ప్రారంభ తేది మరియు కంపెనీ పిటిషన్ నెం. మరియు గౌరవ అడ్జుడికేటింగ్ అథారిటీచే డిక్లరేషన్ ఆఫ్ మొరటోరియం తేది.	సిపి(ఐబి) నెం.219/95/హెచ్‌డిబి/2022. (సెక్షన్ 95 క్రింద ట్రస్ట్ అసెట్స్ స్టెబిలేషన్ ఫండ్ (ఎస్ఏఎస్ఎఫ్) ముంబయిచే ఫైల్ చేయబడినది) ఉత్తర్వు తేది: 10.04.2023
6	పర్సనల్ ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ (పిఐఆర్‌పి) ముగింపు అంచనా తేది	07.10.2023 ((పిఐఆర్‌పి) ప్రారంభ తేది నుండి 180 రోజులు)
7	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కల్వకొలను మురళీ క్రిష్ణ ప్రసాద్ IBBI/IPA-001/IP-P00967/2017-2018/11588
8	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి చిరునామా మరియు ఇ-మెయిల్	8-27, మైత్రీపురం కాలనీ, జిల్లెలగూడ, కర్మన్‌ఘాట్, వైశాలినగర్ పోస్ట్, హైదరాబాద్- 500079. E-mail kmk123ip@gmail.com
9	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారితో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	పై పేర్కొన్నది
10	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	02-05-2023.
11	సంబంధిత ఫారాలు ఇక్కడ లభించును.	kmk123ip@gmail.com/ or ibbi.gov.in/home/downloads

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **10-04-2023**న **మెసర్స్ విష్ణుప్రియ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)** యొక్క పర్సనల్ గ్యారెంటర్, **శ్రీ.ఎస్‌హెచ్ శివ మోహన్ రెడ్డి తండ్రి శివారెడ్డి** పై పర్సనల్ ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ (పిఐఆర్‌పి) ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ ఆదేశించింది.

ఎస్‌హెచ్ శివ మోహన్ రెడ్డి తండ్రి శివారెడ్డి యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయిమ్స్ ఫారం-బిను **08-05-2023**న లేదా ముందుగా క్ర.సం. 8 ఎదురుగా పేర్కొన్న చిరునామా వద్ద రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి రుజువుతో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, లేదా కొరియర్/స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డు పోస్టు రూపంలో (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 7(1) క్రింద) దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.

తప్పుడు లేదా తప్పుత్రోవపట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.

రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి పేరు & సంతకం
కల్వకొలను మురళీ క్రిష్ణ ప్రసాద్
IBBI/IPA-001/IP-P00967/2017-2018/11588
ఏఎఫ్ఏ చెల్లుబాటు 24.11.2023 వరకు

తేది: 17-04-2023
ప్రదేశం: హైదరాబాద్

సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల సావనీర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సీఐటీయూ రాష్ట్ర నాలుగో మహాసభల సావనీర్‌ను ఆ సంఘం అధ్యక్షప్రధానకార్యదర్శులు చుక్కరాములు, పాలడుగుభాస్కర్, కోశాధికారి వంగూరు రాములు చేతుల మీదుగా ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. 2022 డిసెంబర్ 21,22,23 తేదీల్లో సిద్ధిపేటలో దిగ్విజయంగా జరిగిన నాలుగో రాష్ట్ర మహాసభల విశేషాలు సావనీర్‌లో ఉన్నాయి. ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు స్వాగతోపన్యాసం, దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ విధానాలపై సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ విలువైన సమాచారంతో కూడిన వ్యాసం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుభాస్కర్, పూర్వ ప్రధాన కార్యదర్శి ఆర్.సుధాభాస్కర్ రాసిన వ్యాసాలతోపాటు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.గోపాలస్వామి కతజ్ఞతల వ్యాసం, అభినందనలతో కూడిన ప్రకటనలతో ఈ సావనీర్ ఆకర్షనీయంగా వెలువడింది. 700 మంది ఎంపిక చేసిన ప్రనినిధులతో మూడ్రోజుల పాటు జరిగిన మహాసభలు, ముగింపు రోజు వేలాది మందితో జరిగిన బహిరంగ సభల నిర్వహణ ఎంతో వ్యయ, ప్రయాసాలతో కూడుకున్నదనీ, దీని జయప్రదానికి తోడ్పడిన దాతలు, శ్రేయోభిలాషులు, వ్యాపార, వాణిజ్య ప్రముఖులు, వేలాది కార్మికులు ప్రతి ఒక్కరికీ పాలడుగుభాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కార్మిక వర్గ హక్కుల సాధనకు ఈ మహాసభలు స్ఫూర్తివంతంగా నిలిచాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఎస్.వీరయ్య, జె.వెంకటేష్, ఎస్.రమ, పి.జయలక్ష్మీ, వీఎస్‌రావు, కళ్యాణం వెంకటేశ్వర్లు, టి.వీరారెడ్డి, జె.మల్లికార్జున్, జె.చంద్రశేఖర్, బి.మల్లేష్, బి.మధు, ఎ.ముత్యంరావు, ఎం.వెంకటేష్, రాగులరమేష్, ఎజె.రమేష్, పి.శ్రీకాంత్, కూరపాటి రమేష్, కె.ఈశ్వర్‌రావు, కె.గోపాలస్వామి తదితరులున్నారు.

మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

యాసంగిలో పండిన మొక్కజొన్నల కొనుగోలుకు మార్క్‌ఫెడ్ ద్వారా తక్షణమే చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వరి కొనుగోలుపై చూపిన శ్రద్ధ ముతక ధాన్యాల సేకరణపై చూపడం లేదని పేర్కొంది. గత రెండేండ్ల క్రితం మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధరలకు ముతకధాన్యాలు కొనుగోలు చేసిందని తెలిపింది.

ఈమేరకు ఆదివారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి. సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. 2022-23లో 14.25 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, రాగులు, కొర్రలు, సజ్జ పంట వేశారని తెలిపారు. అందులో ఏడు లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగైందని పేర్కొన్నారు. మొక్కజొన్న క్వింటాల్‌కు రూ.1,962 ఉందనీ, కానీ ప్రయివేటు వ్యాపారులు మాత్రం క్వింటాల్‌కు రూ.1200-1300లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్క్‌ఫెడ్ కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేసి కోళ్ళ పరిశ్రమకు, చేపల పెంపకానికి, పశువుల దాణాకు వినియోగించే వారికి అమ్మాలని సూచించారు. బీహార్‌తోపాటు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్న మొక్కజొన్నలపై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే మార్క్‌ఫెడ్ కనీస మద్దతు ధరలకు మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని వారు కోరారు.

రాష్ట్ర సహకార యూనియన్ చైర్మెన్‌గా రాజా వరప్రసాద్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర సహకార యూనియన్ చైర్మెన్‌గా రాజావరప్రసాద్ నియమితులయ్యారు. ఆదివారం ఈమేరకు మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మెన్, సభ్యులు తిరుమల మహేష్‌కు మంత్రి శాలువా కప్పి సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజావరప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తామనీ, సహకార సంఘాల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

పాత పెన్షన్ అమలు చేసే పార్టీలకే పట్టం

- రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇదే ప్రధాన ఎజెండా
- పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలి
- ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాత పెన్షన్ అంశమే ప్రధాన ఎజెండా కాబోతుందనీ, అది అమలు చేసిన పార్టీలకు ప్రజలు పట్టం కడతారని ఎన్ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ పేర్కొన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పెన్షన్ కాన్సిట్యూషనల్ మార్చ్ ఎల్‌బీ స్టేడియం నుంచి లిబర్టీ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేశారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ నివాళులర్పించి ఆయన పాదాలకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ మాట్లాడుతూ నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 565 జిల్లాల్లో పెన్షన్ కాన్సిట్యూషనల్ మార్చ్‌లు జరుగుతున్నాయని సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సొమ్ము పెన్షన్ ఫండ్‌ను తిరిగి ఇచ్చేందుకు పీఎఫ్ఆర్‌డీఏ చట్టంలో ఎగ్జిట్ లేదనికేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ చెప్పడం శోచనీయమన్నారు. సీపీఎస్ రద్దు చేసిన రాష్ట్రాల సొమ్ము తిరిగి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను పీఎఫ్ఆర్డీఏ చట్టం కాలరాస్తుందనీ, ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనూ ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లా కేంద్రాల్లో మార్చ్‌లు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రావు, ప్రధానకార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోటకొండ పవన్, అధిక సంఖ్యలో సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటి మందికి పైగా కంటి పరీక్షలు

- వేల మంది మహిళలకు వైద్య పరీక్షలు
- సమాచార, పౌర సంబంధాలశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నది. అన్ని రకాల జబ్బులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడటంతో పాటు వారిపై ఆర్థిక భారం పడకుండా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నది. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. కంటి వెలుగు రెండో దశ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,08,99,470 మందికి కంటి పరీక్షలు చేసి వారిలో 17,20,200 మందికి ఉచితంగా రీడింగ్ గ్లాసెస్‌ను, అవసరమైన ఔషధాలను అందజేశారు. 13,11,858 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఇవ్వాలని పరీక్షల ద్వారా గుర్తించారు. 78,67,170 మందికి కంటి సమస్యలు లేవని నిర్ధారించారు. జనవరి 19న ప్రారంభమైన ఈ కార్యక్రమం జూన్ 15 వరకు 100 పనిదినాల్లో కొనసాగనున్నది. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు నిరంతర పర్యవేక్షణ, ప్రణాళిక ద్వారా విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజల మన్ననలను అందుకుంటున్నది. 40 ఏండ్లు పైబడిన వారిలో ఎక్కువగా దగ్గర చూపు కనిపించడం లేదని వైద్యులు , 50 ఏండ్లు పైబడిన వారికి ఎక్కువగా కాటరాక్ట్ సమస్య ఉన్నట్టు బయటపడుతున్నాయి. "అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభమై ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 కేంద్రాల్లో దీని ద్వారా మహిళలు ప్రధానంగా ఎదుర్కొంటున్న వ్యాధులను గుర్తించేందుకు ఇప్పటి వరకు 10 వేల మందికి ఎనిమిది రకాల పరీక్షలను చేశారు. అనుమానిత లక్షణాలున్న వారిని గుర్తించి వారిని చికిత్స కోసం ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు.... " అని సమాచార, పౌర సంబంధాలశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదిగినప్పుడే నిజమైన మహిళా సాధికారత

ముదిరాజ్ మహాసభ మహిళా విభాగం సమావేశంలో బండాప్రకాష్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే నిజమైన మహిళా సాధికారత, అందుకోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండాప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఖైరతాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహిళా విభాగం రాష్ట్ర స్థాయి సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడారు. ముదిరాజ్ మహిళల సాధికారత కోసం పనిచేయాలని కోరారు. ముదిరాజులే మత్స్య కారులు.. మత్స్యకారులే ముదిరాజులు అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధిలోమనం ఎట్లా అభివృద్ధి కావాలో ఆలోచిం చాలని సూచించారు. ముదిరాజ్ మహాసభలో మహిళా విభాగంతో పాటు యువజన విభాగం, డాక్టర్స్, లాయర్స్, ఐటి, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, వివిధ రకాల విభాగాలతో సంఘాన్ని బలోపేతం చేయడానికి కషి చేయాలని కోరారు.

బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102)
శ్రీ ఎస్‌హెచ్‌సి శివారెడ్డి యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు

సంబంధిత వివరాలు

1	పర్సనల్ గ్యారెంటర్ పేరు	శ్రీ. ఎస్‌హెచ్‌సి శివారెడ్డి
2	తండ్రి పేరు	శ్రీ.హనుమంత్ రెడ్డి
3	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వద్ద అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం పర్సనల్ గ్యారెంటర్ చిరునామా	ఇ.నెం.8-2-584/5బి, రోడ్ నెం.9, బంజారా హిల్స్, హైదరాబాద్-500034
4	ఐబిసి, 2016లోని సెక్షన్ 95 క్రింద చేసిన ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ దరఖాస్తు తేది, మొరటోరియం ప్రారంభమయ్యే తేది నుండి	18-07-2022
5	పర్సనల్ గ్యారెంటర్ (పిజి) పై ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క అడ్మిషన్ ఆర్డరింగ్ ప్రారంభ తేది మరియు కంపెనీ పిటిషన్ నెం. మరియు గౌరవ అడ్జుడికేటింగ్ అథారిటీచే డిక్లరేషన్ ఆఫ్ మొరటోరియం తేది.	సిపి(ఐబి) నెం.215/95/హెచ్‌డిబి/2022. (సెక్షన్ 95 క్రింద ట్రస్ట్ అసెట్స్ స్టెబిలేషన్ ఫండ్ (ఎస్ఏఎస్ఎఫ్) ముంబయిచే ఫైల్ చేయబడినది) ఉత్తర్వు తేది: 10.04.2023
6	పర్సనల్ ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ (పిఐఆర్‌పి) ముగింపు అంచనా తేది	07.10.2023 ((పిఐఆర్‌పి) ప్రారంభ తేది నుండి 180 రోజులు)
7	రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కల్వకొలను మురళీ క్రిష్ణ ప్రసాద్ IBBI/IPA-001/IP-P00967/2017-2018/11588
8	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి చిరునామా మరియు ఇ-మెయిల్	8-27, మైత్రీపురం కాలనీ, జిల్లెలగూడ, కర్మన్‌ఘాట్, వైశాలినగర్ పోస్ట్, హైదరాబాద్-500079. E-mail kmk123ip@gmail.com
9	రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారితో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	పై పేర్కొన్నది
10	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	08-05-2023.
11	సంబంధిత ఫారాలు ఇక్కడ లభించును.	kmk123ip@gmail.com/ or ibbi.gov.in/home/downloads

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **10-04-2023**న **మెసర్స్ విష్ణుప్రియ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)** యొక్క పర్సనల్ గ్యారెంటర్, **శ్రీ.ఎస్‌హెచ్‌సి శివారెడ్డి తండ్రి హనుమంత్ రెడ్డి** పై పర్సనల్ ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ (పిఐఆర్‌పి) ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ ఆదేశించింది.

ఎస్‌హెచ్‌సి శివారెడ్డి తండ్రి హనుమంత్ రెడ్డి యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయిమ్స్ ఫారం-బిను **08-05-2023**న లేదా ముందుగా క్ర.సం. 8 ఎదురుగా పేర్కొన్న చిరునామా వద్ద రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారికి రుజువుతో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, లేదా కొరియర్/స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్డు పోస్టు రూపంలో (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారెంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 7(1) క్రింద) దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.

తప్పుడు లేదా తప్పుత్రోవపట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.

రిజొల్యూషన్ ప్రొఫెషనల్ వారి పేరు & సంతకం
కల్వకొలను మురళీ క్రిష్ణ ప్రసాద్
IBBI/IPA-001/IP-P00967/2017-2018/11588
ఏఎఫ్ఏ చెల్లుబాటు 24.11.2023 వరకు

తేది: 17-04-2023
ప్రదేశం: హైదరాబాద్

కాదనలేని సత్యం!

చేతి తెరల విన్యాసంలో
రాతప్రతి తప్పిపోయే చూడు

పుట్టుక చావు
నాలుగు ముక్కల్లో మొక్కై
ఎదగక చచ్చిపోయే

పైసల గలగలలో
ఇన్లాండు కవర్లు మురిసిన దినాలు
క్యాలెండర్‌లో నిద్రించే

సెల్లొచ్చాక చేతి వాటం మారే
జీవిత లెక్కలన్నీ
చార్జింగ్ చుట్టూ తిరిగితే
అకౌంట్ బ్యాలెన్స్ నిల్లే

బువ్వ దొరకని చోట
టెక్నాలజీ నాగుపామై కాటేస్తది
ఆధునికత మైకంలో
ఎన్నిటినో
బొందబెట్టి ఎగురుతున్నం..

మట్టిలో కలిశేనాడు
నువ్వు విడిసినవన్ని
తోడొస్తయ్
చివరికి మిగిలేది మన్నెరా కుంక

నువ్వు నువ్వుగా పుట్టేవరకు
ఎదురు చూడు!
అప్పటిదాకా సెలవు!

- పుష్యమి సాగర్

శారీరక అఘాయిత్యాలపై మాట్లాడే నవల

- లిఖిత్ కుమార్ గోదా, 9640033378

'The object of the novelist is to keep the reader entirely oblivious of the fact that the author exists, even of the fact that he is reading a book'

- Ford Madox Ford

తెలుగు లిటరేచర్‌లో డిటెక్టివ్ (ఇన్వెస్టిగేషన్) తరహాలో నేను చదివిన మొదటి నవల ఇది. రకరకాల సమస్యలతో తలమునకలవుతున్న ప్రస్తుత సమాజంలో మనుషుల్ని భయంకరంగా బాధపెట్టేవి ఆడపిల్లల మీద అఘాయిత్యాలు- లైంగికదాడులు. రేప్ - ఒళ్ళు గొగ్గురుపొడిచే పదం. మానసిక స్థితిని కుళ్ళపొడిచే పదం. చాలామంది కుర్రకారు మగాళ్లు ఆడవాళ్ళ మీద లైంగికదాడికి ఎందుకు పాల్పడుతున్నారు? ఈ ప్రశ్న ఈ నవలలో రకరకాల లైంగిక దాడుల మీద పరిశోధన చేస్తూ పుస్తకం రాస్తున్న ఇన్‌స్పెక్టర్ మాధవ్‌లోనే కాదు మనలోనూ మొదలవ్వాలి.

విచక్షణ కోల్పోయి, వావివరసలు మర్చిపోతూ ఆడపిల్లల్ని శారీరక అఘాయిత్యాలకు ఎందుకు బలి చేస్తున్నారు ఈ దేశంలో. ఇవన్నీ మన ఇంటి దగ్గర ఉండే నివారణ కావాలి. ఇంటి దగ్గర తల్లిదండ్రుల ద్వారా 'గుడ్ టచ్- బాడ్ టచ్' గురించి, ఆడపిల్లలతో మగ పిల్లలెలా మసులుకోవాలి? మగవాళ్ళతో ఆడపిల్లలు ఎలా నడుచుకోవాలో ఇంటిదగ్గరే తల్లిదండ్రులు వివరంగా చెప్పాలి. బడిలో ఇంటి ఆవరణలోనూ ఎలాంటి సమస్యలు పిల్లలకు, ముఖ్యంగా ఆడపిల్లలకు ఎదురవుతున్నాయో తెలుసుకోవాలి.

నవలా కథనం ప్రకారం :-

ఓపెనింగ్ చాప్టర్ ప్రియా అనే స్నేక్ క్యాచర్ సుబ్బారెడ్డి పొలంలో పాము పట్టడంతో మొదలవుతుంది. తన భర్త మాధవ్ పోలీస్ ఆఫీసర్. వాళ్ళు ఉండే ఊరి దగ్గరి బ్రిడ్జి కింద శవం కనబడిందని కూతురు యోగితాని కాలేజీకి డ్రాప్ చేయడానికి వెళుతున్న మాధవ్‌కి మంగమ్మ, నాగయ్య ద్వారా తెలుస్తుంది. ఇన్వెస్టిగేషన్ మొదలవుతుంది. అది ప్రకృతి అనే అమ్మాయి శవమని, ఆమెపై లైంగికదాడి చేసి, తర్వాత బ్రిడ్జి కింద పడేశారని పోస్ట్‌మార్టం ద్వారా తెలుస్తుంది. హంతకుడు ఎవరో తెలుసుకోవడమే మాధవ్ వెతుకులాట.

మాధవ్ రకరకాల లైంగికదాడుల మీద ఒక పుస్తకం కూడా రాస్తుంటాడు. మాధవ్ తన కొలీగ్స్ పురుషోత్తం, వనజలు కలిసి suspects ని ఎంక్వయిరీ చేస్తారు. ఎదురింటి కుమారస్వామిని, బాయ్ ఫ్రెండ్ దుర్గాప్రసాద్‌ని, ఆఫీసుకు పగడాల సత్యాన్ని, బాబాయ్ వరసయ్యే ధర్మేంద్రని ఇలా తన ఎంక్వయిరీలో ఒక్కో కొత్త కోణంలో ప్రకృతి లైంగికదాడికి చిన్నప్పుడు నుండే ఎలా బలైపోయిందో చెప్తాడు. ఈ కేసు గురించే పురుషోత్తం, మాధవ్ ఇద్దరు గొడవలు పడుతుంటారు.



ప్రకృతిని గురించి ఆలోచిస్తూ తన ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళ్లి తనపై జరిగిన మూడు లైంగికదాడులు అతన్ని వదలని దెయ్యాలయి, తన జీవితం మీద ఎంత ప్రభావం చూపాయో ఒక చాప్టర్లో చెప్తాడు.

చివరికి తన భార్య ప్రియ ఒక పెద్ద చెట్టు కింద ఉన్న పాముల్ని పట్టడానికి వెళ్ళినప్పుడు అక్కడ జరిగిన విషయం చెప్పినప్పుడు మాధవ్‌కి ఈ కేసును ఎలా డీల్ చేయాలో స్ఫురణకు వస్తుంది. చిక్కుముడి ఎలా వీడుతుందనేదే సస్పెన్స్... ఇది మాత్రం రివీల్ చేయను...

మనుషులు మానసిక సంఘర్షణలు ఎలా ఉంటాయో వివరించిన సంఘటనలు ఉన్నాయి. సమకాలీనంగా లైంగికదాడులపై వస్తున్న తెలుగు సినిమా చూసినంత ఫీలింగ్ కలిగింది. తీసుకున్న వస్తువు, శిల్పం చాలా మటుకు దేనికి తగ్గ ఫ్లేవర్ దానికి వాడి ఆకట్టుకునేలా రాశాడు.

ఈ నవలలో నాకు బాగా నచ్చిన విషయాలు... ఇన్వెస్టిగేషన్ మోడ్‌లో నవల నడిపించడం... అలాగే మాధవ్ బాల్యంలో లైంగికదాడికి గురవడం. ఆడవాళ్ళు ఎక్కువ శాతం లైంగికదాడులకు గురవడం మనం చూస్తూ ఉంటాం. కానీ మగపిల్లలను కూడా మగవాళ్ళు తమ శారీరక వాంఛకు ఎలా లొంగ తీసుకుంటారో చెప్తుంది మాధవ్ చిన్నప్పటి పాత్ర. ఇలాంటి సంఘటనలు మనం ఇంగ్లీష్ లిటరేచర్లలోనూ, సినిమాల్లోనూ తరచూ చూస్తూ ఉంటాం. కానీ పెద్దగా దృష్టి పెట్టం.

అలాగే ప్రియ పాత్ర. ఒక నవలలో మొదటి నుంచి ఒక పాత్ర గురించి ఎక్కువ ప్రస్తావిస్తూ ఉంటే ఆ పాత్ర ద్వారా రచయిత ఏదో ఒక విషయాన్నో, ఉపయోగాన్నో తెలియజేయాలనే చిత్రీకరిస్తాడు. ఈ నవలలు opening protagonical character స్నేక్ క్యాచర్ ప్రియది. రచయిత స్నేక్ క్యాచింగ్ చేసే ప్రియ ద్వారా ఏ విషయాన్ని తెలియజేయాలనుకుంటున్నాడో మొదట నాకు అర్థం కాలేదు. Investigation తరహాలో నడుస్తున్న ఈ నవలలు ప్రియ పాత్ర స్నేక్యాచర్‌గా ఎందుకు ప్రత్యేకంగా పెట్టాడు అని ఆలోచన. మాధవ్, ప్రకృతి మరణం విషయంలో ఎంతమందిని ఇన్వెస్టిగేషన్ చేసిన అంతుచిక్కని చిక్కుముడి చివరికి ప్రియ వల్ల వీడిపోతుంది. ప్రియ పాత్ర అక్కడ ఉపయోగమైంది. Major గా, Minor గా పాముల గురించి, పాముల మనస్తత్వం కలిగిన మనుషుల గురించి చైతన్యం తేవడం.

ఈ నవల ద్వారా ఇప్పటి జనరేషన్ పిల్లలకు ఎలాంటి సెక్స్ అండ్ సైకాలజీ ఎడ్యుకేషన్ నేర్పాలి? తల్లిదండ్రులు చిన్నప్పటినుండి తమ పిల్లలపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తో పాటు విక్టిమ్ బ్లేమింగ్ అన్న విషయాలు అవగాహనకు తీసుకురావాలి అనే వాటిని మనముందుకు తెచ్చి పెట్టి ఆలోచించమంటాడు.

సోలోమోన్ విజయ్‌కుమార్ రాసిన మునికాంతపల్లి కథల్లో 'యానాది సెంచయ్య' ఒకటి. యానాదుల జీవన విధానంలో ఉపాధికి ఉపయోగపడే తత్వం పాటలు, వివిధ వేషాలు వేసుకొని (మగాళ్ల కోకా రైకా కట్టుకొని) ఆడవాళ్లలా యాక్షన్ చేయడం భలే విచిత్రమైన విషయంగా తోస్తాయి. డా. కేశవరెడ్డి 'చివరి గుడిసె' నవలలో కూడా వాళ్ల జీవనం వెనుకున్న కన్నీటి సంఘర్షణ, తత్వం పాటలు పాడిస్తూ అవగతం చేస్తాడు. అలాగ, రచయిత బాలాజీ ప్రసాద్ కూడా యానాది జీవితాలను దగ్గరగా చూపించాడు. ఇందులో రచయిత పరిశీలనా పరిశోధనా నవలా రచనలో పడిన శ్రమ కనిపిస్తుంది. ఇందులో తత్వం పాటలు ఆకర్షణంగా అనిపించాయి.

'వాలు కళ్ళ ఒక చిన్నది.. దాని నెత్తిన ఒక కడవంట కాలు జారిపాయ.. కడవ పగిలి పాయా నీళ్ళు పారిపాయా.. చిన్నదాని గుండె నిరమళ మాయ.. మాయా సంసారం ఇదేరా.. కలి మాయా సంసారమిదేరా'

యానాది జీవుల మౌఖిక సాహిత్యాన్ని కొంతలో కొంత నైనా లిఖిత సాహిత్యంగా మార్చి నిక్షిప్తపరిచేలా చేయడం హర్షించదగ్గ విషయం.

పల్లెల్లో మమేకమైన జీవితాలని చిత్రించడం కూడా బాగుంది. అందులో మిడియాళం పాత్ర కడుపుబ్బా నవ్వించేలాగా ఉంది.

మొత్తానికి ఈ నవల ద్వారా ఇప్పటి జనరేషన్ పిల్లలకు ఎలాంటి సెక్స్ అండ్ సైకాలజీ ఎడ్యుకేషన్ నేర్పాలి? తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచి తమ పిల్లలపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తో పాటు విక్టిమ్ బ్లేమింగ్ అన్న విషయాలు అవగాహనకు తీసుకురావాలి అనే వాటిని మనముందుకు తెచ్చి పెట్టి ఆలోచించమంటాడు.

ఈ ఉద్వేగం, సంఘర్షణ రచయితవి. ఆ కోపంలోంచే ఈ నవల రాశాడనిపిస్తుంది రచయిత. మంచి సోషల్ అవేర్నెస్‌తో, మంచి కథనంతో బాగా రాశాడు. యువ రచయితలు ప్రస్తుత సమాజం మీద, మార్పు మీద దృష్టి పెట్టారనడానికి ఈ నవల ఒక ఉదాహరణ.

ఈ పూట గడిస్తే .....

నాన్న రెండు జేబులను తోడి
పూటకు సరుకులు సంచి సగం నిండ కుండా
అమ్మ ఇచ్చిన లిస్ట్ ను కావాలని మరచి పోయి
షావుకారు పాత బాకీ అడిగే లోపున బయట పడి
బాధ్యత ను తిరిగి అమ్మ భుజానికి తగిలించాడు

అమ్మ పొయ్యితో ముచ్చట చేసి
నువ్వు నేను మనసు పలచన చేసుకుని
ఈ పూట నలుగురి కడుపు నింపాలని
పిండి వంటలు వాయిదా వేసి
రెక్కలు సహకరించ లేదని పిల్లలకు అబద్ధం చెప్పి
కళ్లు తుడుచుకుని కంచాలను పిల్లల ముందుకు తోసింది

మాకేమీ తెలియనట్టు ఆకలే అవనట్టు
సగం తిని పూట సగానికి కోత పెట్టి
నాన్న ని గెలిపించాలని కడుపులో నీళ్లు నింపాం
పడుకునే ముందు తినడం ఎందుకని
రేపటికి పోపు అన్నంకు కేటాయించాం
అమ్మకో పూట పరీక్ష తగ్గినట్లు చేశాం

ఈ పూట గడిస్తే చాలు
నీతి అయోగ్ లాగా
పెద్ద పెద్ద ప్రణాళికలు వుండవు
రూపాయి రాక పోకల మధ్య
కాగ్ దొరక బట్టెంత
చిన్న చిన్న తేడాలు కూడా వుండవు
మిగిలింది శేషమే మా బతుకులు సశమమే...

- దాసరి మోహన్, 9985309080

సడి చేయకే గాలీ సడి చేయబోకు !

సడి చేయకే గాలీ
సవ్వడవుతుంది

శ్వాస వినిపించినా,
సంకెళ్ళు వేస్తారు

వెలుగకే వెన్నెల
వాళ్ళ నీడ కనిపిస్తుంది

దొరికి పోయిన వాళ్ళు
నిన్ను బోనులో నిలబెడుతారు

అరవకే పిచ్చుకా
నీవు నిలదీస్తున్నావనుకొంటారు
ఎగిరే రెక్కలున్నందుకు
నిన్ను పంజరంలో పెడతారు

- ఆశారాజు
asharaju.poet@gmail.com

మానని గాయం

ఆ కన్నీళ్లను
సెలయేళ్ళు
దోసిల్లు నింపుకొన్నాయి

ఆ గాయాలను
కొండాలూ కోనలు
ఒంటినిండా అల్లుకున్నాయి

ఆ మనసులను
నరాలు బిగబట్టి చెట్లు
గుండెలకు హత్తుకున్నాయి

వెలుగుపూల
సూర్యచంద్రుల నిస్సహాయ సిగ్గుతో
ఆర్తనాదాదవి
చీకటయ్యింది

ఆ ఊపిర్లకు
వెదురు వనాల గానం
నీడ నెత్తింది

కాలం
తిరిగీ తిరిగి
కాళ్ళు బొబ్బలెక్కాక
తినితాగే ఊరి పెద్ద మనుషుల తీర్పయింది
పురుషాహంకారం గాయపడకుండా
రూపాయితో
లైంగికదాడి ముఖాన్ని
వికృతంగా అలంకరించారు

పొడిసిన పొద్దును
అసహ్యంగా
శుక్రకణాల అలికేసిన
పారామిత్రీ పురుషాంగాల
ముందు
జనజీవన స్రవంతి ధర్మ దేవత
కళ్ళింకా
గట్టిగా మూసుకుంది

ఆ అడవి మనుషులు
కమ్మ బిడ్డలుగారు
ఆ అడవి మనుషులు
రెడ్డి బిడ్డలుగారు
ఆ అడవి మనుషులు
ఎలమ బిడ్డలుగారు
ఆ అడవి మనుషులు
బ్రాహ్మణ పుత్రికలుగారు

వాళ్ళు
కోన్ కిస్కా కోయోల్లు
అడవిలో
తెంపేసిన ఆకులు
విరిచేసిన
కొమ్మలు
కోసేసిన
మొగ్గలు వాళ్ళు
చీరేసిన
పువ్వులు వాళ్ళు

అంతే
న్యాయం
అరణ్య రోదన
యుద్ధ గానమైయ్యింది

- వడ్డెబోయిన శ్రీనివాస్

మేకలు ఓడిపోతూనే ఉన్నాయి

కాలం సృష్టించిన ప్రతికూల పరీక్షలో
విధి ఆడుతున్న పులి మేకలాటలో
నిత్యం మేకలు బలవుతూనే ఉన్నాయి

పులి కట్ట పడడం లేదు
దానిని బంధించే బలం మేకలకు లేక
ప్రాణరక్షణ కోసం పారిపోతూనే ఉన్నాయి

గాండ్రించిన పులి అరుపులకు
సర్వ జగత్తు ఉలిక్కిపడింది

ఇంట్లో దాక్కున్న తెలివైన మేకలు
పులి కంట కనపడక తప్పించుకున్నా
ఎన్నాళ్ళు ఈ పిరికి బతుకని లోలోన
కుమిలిపడుతున్నాయి

మాకేం భయమని బయట తిరిగే
మూర్ఖపు మేకలు పులి పంజాకు
ప్రాణాలను బలి ఇస్తున్నాయి

పచ్చటి వనాన్ని మరుభూమిగా మారుస్తూ
రక్త పిశాచిలా రంకెలేసి దుంకుతున్న
పెద్ద పులి వేటకు
మేకల మంద పలుచనైనది

చేతులు ఎత్తేసిన కాపర్లను చూసి
బిక్కుబిక్కుమంటూ ఏడుస్తున్నాయి

అయినా పులి వేటాడుతూనే ఉంది
దొరికిన మేకల్ని దర్జాగా తింటూనే ఉంది

పులి మేకల జూదంలో ఎప్పుడూ
పులే గెలవాలా ?
పులి కట్టడికి మేకల ప్రయత్నాలు
నిరంతరం ఓడుతూనే ఉన్నాయి

పులిని బంధించే రోజు కోసం
మేకలు ఎదురుచూస్తూనే ఉన్నాయి

- దుర్గమ్ భైతి, 9959007914

పిల్లల నీతి కథలు

- ఏనుగు నరసింహారెడ్డి
డిప్యూటీ కలెక్టర్, మేడ్చల్ జిల్లా



సాహిత్య కారులకు వారసులు ఉండరు. డాక్టర్ల పిల్లలు డాక్టర్లుగా ఐపిఎస్ పిల్లలు ఐఎఎస్ లుగా రాజకీయ నాయకుల పిల్లలు రాజకీయ నాయకులుగా ఎదుగుతారు లేదా ఎదిగించబడతారు. కవులు రచయితల పిల్లలు ఆ రంగం లో రాణించడం కష్టం ప్రయత్నించడం అరుదే. సాహిత్య అభిమాని కవి తెలుగు పండితులైన యాదయ్య కుమారుడు అలాంటి అరుదైన వ్యక్తి. ఆయనే చంద్రకాంత్ గౌడ్. చంద్రకాంత్ తన జీవితాన్ని బోధనకు, సృజనకు అంకితం చేయాలనుకున్నాడు. అందునా తెలుగు బోధన తో ప్రైవేటా, గవర్నమెంటా ఆ తర్వాత విషయం. తెలుగు టీచర్‌గా, లెక్చరర్‌గా మళ్లీ టీచర్‌గా తెలుగు బోధనలో మునిగి తేలుతున్నాడు. అంతేకాకుండా విద్యార్థులలోని సృజనకు పదును పెట్టడంలో మునిగి, తను రచయితగా మారిపోయాడు. బాల సాహిత్యకారుల జాబితాలో చేరిపోయాడు. ఆయన గమనాన్ని చూస్తే చైతన్యమును ఎవరైనా చేతులు కట్టుకు కూర్చోమనునా అన్న డా. సి.నారాయణరెడ్డి మాటలు జ్ఞాపకం వస్తాయి.

చంద్రకాంత్ గౌడ్ తీసుకువస్తున్న ఈ చిన్న బాలల కథల సంపుటి బాలల చుట్టూ తిరుగుతుంది. వస్తువు బాలలది. లక్ష్యం కూడా బాలలే. బడిని ఎగవేసినట్టు నటించే ధనుష్ చెట్ల ప్రేమికుడి కథ ఒక కథ. అమెరికా నుండి సొంత ఊరు చూడడానికి వచ్చి బడి స్థితి చూసి, చలించి కోటి రూపాయలు పెట్టి నిర్మించిన వినోద్ తీర్చుకున్న ఊరి రుణం ఒక కథ. మహేష్ కొట్టుకుపోతుంటే ప్రాణాలకు తెగించి కాపాడిన సాహస బాలుడు రాజేష్. బాల్య వివాహాన్ని పట్టించిన గణేష్ది ఒక కథ. అనాథ బతుకమ్మ ఇతరుల సహాయంతో చదివి కలెక్టర్ అవడం, సర్పంచ్ అనుకోగానే అధికారులతో స్పందించి చెరువును తవ్వించి మురిసిన పల్లె. చిన్ననాటి గురువును తన ఇంట్లో శాశ్వతంగా ఉంచుకొని డాక్టర్ సంజీవ్ వైద్యం చేస్తూ 'ఆచార్యదేవోభవను' నిజం చేయడం లాంటి కథలు ఎన్నో ఉన్నాయి. ఇందులో 35కి పైగా ఉన్న కథలన్నీ నీతి కథలు. ప్రతి కథ ఏదో ఒక పత్రికలో బాల సాహిత్యం శీర్షికలో ప్రచురించబడినది. ప్రతి కథ కింద దాని నీతి కూడా ప్రకటించబడింది. ప్రతి కథను విశ్లేషించవచ్చు కానీ ఇందులో విశ్లేషణ చేస్తేనే అర్థమయ్యే కాటిన్యమున కథలు కావివి.

సరళత, సూటిదనం ఈ కథల లక్షణం. పూర్తిగా ఆదర్శమైన కథలు. ఏ పిల్లవాడైనా బడి మానేసి గార్డెనింగ్ చేస్తాడా అని, ఏ యువకుడైన కోటి రూపాయల సొంత డబ్బు పెట్టి స్కూల్ బిల్డింగ్ కట్టిస్తాడా అని, తన ప్రాణాన్ని పణంగా పెట్టి ఏ కుర్రాడైన ఇంకొక కుర్రాన్ని కాపాడతాడ అని, ఒక ఫోన్ తో బాల్య వివాహం ఆగిపోతుందా అని, సహాయం అడగానే అనాథ విద్యార్థి కలెక్టర్‌గా ఎదిగిపోతుందా అని పాఠకుడికి సందేహాలు వస్తాయి. బాలల కోసం రాసినవి కాబట్టి లక్షపరంగా ఆహ్వానించ దగిన కథలే. నిర్మాణ పరంగా మరింత పరిణతి సాధించవలసిన అవసరం కూడా ఉంది. ఇది చంద్రకాంత్ తెలుగు సంపుటి కాబట్టి ఆయన రచయితగా తొలి అడుగులు విజయవంతమైన లెక్క. భవిష్యత్తులో మరిన్ని గొప్ప రచనలు చేసే హామీ ఇందులో ఉంది.

ఇందులో 35కి పైగా ఉన్న కథలన్నీ నీతి కథలు. ప్రతి కథ ఏదో ఒక పత్రికలో బాల సాహిత్యం శీర్షికలో ప్రచురించబడినది. ప్రతి కథ కింద దాని నీతి కూడా ప్రక టించబడింది. ప్రతి కథను విశ్లేషించవచ్చు కానీ ఇందులో విశ్లేషణ చేస్తేనే అర్థమయ్యే కాటిన్యమున కథలు కావివి.



సాహితీ వార్తలు

23న డా. ఎస్.వి.సత్యనారాయణకు

భీమనాథం హనుమారెడ్డి స్మారక సాహిత్య పురస్కారం

ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో అందజేస్తున్న భీమనాథం హనుమారెడ్డి స్మారక పురస్కారం ఈ ఏడాదికి గాను పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్. వి. సత్యనారాయణకు ప్రదానం చేయనున్నారు. ఈ పురస్కారాన్ని ఈ నెల 23న ఒంగోలులో నిర్వహించే హనుమారెడ్డి జయంతి వేడుకలలో అందజేయనున్నట్టు సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు.

'శ్రీశ్రీ జయభేరి' ఆవిష్కరణ, జనకవనం

సుందరయ్య విజ్ఞాన కేంద్ర ప్రధాన గ్రంథాలయం ఆధ్వర్యంలో తెలకపల్లి రవి రచించిన శ్రీశ్రీ జయభేరి పుస్తకావిష్కరణ ఈ నెల 23న ఉదయస్రం 10:30 గం॥లకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నారు. కె. ఆనందాచారి సభాధ్యక్షతన సీనియర్ కవి, విమర్శకులు నిఖిలేశ్వర్ పుస్తకావిష్కరణ చేయనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవి, గాయకుడు గోరేటి వెంకన్న హాజరు కానున్నారు. అనంతరం జనకవనం కార్యక్రమం తంగిరాల చక్రవర్తి, మోహన్‌కృష్ణ, సలీమ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వివరాలకు 7981995848, 8897764517 నంబర్ల నందు సంప్రదించవచ్చు.

నిద్రపిట్ట

ఎంటికలిరబోసుకొని
శిగాలూగుతున్న సీకటి
రాత్రికొమ్మ మీంచి
నిద్రపిట్ట తుర్రుమన్నది
జాడ సూడలేని దేహం
మంచం గూటిల పొర్లుదండాలు పెడ్తాంది
ఈగల్లా ముసురుకున్న ఆలోచనలు దోమల్లా
గుచ్చుతున్న పాత గ్నాపకాలు
నెత్తుటి మడ్గులో హత్య చేయబడ్డ కలలు
నక్కలు ఊలలు పెట్టే యాళ్ళ ఊరు
శవాసనంలో మూల్గుతాంది
పబ్బుతి పట్టంగ పట్టంగ
బల్ బల్ తెల్లారంగ అల్సిన పిట్ట గూడుజేరింది
కండ్లు నలుసుకుంట సూత్తే...
అరచేతి అద్దంల ఎర్రని సూర్యగోళాలు
ఇగ దినమంతా ముసురే.

- వడ్లకొండ దయాకర్, 9440427968

దర్వాజ పేజీపై మీ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను, రచనలను darwajapage@ gmail.com కు పంపించగలరు. చిరునామా : దర్వాజ, నవతెలంగాణ, ప్లాట్‌నెం. 21/1, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్- 500020



గుల్ఫీషా ఫాతిమా... ఓ విద్యార్థి. గత మూడేండ్లుగా అన్యాయంగా జైల్లో మగ్గుతుంది. ఆమెతో పాటు ఎంతో మంది ముస్లిం యువత జైలు జీవితం అనుభవిస్తున్నారు. ఆమె బెయిల్‌ను కోర్టు ఆమోదించిన ప్రతిసారీ కొత్త అభియోగాలు మోపుబడుతూనే ఉన్నాయి. పోలీసులు ఆమె జైలు శిక్షను పొడిగిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం ఆమె బెయిల్ పిటిషన్ ఢిల్లీ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. అసలు ఆమె జైలు శిక్ష ఎందుకు అనుభవిస్తుంది.? పోలీసులకు ఆమెపై అంత కోపం ఎందుకు..? ఘోరమైన తప్పలు చేసిన వారికి సైతం క్షణాల్లో బెయిల్ దొరికే మన దేశంలో ఈ అమ్మాయికి మాత్రం ఎందుకు రావడం లేదు..? దాని వెనక ఉన్న కుట్ర ఏమిటో తెలుసుకుందాం...

ఇప్పటికైనా ఆమెకు స్వేచ్ఛనివ్వండి

"అన్యాయం జరిగినా మౌనంగా ఉంటే బతుకుతారు. అలా ఉండలేక మీరు వారిని (ప్రభుత్వాన్ని) విమర్శిస్తే, వారు మీకు జైలు ద్వారాలు తెరుస్తారు" అంటున్నారు గుల్ఫిషా ఫాతిమా తండ్రి తస్నీఫ్ హుస్సేన్. నిజమే మరి... అన్యాయాన్ని ప్రశ్నించిన ప్రతివారు ఇప్పుడు దేశద్రోహులైపోతున్నారు. అలాంటి ద్రోహమే చేసింది ఫాతిమా. ఈ నెల ఏప్రిల్ 9న ఫాతిమా మూడేండ్ల జైలు శిక్షను పూర్తి చేసుకుంది. 2020 ప్రారంభంలో ఈశాన్య ఢిల్లీలోని జాఫ్రాబాద్ ప్రాంతంలో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఆ సంఘటనలో ఢిల్లీ పోలీసులు ఆమెను (ఎఫ్ఐఆర్ 48/2020 ప్రకారం) అరెస్టు చేశారు. భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)లోని పలు సెక్షన్ల కింద ఆ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై దాడికి పాల్పడ్డారు.

నిరసన తెలిపినందుకు

సీఏఏ డిసెంబర్ 11, 2019న అమలులోకి వచ్చినప్పటికీ చట్టాన్ని అమలు చేయడానికి వీలు కల్పించే నియమాలు ఇంకా రూపొందించబడలేదు. నిబంధనలను రూపొందించకుండా చట్టం అమలు చేయబడదు. డిసెంబర్ 2019లో చట్టం అమలులోకి వచ్చినప్పటి నుండి ఈ ఏడాది జనవరిలో పార్లమెంటరీ కమిటీల ద్వారా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏడవసారి పొడిగింపును మంజూరు చేసింది. ఈసారి మరో ఆరు నెలల పాటు పొడిగించింది. ఇలా ఆ చట్టం ఇంకా పూర్తి స్థాయిలో అమలు కానప్పటికీ ఫాతిమా వంటి చాలా మంది ముస్లిం రాజకీయ ఖైదీలు "మతపరంగా వివక్షత" అని పిలిచే చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చేసినందుకు జైళ్లలో మగ్గుతున్నారు.

ఢిల్లీ పోలీసుల కుట్ర

మే 13, 2020న ఢిల్లీ కోర్టు ఈ కేసులో ఫాతిమాకు బెయిల్ మంజూరు చేసింది. కానీ ఆమెను జైలుకు పంపించాలని నిర్ణయించుకున్న పోలీసులు ఆమెపై మరో ఎఫ్ఐఆర్ (ఎఫ్ఐఆర్ 59/2020) నమోదు చేశారు. రెండవ ఎఫ్ఐఆర్‌లో పోలీసులు ఆమెపై చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం [UAPA] లోని వివిధ నిబంధనల కింద అభియోగాలు మోపారు. షార్జీల్ ఇమామ్, ఉమర్ ఖలీద్, షిఫా ఉర్ రెహ్మాన్ ఖాన్, నటాషా నర్వాల్, దేవాంగనా కలితా, ఇష్రత్ జహాన్, సఫోర్ హైదర్, సఫోర్ హైదర్, సఫోర్ హైదర్, షార్జీల్ ఇమామ్, ఉమర్ ఖలీద్, గుల్ఫిషా ఫాతిమా పన్నిన ముందస్తు ప్రణాళిక ఫలితంగానే ఢిల్లీ అల్లర్లు జరిగినట్టు ఎఫ్ఐఆర్ 59/2020 ఆరోపించింది.

పోలీసులను రెచ్చగొట్టారని

ఫిబ్రవరి 22 నుండి 24 వరకు ఢిల్లీలోని జాఫ్రాబాద్ మెట్రో స్టేషన్ సమీపంలోని 66 ఫుట్ రోడ్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో 31 ఏండ్ల కార్యకర్త అయిన ఫాతిమా హాజరయింది పోలీసులు ఆరోపిస్తూ ఆమెపై రెండు ఎఫ్ఐఆర్‌లు, తీవ్రమైన అభియోగాలు మోపారు. సీఏఏ, ఎన్ఆర్‌సీ (నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్)కి వ్యతిరేకంగా కుట్ర పన్ని ఆమె స్థానిక ముస్లింలను రెచ్చగొడుతుందని పోలీసుల అభియోగం. పోలీసుల ప్రకారం సీఏఏ, ఎన్ఆర్‌సీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసనల పేరుతో నిరసన ప్రదేశానికి సమీపంలో ఫాతిమా ఓ కార్యాలయాన్ని ప్రారంభించింది. ఎఫ్ఐఆర్‌లో ఉమర్ ఖలీద్, నటాషా, దేవాంగనతో పాటు ఇంకా తన సహచరులతో కలిసి అల్లర్లను ప్లాన్ చేసింది. స్థానికులను హింస వైపు ప్రేరేపిస్తుందని, పోలీసులపై రాళ్లు, లాఠీలు, తుపాకీలను ఉపయోగించారని, పోలీసులను రెచ్చగొట్టే వాతావరణాన్ని సృష్టించారని ఎఫ్ఐఆర్ ఆరోపించింది.

> **మరింత బలంగా తయారయింది**
>
> ఎంబీఏ గ్రాడ్యుయేట్, విద్యార్థి కార్యకర్త, చరిత్ర పట్ల ఆసక్తి ఉన్న ఫాతిమా తాను అరెస్టు కావడానికి కొన్ని నెలల ముందు చరిత్రలో డాక్టరేట్ చేయాలనుకుంటున్నట్టు తన కుటుంబంతో పంచుకుంది. 'ఫాతిమా జైలు జీవితం ప్రారంభించి మూడేండ్లు గడిచిపోయింది. అయినా మునుపెన్నడూ లేనంత బలంగా, ధైర్యవంతు రాలిగా ఉంది. భారతీయ పౌరురాలిగా తన హక్కుల గురించి మరింత అవగాహన పెంచుకుంది. ధైర్యం, దృఢత్వానికి ప్రతీకగా నిలిచింది. ఆమె తన పేరుకు ముందు డాక్టర్ అనే అక్షరాలు ఉండాలని కోరుకుంది. ఆమె ఎప్పుడూ మమ్మల్ని గర్వపడేలా చేయాలని కోరుకునేది. ముస్లింల హక్కులను అర్థం చేసుకున్న బలమైన మహిళకు మేము తల్లిదండ్రులైనందుకు గర్వపడుతున్నాము" అని ఆమె తండ్రి చెప్పారు.

గందరగోళం సృష్టిస్తుందని

ఏప్రిల్ 2020లో ఫాతిమాను అరెస్టు చేసిన తర్వాత ఆమె కుటుంబం జూన్ 22, 2020న అరెస్టును సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్‌ను దాఖలు చేసింది. కానీ న్యాయమూర్తులు విపిన్ సంఘీ, రజనీష్ భట్నాగర్‌లతో కూడిన హైకోర్టు బెంచ్ ఆ అభ్యర్థనను కొట్టివేసింది. జూన్ 25, 2020 వరకు ఆమెను జ్యుడీషియల్ కస్టడీలో ఉంచాలని అదనపు సెషన్స్ జడ్జి తీసుకున్న నిర్ణయం సరైనదేనని, ఆమెను రిమాండ్ చేయకపోతే "ప్రజల్లో గందరగోళం, అల్లర్లు" ఏర్పడతాయని కోర్టు పేర్కొంది. మొత్తం మీద ఆమెపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమె తీహార్ జైలులో ఉన్నప్పుడు చివరిది (ఎఫ్ఐఆర్ 83/2020) దాఖలు చేయబడింది. జూలై 20, 2020న బెయిల్ పొందింది.



తల్లి మానసిక క్షోభ

కోర్టులలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విచారణలకు హాజరైన ఆమె తండ్రి ఈ ట్రయల్స్‌లో హాజరుకావడానికి సమయపాలన పాటించారు. ఎందుకంటే అవి కూడా అతనికి తన కుమార్తెను కలిసే అవకాశాలు. "నేను కోర్టు నుండి ఇంటికి వచ్చిన తర్వాత వాళ్ళకు చెప్పడానికి నా వద్ద ఎటువంటి శుభవార్త లేదు. ఫాతిమా తల్లి ఏడుస్తుంది. బిడ్డను అరెస్టు చేసినందుకు ఆమె మానసిక క్షోభకు గురైంది. మా కుమార్తె దేశం కోసం ఇంత బాగా చేయగలిగినప్పుడు ఆమెను పంజరంలో ఉంచడం తల్లిదండ్రులుగా మాకు అంత సులభం కాదు" అంటూ ఆమె తండ్రి పంచుకున్నారు. తన పేరు చెప్పుకోవడానికి భయపడిన ఫాతిమా స్నేహితురాలు మాట్లాడుతూ 'ఆమె ఎల్లప్పుడూ సహాయం చేసే మహిళ. ఆమె హృదయం అవసరమైన వ్యక్తుల కోసం తపిస్తుంది. జ్ఞానాన్ని పొందేందుకు చదువుకుంది. వీలైనంత వరకు ప్రజలకు సహాయం చేయడానికి తన గొంతు విప్పుతుంది. తన అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ ఆమె స్నేహితురాలు' అంటూ పంచుకుంది.



పదే పదే నిరాకరిస్తూనే ఉన్నారు

అక్టోబర్ 2020లో ఆమె తీహార్‌లో 180 రోజులు పూర్తి చేసుకున్న తర్వాత పోలీసులు 90 రోజుల వ్యవధిలో ఆమెపై ఎటువంటి ఛార్జ్ షీట్ దాఖలు చేయనందున ఆమె Cr సెక్షన్ 167(2) ప్రకారం బెయిల్‌పై విడుదల చేయాలని అభ్యర్థించింది. అయితే ఆమె దరఖాస్తులో ఎలాంటి మెరిట్ లేదని కోర్టు కొట్టివేసింది. నవంబర్ 2020లో సెషన్స్ కోర్టు భారతీయ శిక్షాస్మృతిలోని ఎఫ్ఐఆర్ 50లో హత్య, హత్యాయత్నం, చట్టవ్యతిరేకమైన సమావేశాలు, అల్లర్లు, ఆయుధాల చట్టంలోని ఇతర సంబంధిత సెక్షన్‌లు, ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే చట్టంలోని ఇతర సంబంధిత సెక్షన్‌ల కింద ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. ట్రయల్ కోర్టు మార్చి 2022లో ఆమెకు బెయిల్ నిరాకరించడంతో ఆమె ఢిల్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఈ అప్పీల్‌పై తీర్పును జస్టిస్ సిద్ధార్థ్ మృదుల్, జస్టిస్ రజనీష్ భట్నాగర్‌లతో కూడిన ధర్మాసనం రిజర్వు చేసింది. ఆమె బెయిల్‌తో పాటు తస్లీమ్ అహ్మద్ బెయిల్ పిటిషన్‌లను అదనపు సెషన్స్ జడ్జి అమితాబ్ రావత్ తిరస్కరించారు. ఛార్జిషీట్, దానితో పాటు ఉన్న పత్రాల దృష్ట్యా నిందితులపై ఆరోపణలు నిజమే అని అన్నారు.

ఆమెకు స్వేచ్ఛనిద్దాం

ఇటీవల ఫిబ్రవరి 2న హైకోర్టు ముందు ఆమె బెయిల్ విచారణ సందర్భంగా ఆమె న్యాయవాది సుశీల్ బజాజ్ 'ఆమెకు మనం ఏమీ ఇవ్వలేము. కనీసం స్వేచ్ఛను తిరిగి ఇవ్వగలం' అని అభ్యర్థించారు. ఇక్కడ కూడా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ అమిత్ ప్రసాద్ ద్వారా ఆమె బెయిల్‌ను వ్యతిరేకిస్తూ... నిరసనలు చేయడానికి ఫాతిమా వాట్సాప్ గ్రూప్‌లో భాగమయిందని ఢిల్లీ పోలీసులు సమర్థించారు. ప్రతిస్పందనగా ఆమె న్యాయవాది, ఫాతిమా కేవలం నిరసన కోసం వాట్సాప్ గ్రూప్ 'వారియర్స్' ను సృష్టించిందని, ఇందులో నేరం ఏమీ లేదని సమర్థించారు. ఈ కేసులో వాదనలు ముగిసిన తర్వాత ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై న్యాయమూర్తులు సిద్ధార్థ్ మృదుల్, రజనీష్ భట్నాగర్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులను రిజర్వ్ చేసింది.

> **మానసికంగా వేధిస్తున్నారు**
>
> ఇంటికి దూరంగా ఉంటూ ఆమె జరుపుకుంటున్న మూడవ రంజాన్ మాసం ఇది. అరెస్టు చేయబడిన 53 మందిలో ఎక్కువ మంది ముస్లింలే. ప్రస్తుతం ఆమె క్రూరమైన UAPA చట్టం కింద నమోదైన అభియోగాల కారణంగా జైలులో ఉంది. సెప్టెంబర్ 2020లో ఆమె డిఫాల్ట్ బెయిల్ విచారణ సందర్భంగా అధికారుల చేతిలో తాను జైలులో వేధింపులను ఎదుర్కొన్నానని ఫిర్యాదు చేసింది. తీహార్ జైలులో ఉన్న ఖైదీలు తనపై మతపరమైన దూషణలు చేస్తున్నారని ఆమె కోర్టుకు తెలిపారు. "వారు నన్ను చదువుకున్న ఉగ్రవాది అని పిలిచారు. నాపై మతపరమైన దూషణలు చేస్తున్నారు. నేను ఇక్కడ మానసిక వేధింపులను ఎదుర్కొంటున్నాను. ఈ వేధింపులను భరించలేక నన్ను నేను బాధపెట్టుకున్నట్లయితే దానికి జైలు అధికారులే బాధ్యత వహిస్తారు" అని ఆమె కోర్టులో చెప్పింది.

భారీ అగ్ని ప్రమాదం

(మొదటిపేజి తరువాయి)

సిబ్బంది, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ముగ్గురు మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులు, తమ్ముడి మృతదేహాలను చూసిన చిన్నారి బాధను చూసి స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఈ ప్రమాదంలో పలువురు గాయపడినట్టు తెలిసింది. కాగా, విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం గురించి ఆరా తీశారు.

ఆర్థిక సాయాన్ని ప్రకటించిన మేయర్

అగ్ని ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, బాధిత కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.6 లక్షల సాయాన్ని అందిస్తామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రకటించారు. ప్రమాదస్థలం వద్ద సహాయక చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్, స్థానిక కార్పొరేటర్‌ను ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ప్రభుత్వం తరుపున సాయం అందించాలని మేడ్చల్ కలెక్టర్‌ను మేయర్ కోరారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రిలో మేయర్, కార్పొరేటర్ పరామర్శించారు.

టింబర్ డిపో తరపున రూ. 25 లక్షలు సాయం

ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి టింబర్ డిపో యాజమాన్యం నుంచి రూ. 25 లక్షలు పరిహారం అందేలా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి చొరవ తీసుకున్నారు. ముందుగా రూ. 2 లక్షలు అందించిన టింబర్ డిపో యాజమాన్యంతో ఎమ్మెల్యే మాట్లాడి మిగతా రూ. 23 లక్షలకు సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబానికి అందజేసేలా చర్యలు తీసుకున్నారు.

అవార్డుల ప్రదానోత్సవంలో అపశ్రుతి

(మొదటిపేజి తరువాయి)

తర్వాత సీఎం శిండే ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నవీ ముంబయిలో మహారాష్ట్ర భూషణ్-2022 అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామాజిక కార్యకర్త దత్తాత్రేయ నారాయణ్‌కు అవార్డును ప్రదానం చేశారు. అయితే, మిట్ట మధ్యాహ్నం కార్యక్రమం నిర్వహించడంతో అవార్డుల ప్రదానోత్సవానికి వచ్చిన పలువురు సామాజిక కార్యకర్తలు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పగటి ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవ్వడంతో వేడి భరించలేక ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. ఆదివారం నవీ ముంబయిలో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.

పై కప్పులేకుండా ...

అవార్డుల ప్రదానోత్సవానికి వచ్చిన వారికోసం సిట్టింగ్ ఏర్పాట్లు చేసినప్పటికీ.. పైకప్పు లేకపోవడంతో ఎండ తీవ్రతను భరించలేక అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తోంది. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే రూ.5 లక్షల నష్టపరిహారం ప్రకటించారు. అంతేకాకుండా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు.

విశాఖ స్టీల్‌పై మాట్లాడే హక్కు కేసీఆర్‌కు లేదు

- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వందరోజుల్లో నిజాం షుగర్ ఫాక్టరీ తెరిపిస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ విశాఖ స్టీల్ ప్లాంట్ పేరుతో గాంభీర్యాలు ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మూతబడ్డ అన్నీ ఫాక్టరీలు తెరుస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన కేసీఆర్.. ఇప్పుడు ఎందుకు నోరు మెదపట్లేదో చెప్పాలని ప్రశ్నించారు.

భారతీయుడు సహా 56 మంది మృతి

- సుడాన్‌లో కొనసాగుతున్న సైన్యం, పారా మిలటరీ ఘర్షణలు
- 595 మందికి గాయాలు



ఖర్టూమ్ : సుడాన్‌లో సైన్యం, పారా మిలిటరీ దళాల మధ్య చెలరేగిన ఘర్షణల్లో కేరళకు చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగితోపాటు 56 మంది మరణించారు. మరో 595 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం కూడా తుపాకీ కాల్పులు, పేలుళ్లతో దేశమంతా దద్దరిల్లుతోంది. వరుసగా రెండోరోజూ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. సూడాన్ ఘర్షణల్లో కేరళలోని నెల్లిపర గ్రామానికి చెందిన 48 ఏళ్ల అగస్టిన్ మరణించినట్లు ఖర్టూమ్‌లోని భారత రాయబార కార్యాలయం గుర్తించింది. భారత సైన్యంలో పదవీ విరమణ చేసిన ఆయన గత ఏడాది నుంచి సూడాన్‌లోని డాల్ గ్రూప్‌లో సెక్యూరిటీ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. యుకెలోని తన పెద్దకుమారుడికి ఫోన్ చేయడానికి కిటికీ తెరిచినప్పుడు తూటా తగిలింది. ఇటీవల ఆయన చిన్నకుమార్తె, భార్య సెలవుల కోసం సూడాన్ వచ్చారు. ఆ సమయంలోనే ఈ ఘటన జరగడం గమనార్హం.

సూడాన్‌లో సైన్యం, పారా మిలటరీ మధ్య కొన్ని నెలలుగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పారా మిలటరీ దళమైన రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ (ఆర్ఎస్ఎఫ్)ను సైన్యంలో విలీనం చేయాలనే ప్రతిపాదన వచ్చిన దగ్గర నుంచి ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. ఎలా విలీనం చేయాలి, ఎవరు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలనే అంశాలపై సూడాన్ మిలటరీ కమాండర్ జనరల్ అబ్దుల్ ఫత్తా బుర్హాన్, ఆర్ఎస్ఎఫ్ అధిపతి జనరల్ మొహమ్మద్ హమ్దాన్ మధ్య నెల రోజులుగా చర్చలు జరుగుతున్నా ప్రతిష్టంభన కొనసాగింది. శనివారం అర్ధరాత్రి నుంచి రాజధాని ఖార్టూమ్‌సహా దేశవ్యాప్తంగా సైన్యం, పారా మిలటరీ మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు, కాల్పులు ప్రారంభమయ్యాయి. ఆదివారం నాటికి 56 మంది మరణించినట్లు ఒక వైద్యుల సిండికేట్ తెలిపింది. జన సంచారం ఉన్న ప్రాంతాల్లోనూ ఘర్షణలు జరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితిని గతంలో ఎన్నడూ చూడలేదని ఒమ్ దుర్మాన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అమల్ మొహమ్మద్ తెలిపారు. ఆర్ఎస్ఎఫ్‌తో చర్చలు జరపబోమని, దానిని నిర్మూలిస్తామని సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. సూడాన్‌లో 2021లో సైన్యం, పారా మిలటరీ సంయుక్తంగా తిరుగుబాటు చేసి ప్రభుత్వంలోకి వచ్చాయి. ఘర్షణలను ఆపాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి గుటరస్, ఇయు విదేశాంగ విధాన చీఫ్, అరబ్ లీగ్ అధిపతి, ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ చీఫ్, మిత్రదేశాలు ఖతార్, ఈజిప్టు, సౌదీ అరేబియా, యుఎఇ కోరాయి.

9గంటలు 56 ప్రశ్నలు.. ఇంటరాగేషన్..

(మొదటిపేజి తరువాయి)

సీబీఐ కార్యాలయానికి వెళ్లారు. కేజ్రీవాల్ కు మద్దతుగా సీబీఐ కార్యాలయానికి వెళ్లిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఢిల్లీ రాష్ట్ర మంత్రులు అతిషి, సౌరభ్ భరద్వాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేతలు ధర్నాకు దిగారు. కేజ్రీవాల్ విచారణ సందర్భంగా సీబీఐ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. భారీ స్థాయిలో పోలీస్ బలగాలు మోహరించాయి. అయినప్పటికీ కేజ్రీవాల్‌ను తమతోపాటు తీసుకెళ్లే వరకు తాము సీబీఐ ప్రధాన కార్యాలయం నుంచి కదిలేది లేదని ఆప్ నేతలు స్పష్టం చేశారు. కేజ్రీవాల్‌కు సీబీఐ సమన్లను వ్యతిరేకిస్తూ ఢిల్లీ వీధుల్లో ఆప్ కార్యకర్తలు ప్రదర్శనలు నిర్వహించారు. దాదాపు 1,500 మంది ఆప్ కార్యకర్తలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని బస్సుల్లో వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతూ ఉంటే, పోలీసులు తమను అరెస్ట్ చేస్తున్నారని ఆప్ ఆరోపించింది. ఆప్ ఎంపీలు రాఘవ్ చద్దా, సంజయ్ సింగ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ కేజ్రీవాల్ మంచి విద్య, వైద్య విధానాన్ని దేశానికి ఇచ్చినందుకు ఆయనను శిక్షిస్తున్నారని విమర్శించారు. ఆయనను అణచివేయడానికి వ్యతిరేకంగా ఆప్ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. కేజ్రీవాల్ లొంగిపోరని పేర్కొన్నారు. ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా మాట్లాడుతూ, బీజేపీని కేజ్రీవాల్ పతనం చేస్తారనే విషయం ఆ పార్టీ నేతలకు బాగా తెలుసునన్నారు.

అందుకే తమను అంతం చేయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేజ్రీవాల్‌ను జైలులో పెట్టి, ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడమే బీజేపీ నేతల ఏకైక లక్ష్యమని మండిపడ్డారు. ఇదిలావుండగా, కేజ్రీవాల్‌కు సంఘీభావం తెలిపేందుకు పంజాబ్ నుంచి వచ్చిన తమ పార్టీ నేతలు, మంత్రులను సింఘు సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నట్లు ఆప్ విమర్శించింది. డాక్టర్ బల్బీర్ సింగ్, బ్రమ్ శంకర్ జింప, హర్‌జోత్ సింగ్ బెయిన్స్, కుల్జిత్ రణధవా, ఎమ్మెల్యే దినేశ్ చద్దా తదితరులను ఢిల్లీ నగరంలోకి అడుగు పెట్టనివ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఢిల్లీ మద్యం కేసు ఓ కల్పితం : ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు తనకు 56 ప్రశ్నలు సంధించినట్టు దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వెల్లడించారు. సీబీఐ సుదీర్ఘ విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. " సీబీఐ అధికారులు 56 ప్రశ్నలు అడిగారు. గౌరవంగానే ప్రశ్నించారు. మద్యం కుంభకోణంలో చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలు. దిల్లీ మద్యం కేసు పూర్తిగా కల్పితం. అంతా భూటకం" అని కేజ్రీవాల్ అన్నారు.

దిల్లీలో నూతన మద్యం విధానం అమల్లోకి వచ్చిన 2020 నాటి నుంచి అన్ని వివరాలనూ సీబీఐ అధికారులు అడిగినట్లు కేజ్రీవాల్ తెలిపారు. దీని గురించి మరింత వివరంగా రేపు నిర్వహించబోయే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో మాట్లాడతానని చెప్పారు. " ఈ మద్యం పాలసీ కేసు పూర్తిగా అవాస్తవం. నిజాయితీనే ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధాంతం. చావనైనా చస్తాం గానీ, నిజాయితీలో రాజీపడబోం. దిల్లీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నంలోనే ఈ కేసును తెర మీదికి తీసుకొచ్చారు. ఆప్ జాతీయ పార్టీగా అవతరించింది. దీనిని అడ్డుకునేందుకే ఇలా చేస్తున్నారు" అని కేజ్రీవాల్ విలేకరులతో అన్నారు. ఇదే కేసులో దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాను ఇప్పటికే అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

కొత్త మద్యం విధాన కుంభకోణంకసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అధికారులు ఇవాళ దాదాపు 9 గంటల పాటు విచారించారు. ఈ కేసులో తమ ఎదుట హాజరుకావాలని శుక్రవారం సీబీఐ సమన్లు జారీ చేయగా.. ఆదివారం మధ్యాహ్నం 12గంటల సమయంలో కేజ్రీవాల్ సీబీఐ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే, అప్పటినుంచి సీబీఐ అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణ అనంతరం సీబీఐ కార్యాలయం నుంచి కేజ్రీవాల్ బయటకు వచ్చి తన కాన్వాయ్‌లో ఇంటికి బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలకు కారులోంచి అభివాదం చేస్తూ కనిపించారు.

అదానీ అంటేనే స్పీకర్‌కు భయం

(మొదటిపేజి తరువాయి)

వ్యక్తం చేశారు. కర్నాటకలో పరాజయంతో కాషాయ పార్టీకి దక్షిణాది ముఖద్వారం ఇక మూసుకుపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, మే 10న కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

పోలీసులపై చర్యలేవి ?

- నిందితులది నేరచరిత్రే
- ప్రయాగ్‌రాజ్ ఘటనపై పలు అనుమానాలు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్, అతని సోదరుడు అష్రాఫ్ అహ్మద్‌లను శనివారం రాత్రి అందరూ చూస్తుండగానే దుండగులు కాల్చి చంపిన ఘటన ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతోంది. ప్రస్తుతం ప్రయాగ్‌రాజ్ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు నిలిపేశారు. టీవీ కెమెరాల సాక్షిగా, పోలీసు వలయం నడుమ ఈ సంఘటన జరగడం సంచలనం సృష్టించింది. దీనిని భద్రతా వైఫల్యంగా పలువురు అభివర్ణిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లక్నోలో ఆదివారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు నివేదిక పంపారు. అయితే ఇప్పటి వరకూ పోలీసులపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

ఈ ఘటనకు కారకులైన లవ్లేశ్ తివారీ, సన్నీ సింగ్, అరుణ్ మౌర్యలకు నేర చరిత్ర ఉన్నదని పోలీసులు చెబుతున్నారు. అయితే వారి కుటుంబసభ్యులు మాత్రం దీనితో ఏకీభవించడం లేదు. లవ్లేశ్ తివారీ గతంలో జైలుకు కూడా వెళ్లాడు. కుమారుడితో తమకు ఎలాంటి సంబంధాలు లేవని లవ్లేశ్ తండ్రి తివారీ అంటున్నారు. 'అతను మాతో ఉండడం లేదు. ఐదారు రోజుల క్రితం వచ్చాడు. కొన్ని సంవత్సరాలుగా అతనితో మాకు మాటలు లేవు' అని ఆయన చెప్పారు. లవ్లేశ్ పనీపాటా లేకుండా తిరుగుతుంటాడని, అతను మాదకద్రవ్యాలకు బానిస అని తెలిపారు. సంఘటన సమయంలో సహ నిందితులు జరిపిన కాల్పుల్లో లవ్లేశ్ కాలిపై గాయం అయింది. దీంతో అతనికి ప్రయాగ్‌రాజ్ ఆస్పత్రిలో చికిత్స చేస్తున్నారు. మరో నిందితుడైన సన్నీపై 14 కేసులు ఉన్నాయి. రౌడీ షీటర్ అయిన సన్నీ ప్రస్తుతం పోలీసులను తప్పించుకొని తిరుగుతున్నాడు. తండ్రి చనిపోవడంతో తనకు వచ్చిన వాటా అమ్ముకొని అతను అయిదేండ్లుగా వేరేగా ఉంటున్నాడు. 'అతను ఏ పనీ చేయడం లేదు. నేరస్తుడు ఎలా అయ్యాడో తెలీడం లేదు. ఈ ఘటన గురించి మాకేమీ తెలియదు' అని సన్నీ సోదరుడు పింటూ సింగ్ చెప్పారు. మూడవ నిందితుడు అరుణ్ చిన్నప్పుడే ఇల్లు విడిచి వెళ్లాడు. 2010లో ఒక పోలీసును రైలులో హత్య చేసినందుకు అతనిపై కేసు నమోదైంది. అతను ఢిల్లీలోని ఒక ఫ్యాక్టరీలో పని చేశాడు. ఈ ముగ్గురు నిందితులూ ప్రయాగ్‌రాజ్‌లోని ఒక లాడ్జిలో ఉంటున్నారు.

అతిక్ హంతకులకు 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ

గ్యాంగ్‌స్టర్, రాజకీయ వేత్త అతిక్ అహ్మద్, అతని సోదరుడు అష్రాఫ్‌ను అతి సమీపం నుంచి కాల్పులు జరిపి హత్య చేసిన ముగ్గురు నిందితులకు ప్రయాగ్ రాజ్‌లో కోర్టు ఆదివారం 14 రోజుల జ్యూడిషియల్ కస్టడీ విధించింది. అతిక్ అహ్మద్, అతని సోదరుడు అష్రాఫ్‌ను శనివారం రాత్రి జర్నలిస్టుల ముసుగులో వచ్చిన ముగ్గురు వ్యక్తులు హత్య చేశారు. వీరిని వెంటనే పోలీసులు అరెస్టు చేశారు. వీరిని లవ్లీష్ తివారీ, సన్నీ, అరుణ్ మౌర్యాగా గుర్తించారు. వీరికి ప్రయాగ్ రాజ్‌లో కోర్టు 14 రోజుల జ్యూడిషయల్ కస్టడీ విధించినట్లు అహ్మద్ తరుపు లాయర్ మనీష్ ఖన్నా ఆదివారం తెలిపారు. కాల్పుల్లో స్వల్పంగా గాయపడ్డ లవ్లీష్ ప్రస్తుతం ఇక్కడి స్వరూప్ రాణి మెడికల్ కాలేజ్‌లో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు చెప్పారు.

మాతృభాషలో సీఏపీఎఫ్ కానిస్టేబుల్ పరీక్ష

(మొదటిపేజి తరువాయి)

ఈ పరీక్ష ఉంటుంది. వచ్చే సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి ఈ నిర్ణయం అమలులోకి వస్తుంది. నిరుద్యోగ యువతకు ఈ నిర్ణయం ప్రయోజనకరంగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించిన పరీక్షలను తమిళంలో కూడా నిర్వహించాలంటూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. తెలంగాణ మంత్రి కేటీఆర్ కూడా కేంద్రానికి దీనిపై గతంలో లేఖ రాశారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-హయత్‌నగర్

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 31న అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని బలిజాగుడ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. అర్ధరాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు సమాచారం అందుకుని ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్



నవతెలంగాణ-వనస్థలిపురం

మదర్ థెరిసా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లోని సాహెబ్ నగర్ కల్యాణమండపంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య, డా. జనార్ధన్ రెడ్డి , టెక్నీషియన్‌లు సురేఖ, నవీన్, నర్సు అంజలి, చేపూరి సునీత, పొరంద జెగ్మోహన్ , పద్మ నాయి , గంగం రాజు వెంకటేష్ , మబ్బుల్ , రాజు , శ్రీనివాస్ రెడ్డి , అరుణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కో హటావో.. దేశ్ కో బచావో

- ప్రజలను చైతన్యపరిచేలా నిర్వహించే పాదయాత్రలను జయప్రదం చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి



నవతెలంగాణ-హయత్ నగర్

బీజేపీ కో హటావో... దేశ్ కో బచావో అనే నినాదంతో సి.పి.ఐ జాతీయ సమితి పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమాల నేపథ్యంలో సి.పి. ఐ. హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ వేంకటేశ్వర కాలనీ రోడ్డు నం 2లో పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి విచ్చేసి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం విధానాల వల్ల దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను, దేశ సమగ్రతలకు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రమాదకర ఫాసిస్టు నిరంకుశ హిట్లర్ తరహ పాలనను, నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో ఓడించి వామపక్ష ప్రగతిశీల లౌకిక ప్రజాస్వామిక శక్తులతో కూడిన ప్రభుత్వం అధికారం లోకి వచ్చే విధంగా ప్రజలను చైతన్యపరిచే లా నిర్వహించే పాదయాత్రలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. మోడీ పాలనలో వ్యవసా య రంగం కుదేలయిందని, కార్మిక హక్కులను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడం జరుగుతోందన్నారు. అలాగే నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను విస్మరించడం, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసగించడం లాంటివి చేస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కల్గిస్తున్నారని మండి పడ్డారు. విభజన హామీలను కూడా నేరవేర్చని ఈ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రజాతంత్ర లౌకిక వాదులు మేధావులు, అంబేద్కరిస్టులు ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన సంఘాలు నిరుద్యోగులు తమ సంఘీభావాన్ని తెలపాలని కోరారు. హయత్‌నగర్‌లో ఈనెల 20వ తేది నుంచి వీరన్న గుట్టలో ప్రారంభమై మన్సూరాబాదు డివిజన్ హయత్ నగర్ డివిజన్ వనస్థలిపురం డివిజన్ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో గడప గడపకు సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, సహయ కార్యదర్శులు శ్రీదేవి, సక్రు నాయక్, మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు సరిత, సుభద్ర, ఏ.ఐ.ఎస్.ఏఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, దళిత హక్కుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేష్, పారిజాత, అరుణ,కళ్యాణి,సుజాత,దిపిక,శివజ్యోతి, ఉపేందర్,సుదాకర్ క్రిష్ణ తో పాటు కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టాలి

- సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్
- పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్



నవతెలంగాణ-హయత్‌నగర్

వచ్చే ఎన్నికల్లో పాత పెన్షన్ అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘ డిమాండ్ చేసింది. ఆదివారం తెలంగాణ కాంట్రిబ్యుటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో హయత్ నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ పాఠశాల నుండి జిల్లా పరిధిలోని సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు 'పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్' నిర్వహిం చారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యూటీ అందజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పూర్తి సామాజిక భద్రత కోసం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాత పెన్షన్ అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చి పాత పెన్షన్‌ను అందించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగ మొల్ల దర్శన్ గౌడ్ మాట్లాడతూ ఉద్యో గులు పెన్షన్ పొంద డం భిక్ష కాదని అది రాజ్యాంగం కల్పిం చిన హక్కు అన్నారు. మన ఫ్రెండ్లీ తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆకాంక్ష మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మర్పల్లి అశోక్ , పీఆర్టీయుయు జిల్లా అధ్యక్షులు తహీర్ అలీ, చెన్నకేశవ రెడ్డి, ప్రధానకార్యదర్శులు గోవర్ధన్ యాదవ్, మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నారాయణ గౌడ్, రమాదేవి, సంధ్య, సభ్యులు రముశర్మ, ఉరిడి వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముజిగల్ మ్యూజిక్ అకాడమీ ఎంతో ఉపయోగకరం

- ప్రముఖ గాయకులు పార్ధసారధి, శ్రీకష్ణ విష్ణుబొట్ల



నవతెలంగాణ-సరూర్‌నగర్

సంగీత అభ్యాసకులకు ముజిగల్ మ్యూజిక్ అకాడమీ ఎంతో ఉపయోగకరమని, ఎంతో సాధన, మెలుకోవలు నేర్చుకోవచ్చని ప్రముఖ గాయకులు పార్ధసారధి, శ్రీకష్ణ విష్ణుబొట్ల అన్నారు. ఆదివారం ఆర్కేపురం డివిజన్లోని మార్గదర్శి కాలనీలో ముజిగల్ మ్యూజిక్ అకాడమీని వారు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవస్థీకత సంగీత పరిశ్రమలో సుప్రసిద్ధ సంస్థగా తమను తాము నిలుపుకునేందుకు ప్రయత్నాలను కొనసాగిస్తున్న ముజిగల్ మ్యూజిక్ అకాడమీ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో తమను తాము నిరూపించేందుకు ఎన్నో అకాడమీలు ఏర్పాటు చేయడము ఎంతో గొప్ప విషయం అన్నారు. ముజిగల్ ఫౌండర్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమ నాల్గవ అత్యాధునిక సంగీత అకాడమీని ఆర్కే పురంలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గాత్రం, వాయిద్యంతో సహా సంగీతం నేర్చుకోవడానికి అత్యంత అనుకూలమైందన్నారు. ఈ మ్యూజిక్ అకాడమీలో పియానో, కీబోర్డ్, గిటార్, డ్రమ్స్, కర్నాటిక్ వోకల్స్, హిందుస్తానీ వోకల్స్, వెస్టన్ వోకల్స్‌లో బోధన చేయిస్తారని తెలిపారు. మ్యూజిక్ అకాడమీ ప్రారంభం తరువాత, తొలి నెల రోజులూ ఉచితంగా సంగీత విద్యను, ఆ తరువాత చేరిన ప్రతి ఒక్కరికీ ఒక నెల పూర్తి ఉచిత సంగీత విద్యను అందించనున్నట్టు తెలిపారు. శాస్త్రీయ , పాశ్చాత్య సంగీతంలో విస్తత శ్రేణి కోర్సులను అందిస్తుంది అని తెలిపారు.

నా జీవితకాలం ప్రజా సేవలోనే ఉంటా

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బాలాపూర్‌లో ఆత్మీయ సమ్మేళన సభ



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నా జీవిత కాలం ప్రతి నిత్యం ప్రజా సేవకే అంకితం చేయటం జరుగుతుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పీ.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ గ్రామంలోని ఏ.వై.అర్ గార్డెన్‌లో బీ.అర్.ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీ నాయకుల్లారా అభివృద్ధి కోసం పోరాడుదాం, నోరు ఉంది కదా అని చెప్పి ఇష్టానుసారంగా మాట్లాడితే ఖబర్దార్ అని మంత్రి హెచ్చరించారు. 42 సంవత్సరాల రాజకీయ చరిత్ర గల తన కుటుంబం, తాను మంత్రి కావాలి అని నా మనసులో అనుకుంటే 22 సంవత్సరాల కిందటే మంత్రి అయ్యేదాన్ని అని ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ బాలాపూర్ నాయకులు బైక్ ర్యాలీ పాదయాత్రగా బాలాపూర్ గ్రామాన్ని పర్యటించి ఆత్మీయ సమ్మేళన సభకి విచ్చేసిన మంత్రికి అడుగడుగునా జనం నీరాజనం పలికారు. గృహ ఉపయోగాలకు, పరిశ్రమల వినియోగదారులకి ఎన్ని గంటల విద్యుత్ ఉండే దని, ఇప్పుడు ఎన్ని గంటల విద్యుత్ నిరంతరాయంగా ఉంటుందని, మీ గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పండని ప్రతిపక్ష నాయకులను ఉద్దేశిస్తూ అన్నారు. ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ ద్వారా ఆడబిడ్డలు మంచినీటి కోసం రోడ్డుమీదికి వెళ్లకుండా మంచినీటి నల్ల కనెక్షన్లు మీ ఇంటి వద్ద కేసీఆర్ ది కాదా, నిరుపేద కుటుంబాలు ఆడబిడ్డ పెళ్లి చేస్తే అప్పుల పాలైన వారికి మేనమామ లాగా వారికి కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ద్వార ఒక లక్ష 16 వేల రూపాయలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్సే అన్నారు. మహేశ్వరంలో అభివద్ధి చేశాను, మరింత అభివద్ధి చేస్తాన్నారు. తాను చేసిన అభివృద్ధి నా బలగంతో నేడు ఆత్మీయ సమ్మేళనం ద్వారా తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, కార్పొరేటర్ జనగే భారతమ్మ కొమరయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యుడు గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాసరెడ్డి, చిగిరింత శ్రీరామ్ రెడ్డి, తిమ్మని గిరేష్, జూకంటి సురేష్ గౌడ్, కొప్పుల రాజు, హరి గౌడ్, అరవింద్ గౌడ్, బాలాపూర్ ఉద్యమ నాయకుడు జీహెచ్ యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు వొంగటి అశ్విన్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, సుమంత్ రెడ్డి, బీఆర్ఎస్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నాదర్గుల్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని 8, 9వ డివిజన్లలో 56 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో కలిసి మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరికొన్ని దశలవారీగా జరుగుతాయన్నారు.డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, జీ.ఇంద్రసేన, తోట శ్రీధర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జగన్మోహన్ రెడ్డి, భాగ్యనగర్ బ్యాంకు చైర్మన్ మర్రి సింహారెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కోటగిరి జంగయ్య, మాజీ కౌన్సిలర్ మంజుల కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్ యాదయ్య, నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



'ప్లాస్టిక్ వద్దు పర్యావరణ ముద్దు'

- రోటర్ డ్యామ్‌లో వైభవంగా గ్రీన్ ఆరాఫెస్ట్



నవతెలంగాణ - ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం చౌదరిగూడలోని రోటర్ డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆదివారం అందరిలో పర్యావరణ స్పృహ కలిగించేందుకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఆరా ఫెస్ట్ నిర్వహించారు. పర్యావరణాన్ని పచ్చగా మార్చటం, పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు ఔషధం, అందం, ప్రాణశక్తి మొదలైనవి అందించే చెట్ల విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అంతే కాకుండా పర్యావరనానికి పెనుసవాలుగా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని అందరికీ అర్థమయ్యే విధంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సామాజిక కార్యకర్త, విద్యావేత్త స్నేహలత మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత తీసుకొని ప్రజలలో చైతన్యాన్ని కలిగిస్తున్న రోటర్ డ్యామ్ స్కూల్ కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆహారం వథా గురించి, రైతులు పడే కష్టాలు, ప్లాస్టిక్ నిర్మూలన, పర్యావరణ కాలుష్యం మొదలైన అంశాలలో విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రోటర్ డ్యామ్ స్కూల్ డైరెక్టర్ శ్వేతారెడ్డి, ప్రిన్సిపాల్ రూపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నైట్ క్యాంప్'లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం



నవతెలంగాణ - హస్తినాపురం

నైట్ క్యాంప్‌ల వలన విద్యార్థులలో దాగి వున్న సృజాత్మకతను వెలికి తీసి వారికి ఇష్టమైన రంగాల పట్ల అవగాహన కల్పించడమే వీటి లక్ష్యమని అక్షర పాఠశాల సీఈఓ మదన్ మోహన్ రావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సదస్సులను విద్యార్థులు ప్రత్యక్షంగా అనుభవించి ఆనందించబడే గొప్ప వేదికలన్నారు. ఒకరోజు రాత్రిపూట విద్యార్థినీవిద్యార్థులు ఇంటిని, తల్లిదండ్రులను, పుస్తకాలను, దూరంగా పెట్టి, స్వేచ్ఛగా విహరించే ఒక నందన ఉద్యానవనం లాంటిదని అభిప్రాయపడ్డారు. నైట్ క్యాంప్‌లో విద్యార్థినీ విద్యార్థులకు భద్రతలతో పాటు అన్ని సౌకర్యాలు సమ కూర్చామని తల్లిదండ్రులు పిల్లలను ఈ శిబిరానికి పంపించాలని కోరారు. అనంతరం ప్రిన్సిపాల్ రమణి వారణాసి మాట్లాడుతూ విద్యార్థులకు నూతన ఉత్తేజంతోపాటు తోటి మిత్రులతో కలిసి ఆటలాడుకోవడం, సాంస్కృతిక కార్యమాలలో పాల్గొనడం వలన సమైక్యత, సమభావం వంటి అనేక ఉత్తమ లక్షణాలను అలవరచు కోవడానికి ఈ వేదిక అద్భుతమైన అవకాశమన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నైట్ క్యాంప్ సమ్మిట్‌లో భాగంగా బలాబలాల ప్రదర్శన, బాంబు పేలుడు, కుండలు తయారు చేసే విధానం విలువిద్య ప్రదర్శన రైఫిల్ షూటింగ్, ఆర్చీలరీ, ఒంటె రైడింగ్ క్యాంఫైర్, స్లైడర్ల పట్ల అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. పాఠశాల సిబ్బంది అధ్యాపక బందం పాల్గొన్నారు.

మినీ శిల్పారామంలో అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-హైదరాబాద్



ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా నాట్య ప్రేరణ స్కూల్ అఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ గురువు శ్రీ శరత్ శశయ్ బందం చే కూచిపూడి నత్య ప్రదర్శన బాల త్రిపురసుందరి, మూషికవాహన, తాండవ నత్యకరి, చిరుత నవ్వులవాడే చిన్నగా, మండూక్ష శబ్దం, శ్లోకాలు, సరస్వతి వందన మొదలైన అంశాలను శరత్, నాగరాణి, సారిక, లాస్య వసుధ, మోక్షద, విజయదుర్గ, శ్రీజ, తేజస్విని, సహస్ర, మహిమాన్విత మొదలైన కళాకారులు నర్తించారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్

నవతెలంగాణ-హయత్‌నగర్



హయత్‌నగర్ డివిజన్‌లోని అనుమగల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాలివేంద్రాన్ని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్ల దానమే ప్రాణదానంగా భావించి అంబేద్కర్ యువజన సంఘం నిర్వాహకులు మండుటెండల్లో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు, పాదాచారులకు అందుబాటులో ఉండే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు గంగాని శ్రీను, ఎర్రవెలి సత్యనారాయణ, డివిజన్ మోర్చా అధ్యక్షులు గంగాని రాము, బిక్షపతి, అశోక్, గిరి, నరేష్, కుమార్, గణేష్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

పేదలకు చేయూతనిచ్చేందుకు రెడీ టు సర్వ్ ఫౌండేషన్ కృషి

- పెద్ది శంకర్ గౌడ్



నవతెలంగాణ- సరూర్‌నగర్

పేదలకు చేయూతను అందించేందుకు రెడీ టు సర్వ్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం గాంధీ ఆస్పత్రి దగ్గర ఉన్న అనాథలకు రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ ఆల్కా మనోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడీ టు సర్వ్ ఫౌండేషన్ నేతృత్వంలో ప్రతి ఆదివారం ఒక్కో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఆనాథలకు, రోగులకు అన్నిదానం కార్యక్రమాన్ని గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. పేద రోగులకు అవసరమయ్యే మందులు సైతం అందించడం గొప్ప విషయమన్నారు. తలసేమియా, క్యాన్సర్, గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులను ఆదుకునేందుకు అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ పెద్ది శంకర్ గౌడ్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతోపాటు అన్నదాన కార్యక్రమాలను విస్తతంగా నిర్వహిస్తామని తెలిపారు. సుమారు 400 మందికి అన్నదానం చేసినట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వై.వి చౌదరి, యూరాలజిస్ట్ డా.సంయుక్త, షరీఫ్, కోర్డినేటర్ ప్రకాష్, ప్రవీణ్ గుప్తా, శివచైతన్య, నవీన్, బీ.టీ. నాయుడు, ప్రశాంత్, నితిన్, నరేందర్, బాలు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలోనే వైశ్యులకు న్యాయం

- రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ-నాగోల్

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆర్యవైశ్యులకు సరైన న్యాయం జరిగిందని రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర విభాగం అధ్యక్షులు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. శనివారం రాత్రి సికింద్రాబాద్ పీజీ రోడ్డులోని జూలూరి వీరేశలింగం కళ్యాణ మండపం రూఫ్ గార్డెన్‌లో ఆర్యవైశ్య అభ్యుదయ సంఘంలో జరిగిన ఆర్యవైశ్య క్లబ్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్యవైశ్య క్లబ్ 20203-24 మేనేజింగ్ నూతన కమిటీ అధ్యక్షులుగా కొంచెం సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా ప్రొద్దుటూరు వెంకటేశ్వరరావు, కోశాధికారిగా కె.వి లక్ష్మీనారాయణలతో పాటు కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఉప్పల శ్రీనివాసగుప్తను పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్య జాతికి గుర్తింపు ,గౌరవం దక్కిందన్నారు. ఇన్ని సంవత్సరాల కాలంలో ఆర్యవైశ్యులను గుర్తించి న్యాయం చేసింది సీఎం కేసీఆర్ ఒక్కరు మాత్రమే అని చెప్పారు. ఉప్పల్ భగాయత్‌లో ఐదు ఎకరాల భూమిని కూడా ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాజకీయంగా కూడా ఆర్యవైశ్యులకు పదవులు ఇచ్చారని తెలిపారు. ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారలకే పరిమితం కాకుండా సామాజిక సేవలో కూడా ముందుంటారని పేర్కొన్నారు ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని, తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబు, వెంకటేశ్వరరావు, పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

10కే రన్‌ను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



ఆదివారం ఉదయం ఓమ్ని ఆసుపత్రి, కేఎస్ఆర్ సైకిల్ ఈవెంట్ సంయుక్త ఆధ్వర్యంలో చార్మినార్ టూ గోల్కొండ ఫోర్టు హిస్టారికల్ 10కిలోమీటర్ల రన్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చార్మినార్ వద్ద జెండాను ఊపి 10కే రన్‌ను ప్రారంభించారు. చార్మినార్ సబ్ ఇన్‌స్పెక్టర్, తెలంగాణ పోలీస్ టీం, జీహెచ్ఎంసీ టీం, టీఎస్ ఆర్టీసీ టీం, ఔత్సాహికులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టిగా పని చేద్దాం



నవతెలంగాణ - ఉప్పల్

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పని చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు మందుముల పరమేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా తెలిపారు. రానున్న ఎన్నికలో ఉప్పల్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలతో మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆదివారం 'మాట-ముచ్చట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ గడ్డ...కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అని గుర్తు చేశారు. రాష్ట్రంలో అభివద్ధి జరుగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ,, ప్రజా మద్దతును కూడకట్టుకుంటూ ముందుకు సాగాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ ప్రతినిధులు మేకల శివరెడ్డి, తౌఫిక్, టీపీసీసీ సెక్రటరీ పసుల ప్రభాకర్ రెడ్డి, దుబ్బ నర్సింహా రెడ్డి, రాఘవా రెడ్డి, బోరంపేట కృష్ణ, అంజి రెడ్డి, గాధం లక్ష్మ రెడ్డి, సుర్వి మురళి గౌడ్‌తోపాటు తడవబోయిన గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే...


- కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి
- ప్రధాని మోడీ, బండి సంజయ్ అబద్ధాలు మాట్లాడుతున్నారు
- ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంగయ్య గార్డెన్‌లో బీఆర్ఎస్ నగర అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మంత్రి మల్లారెడ్డి, రాష్ట్ర రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనానికి ఇంతపెద్ద ఎత్తున కార్యకర్తలు రావడం చాల సంతోషంగా ఉందన్నారు. తాను చిన్న నాటి నుండి కష్టపడి, క్రమశిక్షణతో ఎదిగానని, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. టీడీపీలో ఎంపీగా గెలిచానని, కేసీఆర్ మీద ఉన్న ప్రేమతో టీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యేగా, మంత్రిగా అయ్యానని గుర్తు చేశారు. నా జీవితానికి ఇది చాలని ప్రజలకు మరింత సేవ చేయడానికి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. మల్లారెడ్డి ట్రెండింగ్ డైలాగ్ పాలమ్మిన, పూలమ్మిన, కాలేజీలు నిర్మించిన అని సభనంత కాసేపు సందడి చేశారు. భూమి, డబ్బులు, కొదవలేదని ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలకు వాచ్ మెన్‌గా డ్యూటి చేస్తున్నాని తెలిపారు. గత ప్రభుత్వాలు రా చెరువును పట్టించుకున్న పాపాన పోలేదని రూ.20 కోట్లు పెట్టి శుద్ధి చేపించానని, అలాగే 110 కోట్లతో ఎస్.ఎన్.డీపీ ప్రాజెక్టును ప్రారంభించానని తెలిపారు. బోడుప్పల్ ప్రధాన సమస్యలైన వక్ఫ్ బోర్డు, ల్యాండ్ పూలింగ్‌లను త్వరలోనే పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. నగర దళితులకు దళిత బంధు, గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు లేని మహిళలు అప్లైచేసుకోవాలని తెలిపారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో దూసుకెళ్తుంటే ప్రధాని మోడీ, బండి సంజయ్ అబ ద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ, ప్రయివేటు, ఐటీ ఉద్యోగాలు లక్షల్లో కల్పిస్తున్నామని తెలిపారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నీళ్ల నియమకాల కోసమే ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడామని, అది కేసీఆర్ నాయకత్వంలో సిద్ధించిందన్నారు. సాధించుకున్న తెలంగా ణలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని సుభిక్షంగా ప్రజలకు పాలన అందిస్తున్నారని కొనియాడారు. ఆత్మీయ సమ్మేళనాలలో నగర ప్రజల, కార్యకర్తల బాగోగులు, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి వరకు అందుతున్నాయా లేదా అనేది సుదీర్ఘంగా చర్చించుకోవాలని సూచించారు. రాబోయేది ఎన్నికల కాలమని సంక్షేమ పథకాలు క్రింది వరకు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా బోడు ప్పల్‌లోని ప్రధాన రోడ్లను వెంటనే బాగు చేసుకోవాలన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా ప్రజాప్రతినిధులం దరిని పిలవకుండా అవమానించడం తగదని, ఇలాంటి విషయాలు మరలా పునరావృతం కాకుండా చూడాలనడంతో మంత్రి మల్లారెడ్డి కలుగజేసుకొని మైకును గుంజుకునే క్రమంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి సముదాయించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల క్రిష్ణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.





అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి



నవతెలంగాణ- ఘట్కేసర్

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 105వ వారం నిత్య పూలమాల కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ సీఐ ఎం. మల్లయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమా లవేసి నివాళ్లర్పించారు, మల్లయ్య మాట్లాడుతూ అంబెద్కర్ రాజ్యాంగం వల్లే తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని.. తాను ఒకడినే కాదు దేశంలో సబండ వర్గాలు సామా జికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు అయన రాసిన రాజ్యాంగాన్ని, రచనలు చదివి అయన ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళ్లాల్సినా అవస రం ఉంద న్నారు. మీసాల అరుణ్ కుమార్ అంబేడ్కర్ జీవిత చరిత్ర ను తెలియజేశారు. మేకల దాస్, తోక బాలయ్య, కే.నర్సింగ్ రావు, ఇరిటం శ్రీనివాస్ చిలుగురి ఆనంద్, వై.వెంకటేశ్వర్ రావు, కే.మహిపాల్, జి.అంజయ్య, యూ.వెంకటేష్, ఎల్.రాజు, ఎస్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ జ్యువెలరీ షోరూం ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్ రావు నగర్ డివిజన్‌లో సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ షోరూంను ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ప్రముఖ నటి శ్రీ లీలా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శివకుమార్, ప్రసాద్, నరేష్, సునీత, ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్, గిరిబాబు, రెడ్డి నాయక్, శివకుమార్, సజ్జ రామ తులసి, స్థానిక ప్రజలు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

బాటసారుల దాహార్తి తీర్చడానికే చలివేంద్రాలు



నవతెలంగాణ-కాప్రా

మండు వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికే చలివేంద్రాలు ఏర్పాటు అని బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో సైనిక్ పూరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, బీఎల్ఆర్ అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆపద్బాంధవులు.. కీసర 108 సిబ్బంది

- జిల్లా ఉత్తమ ప్రాణ ప్రదాతలుగా కీసర 108 సిబ్బంది
- ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం ఆనందంగా ఉంది : చిత్రం రవి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రతిరోజుఅత్యవసర పరిస్థితులలో ఉన్నటువంటి ఎంతోమంది కి కీసర 108 అంబులన్స్ సిబ్బంది ఆపద్బాంధవులుగా నిలుస్తూ ప్రజల అభిమానాన్ని చురగొంటున్నారు .యం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడుస్తున్న కీసర 108 అంబులెన్స్ ల సిబ్బంది విధి నిర్వహణలో 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ నిస్వార్థమైన సేవలను ప్రజలకు అందిస్తున్నారు, కుటుంబాన్ని వదిలి ఎక్కువ సమయం క్షతగాత్రుల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..

విధి నిర్వహణలో ఉన్న సమయంలో మధ్య భోజనం చేస్తున్న వేళ కూడా మధ్యలో ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నారు అని ఫోన్ వస్తే తినే ఆహారాన్ని కూడ వదిలేసి సేవే లక్ష్యం గా బాధితులకు సేవలు అందిస్తున్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా భాదితుని ప్రాణాలు కాపాడటమే తమ ప్రథమకర్తవ్యంగా భావించి విధులు నిర్వహిస్తున్నారు.

కొవిడ్ సమయంలోనూ..

కరోనా వైరస్ విలయతాండవం చేస్తున్న సమయం లోనూ జీవికె ఈ.యం.ఆర్.ఐ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి కరోనా బాధితులను ఇంటి నుంచి ఆస్పత్రులకు తరలించి ఆరోగ్య తెలంగాణా నిర్మాణంలో తమవంతు భాగస్వామ్యాన్ని అందించారు. తెలంగాణా ప్రభుత్వ సహకారంతో జీవికె ఈ.యం.ఆర్.ఐ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సేవలను ఆ సంస్థ నిరంతరం మెరుగు పరుస్తూ, ప్రజ కు ఆపద సమయం లో ఎల్లవేళలా అందుబాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకుంటూ జిల్లా యంత్రాంగం సహకారం తో ముందుకు వెళ్తూ ప్రజల ,ప్రభుత్వ మన్ననలను పొందుతోంది అని మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ జాన్ షాహిద్, జిల్లా సమన్వయ కర్త సతీష్ కుమార్ పేర్కొన్నారు.

జిల్లా ఉత్తమ ప్రాణ ప్రదాతలుగా కీసర 108 సిబ్బంది



మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని కీసర 108 సిబ్బంది ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే ఉత్తమ లైఫ్ సేవియర్ అవార్డ్‌ను సొంతం చేసుకున్నారు. కీసర 108 సిబ్బంది గా ఉద్యోగం చేస్తున్న ఈ.ఎమ్.టి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) చిత్రం రవి ,పైలట్ రాజశేఖర్ లకు జిల్లా ఉత్తమ ప్రాణ సంరక్షకులుగా అవార్డ్ ను జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ జాన్ షాహిద్ , జిల్లా సమన్వయ కర్త సతీష్ కుమార్ మేడ్చల్ లోని 108 కార్యాలయంలో ప్రదానం చేశారు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 2022 సంవత్సరంలో జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రులకు, పురిటి నొప్పుల బాధతో అల్లాడుతున్న గర్భిణులకు అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రథమ చికిత్స చేస్తూ హాస్పిటల్ కు చేర్చిన కీసర 108 సిబ్బందికి ఈ లైఫ్ సేవియర్ అవార్డ్ సొంతం చేసుకున్నారని మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ జాన్ షాహిద్ తెలిపారు

ప్రమాదం జరిగిన కొద్దీ నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకుంటున్న 108 అంబులన్స్ లు...

ఈ.యం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ అనే సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్‌లు ప్రమాదం జరిగిన /అత్యవసర పరిస్థితి సంబంధించిన కాల్ వచ్చిన వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది స్పందించి సకాలంలో సంఘటనా స్థలానికి 15 నిమిషాల వ్యవధిలోనే చేరుకుని వారికి ప్రథమచికిత్స అందిస్తూ బాధితులను ప్రమాదం జరిగిన గంటలోపు సమీప ఆస్పత్రులకు తరలించి వారి ప్రాణాలను కాపాడే ఆపద్బాంధవులవుతున్నారు.

ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం ఆనందంగా ఉంది : ఈ.ఎం.టి చిత్రం రవి



2010 నుంచి ఇప్పటివరకు 160 మంది ని 108 అంబులెన్స్ లోనే ప్రసవాలు చేయడం జరిగిందని ఈ. ఎం.టి చిత్రం రవి తెలిపారు. యాక్సిడెంట్ జరిగి అపస్మారక స్థితిలో ఉన్న క్షతగాత్రుల వద్ద లభించిన నగదు రూ. 6 లక్షల 60 వేలే, 12 తులాల బంగారు ఆభరణాలు క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని చెప్పా రు. ప్రభుత్వం నుంచి, జిల్లా కలెక్టర్లు,జిల్లా మంత్రుల నుంచి 6 సార్లు జిల్లా ఉత్తమ ఈ. ఎం.టిగా ప్రశంస పత్రాలు అందజేశారన్నారు.

108 అంబులెన్స్ సేవలు భేష్....

తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ.యం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్, అనే సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న 20,108 అంబులన్స్ లు మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లాలో అత్యద్భుతంగా సేవలు అందిస్తున్నాయని ప్రజలు కొనియాడుతున్నారు.

కంటోన్మెంట్‌లో క్రీడాభివృద్ధికి కృషి చేస్తాం

- కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్
- ఉచిత క్రీడల క్యాంప్ పారంభం



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో క్రీడలు, క్రీడా మైదానాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ తెలిపారు. ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్టు పేర్కొన్నారు బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ పర్యవేక్షణలో బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2023 ఉచిత స్పోర్ట్స్ సమ్మర్ క్యాంపు ఆదివారం బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్‌లో ప్రారంభమైంది. కార్యక్రమానికి సీఈఓ మధుకర్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ అంతర్జాతీయ క్రీడాకారుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఫిస్ట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రఘు చరణ్, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రభు కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుకర్ నాయక్ వాలీబాల్, క్రికెట్, రెస్లింగ్, ఫుట్ బాల్ క్రీడకారులను కలిసి కాసేపు వాలిబాల్‌ను ఆడారు. అనంతరం సీఈఓ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో ఎక్కడా లేని విధంగా బోయిన్‌పల్లి కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహణలో జంపన్న ప్రతాప్ సహకారంతో క్రీడలు నిర్వహిస్తుండటం అభినందనీయం అన్నారు. ఈ క్రీడా బోయిన్‌పల్లి మైదానం కోసం మంజూరైన రూ. 40 లక్షల నిధుల గురించి గాని నిలిచిపోయిన అభివృద్ధి పనుల విషయాలు తన దృష్టి కి రాలేదని ఈ విషయం పైన ప్రత్యేక శ్రద్ధ చూపి వెంటనే పనులు ప్రారంభించడానికి కృషి చేయడమే కాకుండా క్రీడల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ప్రభు కుమార్, మర్రి లక్ష్మణ్ రెడ్డి జంపన్న ప్రతాప్ లు సీఈఓకు కతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో సమ్మర్ ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్టు జంపన్న ప్రతాప్ ప్రకటించారు. అనంతరం క్రీడాకారులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త రాఘవ రెడ్డి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మోహన్ కుమార్, నాగేశ్వర్ రావ్, ప్రసాద్ రావు, దుర్గయ్యలతోపాటు స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, సత్యానారాయణ, జయరాజ్, మునిరాజ్, స్టాన్లీ, రవి, కోచ్‌లు సుధీర్, సాయిబాబా యాదవ్, దాస్ తదితరులు పాల్గొన్నారు

కాలనీ వాసులతో ఎమ్మెల్యే సమావేశం



నవతెలంగాణ-మల్కాజిగిరి

బండ చెరువు చుట్టు పక్కన్న ఉన్న పది కాలనీ అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆదివారం ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలనీ వాసులు దోమల సమస్యతో తీవ్ర ఇబ్బంది అవుతుందని, గుర్రపు డెక్క తొలగించాలని, బండ చెరువు డిసిల్టింగ్ చేయాలని, చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే .. సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, సోమవారం సంబంధిత అధికారులతో బండ చెరువు పరిశీలిస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్,మీనా ఉపేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,అధికార ప్రతినిధి సతీష్ కుమార్,మల్కాజ్ గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, మీడియా కన్వీనర్ గుండా నిరంజన్, ఉపేందర్ రెడ్డి, సంతోష్ రాందాస్, సూరి, భాగ్యనంద్ రావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

18న నిరుద్యోగ గోస అఖిలపక్ష పార్టీల భరోసా

- సీపీఐ(ఎం) జవహర్‌నగర్ కార్యదర్శి శివన్నారాయణ



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఈనెల 18న నిర్వహించనున్న నిరుద్యోగ గోస అఖిలపక్ష పార్టీల భరోసా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జవహర్ నగర్ శాఖ కార్యదర్శి శివన్నారాయణ పిలుపునిచ్చారు. జన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు భద్రగమ ఆంజనేయులు ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం జవహర్ నగర్ లోని దళిత సంక్షేమ భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఐ(ఎం), న్యూ డెమోక్రసీ ఐఎఫ్టియు మిగతా ప్రజా సంఘాలు సామాజిక కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు హాజరై మాట్లా డారు. కార్యక్రమం విజయవంతం కోసం పెద్ద ఎత్తున నిరుద్యోగులను తరలిస్తామని తెలిపారు. ఐఎఫ్‌టీయూ శివ బాబు, రవీందర్, షేక్ షా వలి, బీఎస్పీ వెంకటాచారి, కృష్ణ, సీపీఐ(ఎం) శివన్నారాయణ, ప్రజా రచయిత ఎస్.కె మీరా, వికలాంగుల వ్యవస్థాపక అధ్యక్షులు బాలు, తెలంగాణ జన సమితి యువజన విభాగం మేడ్చల్ అధ్యక్షులు రాజు ముదిరాజ్, జవహర్ నగర్ అధ్యక్షులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కీసర ఎంపీడీఓ మృతి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

గుండెపోటుతో కీసర ఎంపీడీఓ రమాదేవి ఆదివారం మతి చెందారు. కీసర ఎంపీడీఓగా గత సంవత్సరం నవంబర్ 9న బాధ్యతలు తీసుకున్న రమాదేవి మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల నుంచి మన్ననలు పొందుతూ బాధ్యతలు నిర్వహించారు. ఎంపీడీఓ అకాల మరణంతో పలువురు విచారం వ్యక్తం చేశారు.

రెడ్ బకెట్ బిర్యాని సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి దుబాయ్ గేట్ వద్ద చాడా రవీందర్ రెడ్డి, చాడా వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటైన రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్‌ను ఆదివారం మంత్రి మల్లారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యతతో కూడిన బిర్యానీని అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం నిర్వాహకులు వెంకటరెడ్డి మంత్రిని ఘనంగా సన్మానించారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. దుబాయ్ గేట్ వద్ద ఏర్పాటైన ఈ సెంటర్ రెండోదని చెప్పారు. మొదటి సెంటర్ తిరుమలగిరిలో ఉందన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తుండడం వల్ల బోయిన్‌పల్లిలో ఈ రెండో సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. రెడ్ బకెట్ బిర్యానీ క్వాంటిటీ కూడా అధికంగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో నాగారం కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట రెడ్డి, అరుణ్ యాదవ్, అశోక్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

చార్లీ చాప్లిన్, కందుకూరి వీరేశలింగం జయంతి వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో విశ్వ నటుడు చార్లీ చాప్లిన్, ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతుల సందర్భంగా వారికి నివాళి కార్యక్రమం జరిగింది. ముందుగా ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు ప్రసాద్ బాబు, ఈసీఐఎల్ రిటైర్డ్ ఏజీఎం వెంకటసుబ్బయ్యలు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. సామాజిక ఉద్యమ నాయకులు కోమటి రవి మాట్లాడుతూ.. చార్లీ చాప్లిన్ గొప్ప మానవతావాది కడు పేదరికం అనుభ వించి విశ్వ నటుడిగా అభివృద్ధి చెందాడన్నారు. అంతేకా కుండా పెట్టుబడిదారుల దుర్మార్గాలను అతి చాకచక్యంగా హాస్యాన్ని జోడించి అద్భుతంగా మూకీ సినిమాలు తీసి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చారని అన్నారు. కందుకూరి వీరేశలింగం 200 సంవత్సరాల ముందే మూఢనమ్మకాలకు వ్యతిరేకంగానూ మత దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. వెంకటసుబ్బయ్య, ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడారు. జీ శ్రీనివాస్, బసవపున్నయ్య, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు

- సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వినోద్ మరాడి



నవతెలంగాణ-సిటీబ్యూరో

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళులు అని సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వినోద్ మరాడి తెలిపారు. బార్ అసోసియేషన్ నేతృత్వంలో సిటీ సివిల్ కోర్టులో అంబేద్కర్ 132వ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా, వృత్తి పరంగా న్యాయవాదుల జీవనో పాధికి బాసటగా నిలిచారని కొనియాడారు. భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. దేశ సమగ్రతకు సమసమాజ స్థాపనకు ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సమాజ సమానత్వం, సమాన హక్కుల కోసం ముందు చూపుతో రాజ్యాంగంలో పొందుపరి చారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి రఘు, కార్యవర్గ సభ్యులు, సిటీ సివిల్ కోర్టు స్పెషల్ జీ. పి. తిరుమల రావు, అసిస్టెంట్ జీపీ ఇందిరా, అడ్వకేట్స్ వెల్ఫేర్ కన్వీనర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





కుషాయిగూడలో అగ్ని ప్రమాద స్థలాన్ని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సందర్శించారు. అక్కడే ఉన్న మంత్రి మల్లారెడ్డిని, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిలను బాధిత కుటుంబాలకు వెంటనే ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు.

నవతెలంగాణ-కాప్రా

పేదల్లో జీవితాంతం ఆనందం నింపిన జీవో 58

- కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జీవో 58 పేదల్లో జీవితాంతం ఆనందం నింపిందని కార్పొరేటర్ శారదామనో ధర్ రెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేషన్ లోని తహసీల్దార్ మీటింగ్ హాల్ వద్ద 9వ డివజన్ లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆక్రమిత భూముల్లో గుడిసెలు, ఇండ్లు నిర్మించుకుని ఎలాంటి ఆధారం లేకుండా దశాబ్దాలుగా నివసిస్తున్న పేదలకు బీఆర్ఎస్ ప్రభు త్వం పట్టాలు అందజేసి భరోసా కల్పించిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని... తెలంగాణ పథకాలు ఇతర రాష్ట్రాలకు మోడల్‌గా నిలుస్తు న్నాయని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఓల్డ్ అల్వాల్‌లో రంజాన్ గిఫ్టల పంపిణీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఓల్డ్ ఆల్వాల్ లోని అంబేద్కర్ నగర్ కాలనీ మజీద్ ఏ మదీనాలో ఆదివారం కార్పొరేటర్లు రాజ్ జితేంద్రనాథ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి రంజాన్ గిఫ్ట్ లను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ రంజాన్‌కు ప్రాధాన్యమిస్తూ పేద ముస్లింలు ఈ పండగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రంజాన్ తోఫాను పంపిణీ చేయడం జరుగుతు న్నదన్నారు. రంజాన్ ను పేద ధనిక అనే తేడా లేకుండా సంతోషంగా జరుపుకో వాలని సూచిస్తూ ముస్లిం లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ ప్రెసిడెం ట్ ఎంఏ ఖయ్యూం, అంజిద్ ఖాన్, షౌకత్ అలీ బేగ్, చాంద్ ఖాన్, షేక్ సల్మాన్, ఎండీ అశ్వక్, ఎండీ ఇమ్రాన్, అహ్మద్ ఖాన్, ఆజాద్ ఖాన్, ఇబ్రహీం, అహ్మద్, అలీ నాయకులు ఢిల్లీ పరమేష్ శ్రీశైలం యాదవ్ , అతిక్ పాష, ఇసాక్ ఖాన్, వీవీ రా వు, వెంకటేష్ గౌడ్, శకుంతల నాయుడు సులోచన శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కరిస్తా

- తెలంగాణ ఖనిజ సంపద కార్పొరేషన్ చైర్మెన్ మన్నె ప్రశాంత్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలోని ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తెలంగాణ ఖనిజ సంపద కార్పొరేషన్ చైర్మెన్ మన్నెకశాంక్ బోయిన్‌పల్లి చిన్నతో కట్టలో బస్తీ నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో 300 పైగా స్థానికులు పాల్గొన్నారు .క్రిశాంక్ స్థానికులతో మమేకమై వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ మేరకు స్థానికులు తమ స్వయం ఉపాధి కోసం రుణాలు , వద్ధ మహిళలు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, జీవో 58, 59 కింద వచ్చే భూమికి పట్టాలు కేటాయించాలని కోరారు. అనంతరం బస్తీ నిద్రలో పాల్గొన్న ఓ మహిళ కుటుంబానికి చెందిన వారి అల్లుడు వారం క్రితం హఠాత్తుగా మరణించాడన్న విషయం తెలిసిన వెంటనే వారికి క్రిశాంక్ తన సొంత నిధుల నుంచి రూ. 10,000 ఆర్థిక సాయంగా అందజేశారు. అక్కడే చెక్కు రాసి అందజేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ స్థానికులు తెలిపిన సమస్యలను. వీలైనంత తొందరలో సంబంధిత మంత్రులు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పీఅశోక్, యాదయ్యవరదా రాణి, రామారావు, మోని, రఘు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.



కుషాయిగూడలో జరిగిన అగ్ని ప్రమాదంలో మతి చెందిన కుటుంబానికి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్‌లు రూ. 20వేల ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ప్రమాదంలో గాయపడి శ్రీకర, ఎక్స్‌ఈఎస్ఐఏ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వారు పరామర్శించి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

నవతెలంగాణ-కాప్రా

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి
- సమిష్టిగా పనిచేద్దాం : ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

బీజేపీ చిల్లర రాజకీయాలు మానుకొని దేశ ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం వీఎస్ఆర్ గార్డెన్ లో బీఆర్ఎస్ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు పల్లా కిరణ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పల్లా రాజేశ్వర్ రెడ్డి, అతిథులుగా మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ తాడూరు శ్రీనివాస్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్‌లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బస్తీ అధ్యక్షులు, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు వివరించగా వాటి పరిష్కారం మార్గాలను అన్వేషించి తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తామని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి పట్టుకొమ్మలు లాంటి వాళ్ళ కార్యకర్తలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమవుతుందని గుర్తు చేశారు. సమిష్టిగా పనిచేద్దాం భావితరాలకు అద్భుతమైన పాలనను అందిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ చిల్లర రాజకీయం మానుకొని దేశ అభివద్ధికి పాటుపడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఫ్లై ఓవర్ ఆరు సంవత్సరాలు అవుతున్నా ఇంకా పూర్తి చేయని దుస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు. పేద ప్రజలకు సివిల్ సప్లై ద్వారా 90 లక్షల మందికి కిలో బియ్యం పంపిణీ చేస్తుంటే కేంద్రం కేవలం 54 లక్షల మందికి ఇచ్చి మొత్తం వారే ఇస్తున్నట్టు చెప్పుకుంటున్నారని అన్నారు. పేదలకు జీవో నెంబర్ 58, 59 ద్వారా రెగ్యులరైజేషన్ చేస్తూ స్థలం ఉన్న వారికి గహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షలు అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. బండి సంజయ్ కుమార్ తెలంగాణ ప్రభుత్వం పై విషం కక్కుతూ 90 వేల ఉద్యోగ అవకాశాల కోసం నోటిఫికేషన్లను ఓర్వలేక పని కట్టుకొని పేపర్ లీకేజీలు చేస్తూ అడ్డంగా బుక్కై అటు ఉద్యోగులు ఇటు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని అన్నారు. చిల్లర రాజకీయాలు మానుకొని 9 ఏండ్ల కాలంలో తెలంగాణకు రాష్ట్ర అభివద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు తీసుకువచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరొక్కసారి ప్రజలు ఆశీర్వదించి అధికారం ఇచ్చి దీవించాలని కోరారు. బీఆర్ఎస్ మల్లాపూర్ డివిజన్ నాయకులు బోదాస్ లక్ష్మీనారాయణ, హమాలీ శ్రీను, రాపోల్ సతీష్, కుంటి కష్ణ, శివకుమార్, మారుతీ రావు, నాగారం బాబు, పి ఆర్ ప్రవీణ్, తూర్పాటి శ్రీనివాస్, కోటేశ్వరి, శోభ, సుశీల, దుర్గా మాధవి, అండాలు తదితరులు పాల్గొన్నారు.

మెహదీపట్నంలో జోయాలుక్కాస్ షోరూం ప్రారంభం

నవతెలంగాణ-మెహిదీపట్నం



ప్రఖ్యాత జ్యువెలర్ రీటైల్ బ్రాండ్ జోయాలుక్కాస్ మెహిదీపట్నంలో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ రిబ్బన్ కట్ చేసి ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెహ దీపట్నంలో షోరూంను ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. జాయ్ అలుక్కాస్ గ్రూప్ సీఎండీ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బంగారు ఆభరణాలు అభిమానించే వారికి తమ షోరూమ్‌లు ఒక వినూత్నమైన అనుభవాన్ని అంది స్తాయన్నారు. హైదరాబాద్‌లో తమకు భారీ సంఖ్యలో కస్టమర్స్ ఉండటం వల్ల ఈ నగరం తమకు ఎంతో ప్రత్యేకమై నదన్నారు. తమ ప్రతి షోరూం బంగారం, వజ్రాలు, ప్లాటినమ్, జెమ్ స్టోన్స్, వంటి వాటి నుండి తయారైన లక్షలాది డిజైన్స్‌ను ప్రదర్శిస్తుందని తెలిపారు.

బాధితులను ఆదుకుంటాం

నవతెలంగాణ-ఓయూ



కుషాయిగూడ టింబర్ డిపోలో వేకువ జామున జరిగిన అగ్ని ప్రమాదం ఘటనా స్థలాన్ని నగర డిప్యూటీ మేయర్ మోత శ్రీలత మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ ఘటనలో పక్క బిల్డింగ్‌లో నివసిస్తున్న కుటుంబం దట్టమైన పొగ వల్ల శ్వాస ఆడక నిద్రలోనే చనిపోయినట్టు తెలిపారు. ఘటనా స్థలాన్ని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి తనిఖీ చేశారు. నష్టపోయిన కుటుంబాలను తప్పకుండా ఆదుకుంటాం అని డిప్యూటీ మేయర్ హామీనిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక డిప్యూటీ కమిషనర్ శంకర్, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

గోషామహల్‌లో గులాబీ జెండా ఎగరేస్తాం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గోషామహల్ నియోజకవర్గంలో రాజాసింగ్‌ను ఓడించి బీఆర్ఎస్ అజెండా ఎగరేస్తామని రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గన్ ఫౌండ్రీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో బొగ్గులకుంట లోని రూబీ ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తలసాని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్‌తో కలిసి హాజరై మాట్లాడారు. దేశాన్ని అదానీ, అంబానీకి తాకట్టు పెట్టిన ప్రధాని మోడీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో, దేశంలోనే పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయాలంటే అది సీఎం కేసీఆర్‌కే సాధ్యమవుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకే సాగర్ తీరాన 125 అడుగుల మహా విగ్రహాన్ని నిర్మించారనీ, దీన్ని కూడా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం సిగ్గు చేటన్నారు. వ్యాపార సముదాయంగా పేరుగాంచిన గోషామహల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రస్తుత ఎమ్మెల్యే రాజాసింగ్, బీజేపీ కార్పొరేటర్లు మతం పేరుతో రాజకీయాలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎలాంటి గ్రూపు రాజకీయాలు చేయకుండా.. గోషామహల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థిని సమిష్టిగా గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. గోషామహల్ ఇన్చార్జి నందకిషోర్ వ్యాస్, స్థానిక మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా, ఉద్యమకారుడు ఆర్‌వీ మహేందర్ కుమార్, ప్రేమ్ సింగ్ రాథోడ్, సంతోష్ గుప్తా, శీలం సరస్వతి, గడ్డం శ్రీనివాస్ యాదవ్, జగదీష్ గుప్తా, నాగరాజ్ గుప్తా, రబ్బాన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ ఉద్యోగుల హక్కు

- సామాజిక భద్రత ప్రభుత్వాల బాధ్యత
- బీఎస్‌పీసీఎస్ ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ
- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సీపీఎస్ రద్దుచేసి పాత ఫిన్షన్‌ను పునరుద్ధరించాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ అన్నారు. ఆదివారం టీఎస్‌సిపిఎస్ఈయూ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు నరేందర్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా సీపీఎస్‌ని రద్దు చేస్తూ పాత పెన్షన్‌ని పునరుద్ధరణ చేయాలని పెన్షన్ కాన్స్టిట్యూషన్ మార్చ్ ర్యాలీని ఎల్బీ స్టేడియం నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 309 ప్రకారం పెన్షన్ ఉద్యోగుల సామాజిక హక్కు అన్నారు. సామజిక బాధ్యత విస్మరించిన ప్రభుత్వాలు పెట్టుబడిదారీ పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నావని తెలిపారు. సీపీఎస్‌ని అమలు చేయడం అంటే ఉద్యోగుల భవిష్యత్‌ని మార్కెట్ దళారుల వద్ద తాకట్టు పెట్టడమే అని చెప్పారు. ఒకే స్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులకు రెండు రకాల పెన్షన్‌లు అమలు చేయడం అంటే అది ఆర్టికల్ 14కు విరుద్ధం అన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆదేశ సూత్రలకు విరుద్ధం అనీ, నాటి ప్రభుత్వలు తెచ్చిన పీఎఫ్‌ఆర్‌డీఏ చట్టంను రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు జరిపేలా ప్రభత్వాల మనస్సు మార్చి ఉద్యోగుల ఆకాంక్షను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు తమ సామాజిక బాధ్యతని గుర్తెరిగి ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించాలని విన్నపం చేస్తూ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహంకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రావు, అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతినాయక్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర సహధ్యక్షులు కోటకొండ పవన్, షఫీ, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్, అరవింద్, సుధాకర్, మహేందర్ మహమూద్, కవిత, ప్రసన్న, వసుంధర, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మోడీ దుష్పరిపాలనకు ప్రతి పౌరుడూ భారీ మూల్యం చెల్లించాల్సిన దుస్థితి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నరసింహ



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రధాని మోడీ దుష్పరిపాలనకు ప్రతి పౌరుడూ భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో పేదల పేదరికం ఎగతాళి చేయబడుతుందన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, అవినీతి వంటి ప్రాథమిక సమస్యలను బీజేపీ ప్రభుత్వం పక్కన పెట్టి కేవలం కార్పొరేట్ల కోసమే పాలన కొనసాగిస్తుందన్నారు. ధనికుల ఆదాయం రోజురోజుకూ కోట్ల లాభాలతో పెరుగుతోందనీ, కోట్లాది మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ నిరంకుశ ప్రజా వ్యతరేక విధానాలను 'బీజేపీ హటావ్-దేశ్ బచావ్' నినాదంతో ప్రజలకు తెలిపేందుకు ఇంటింటికీ సీపీఐ జూబ్లీ హిల్స్,జర్నలిస్ట్స్ కాలనీ, బంజారాహిల్స్‌లోని గురు బ్రహ్మనగర్ తదితర ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. మోడీ ప్రభుత్వం ఉద్యోగాలు, విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతోపాటు అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే దేశ వ్యతిరేకులుగా ముద్రలు వేసి అణిచివేస్తున్నారన్నారు. మోడీ కార్పొరేట్, మతతత్వ, ఫాసిస్ట్ విధానాలు, లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమాధికారం, సామాజిక న్యాయం, సమాఖ్యవాదం, భారత ప్రజాస్వామ్యానికి నాలుగు ముఖ్యమైన స్తంభాలను ప్రమాదంలోకి పడవేశాయన్నారు. హైదరాబాద్ నగరంలో 1432 మురికివాడలు ఉన్నాయనీ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అభివృద్ధికి ఆమడ దూరంలో మగ్గుతున్నాయన్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో రెవిన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు విఫలమయ్యారన్నారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న ఈ మురికివాడల్లో వేలాదిమంది పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారనీ, 58,59 జీఓలను అనుసరించి గుడిసెలు క్రమబద్ధీకరించి పక్కా ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, గురుబ్రహ్మ నగర్ శాఖ కార్యదర్శి కావలి నరసింహ, నేతలు భీమేష్, బాలరాజు, తిరుపతి సాయి, రాజు, శీను, చంద్రశేఖర ఆజాద్, రాముడు, లింగస్వామి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తాం

- ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నామనీ, అందులో భాగంగానే ఆదివారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎస్ఆర్‌డీపీ కింద చేపడుతున్న పనులకు నిధులు విడుదల చేసి మురుగు, వాహన చోదకుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించి నిధుల విడుదలకు హామీనిచ్చారని తెలిపారు.

ముక్కెర రవీందర్‌కు దళిత రత్న అవార్డు

నవతెలంగాణ-అడిక్‌మెట్



ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్‌కు చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముక్కెర రవీందర్‌కు అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని దళిత రత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అని తెలిపారు. తనకు అవార్డు రావడానికి సహకరించిన మెడి పాపయ్య, బంగారు శ్రీనుకు ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.



జాంబాగ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.జగన్నాథం దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, పి.మహేష్. అరవింద్, నిరంజన్, శివ, ఎంకే.నరేందర్, రాజు పాల్గొన్నారు. నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

'అందరికీ న్యాయం చేస్తాం'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తమ ఇన్వెస్టర్లకు ఎలాంటి అన్యాయం జరగదనీ, త్వరలోనే అందరికీ న్యాయం చేస్తామని హీరా గ్రూప్స్ సీఈఓ డాక్టర్ నౌహెరా షేక్ తెలిపారు. ఆదివారం నగరంలోని హీరా గ్రూప్స్ కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుప్రీంకోర్టు న్యాయవాది వరప్రసాద్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ.. కొంత మంది దురుద్దేశ పూర్వకంగా తమ సంస్థపై సోషల్ మీడియాలో ఆరోపణలు చేస్తున్నారన్నారు. 20 ఏండ్లుగా ఎంతో నమ్మకంగా తాము వ్యాపారం చేస్తున్నామనీ, 2018లో తాను మహిళల కోసం మహిళా ఎంపవర్మెంట్ పార్టీని స్థాపించిన తర్వాతే తనపై అక్రమ కేసులు నమోదు అయ్యాయని వివరించారు. నాలుగేండ్లుగా సుప్రీంకోర్టులో తాము న్యాయ పోరాటం చేస్తున్నామనీ, ఈ సందర్భంగా ఈడీ అటాచ్ చేసిన ఆస్తులను డీ అటాచ్ చేస్తున్నట్టు సుప్రీంకోర్టు ఆర్డర్స్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. త్వరలోనే ఇన్వేస్టార్స్ అందరికీ న్యాయం చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

సృష్టి ఆర్ట్ గ్యాలరీ 21 వసంతాలు పూర్తి



నవతెలంగాణ-అంబర్‌పేట

దేశంలోని అత్యంత ప్రముఖమైన సమకాలీన ఆర్ట్ గ్యాలరీలో ఒకటైన హైదరాబాద్ సృష్టి ఆర్ట్ గ్యాలరీ ఈ ఏడాది విజయవంతంగా 21 ఏండ్లు పూర్తి చేసుకుంది. 21వ వార్షికోత్సవం సందర్భంగా స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో చిప్పా సుధాకర్‌తో "చేజింగ్ టెర్రైన్స్" అనే అద్భుతమైన సోలో ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించింది. ప్రపంచ ఆర్ట్ దినోత్సవం సందర్భంగా కళ అపరిమితమైన అవకాశాలను ఆవిష్కరించడానికి ఈ కార్యక్రమం సరైన సందర్భం. సృష్టి ఆర్ట్ గ్యాలరీ స్థాపకుడు (దివంగత) రెమాని నంబియార్ కుమార్తె లక్ష్మి నంబియార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, డా. కె. లక్ష్మీ, గౌరవ అతిథిగా లైఫ్‌స్పాన్ ప్రయివేటు లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా.నరేంద్ర పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో ఉన్న ఆర్ట్‌వర్క్‌లు అద్భుతమైనవి. క్లిష్టమైనవని అనీ, అవి అందరినీ విస్మయానికి గురి చేస్తాయని అతిథులు ఆనందం వ్యక్తం చేశారు.



బంజారా భాషా సాహిత్యాలను పరిరక్షించాలి

నవతెలంగాణ-ఓయూ



బంజారా సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం సెమినార్ హాల్‌లో బంజారా భాషాసాహిత్యాలు, పరిరక్షణ మార్గాలు అనే అంశంపై కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ ప్రొ.సీతారాం నాయక్ హాజరై మాట్లాడారు. ఒకే భాష, ఒకే వేషధారణ, ఒకే సాంస్కృతి కలిగి యావత్ భారతదేశం అంతా నివసిస్తున్న ఏకైక గిరిజన సామాజికవర్గం బంజారా సమాజం అన్నారు. వీరి భాష సంస్కృతి సాహిత్యాలను సంరక్షించడానికి, బంజారా భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడానికి దేశ స్థాయిలో బంజారా సాహితీవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథులుగా పొలిటికల్ సైన్స్ విభాగాధ్యక్షులు ప్రొ.ఆర్.చంద్రు నాయక్, తెలంగాణ బంజారా సాహిత్య అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ ధనుంజయ నాయక్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ప్రొ. సూర్య ధనుంజయ, ఇంగ్లీష్ విభాగం ప్రొ.విజయ, బీఎస్పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వెంకటేశ చౌహాన్, బంజారా కవి కృష్ణ చవాన్ మాట్లాడారు. బంజారా రచయితలందరూ ఏకతాటిపైకి వచ్చి బంజారా సాహిత్యాన్ని సజించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం బంజారా సాహిత్య అకాడమి ఏర్పాటు చేయాలనీ, బంజారా పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయాలనీ, బంజారా భాషా దినంను గుర్తించి పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకులు డాక్టర్ రాజారాం నాయక్, యువ రచయిత రమేష్ కార్తీక్ నాయక్, డాక్టర్ రవితేజ, డాక్టర్ ప్రతాప్, ఈశ్వర్ లాల్ పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుకలు పంపిణీ



నవతెలంగాణ-అంబర్‌పేట

రంజాన్ పండుగను పురస్కరించుకుని మైనార్టీలకు రంజాన్ కానుకలను పంపిణీ చేసిన అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డిజైనర్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, నాయకులు లవంగు ఆంజనేయులు, యాసీన్, మహేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అడిక్‌మెట్ : రంజాన్ పండుగ సందర్భంగా గాంధీనగర్ డివిజన్ సబర్మతి నగర్ బస్తీ ముస్లిం సోదరులకు మజీద్-ఈ-సుభాని వారి ఆధ్వర్యంలో రంజాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజరై కానుకలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు రత్న సాయి చంద్, రాజు, యాదగిరి గౌడ్, మహమూద్, ఎం.ఉమేష్, నర్సింహ, సాయి కుమార్, రహమత్ అలి, లక్ష్మణ్ యాదవ్, సత్యం, ఆనంద్ రావు, సురేష్, రవీందర్, ప్రశాంత్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన 'అంసా' విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ

ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మైనారిటీ సంక్షేమం, సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి మీడియాతో మాట్లాడుతూ "బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ కేవలం దళితులకు మాత్రమే నాయకుడు కాదు సకల జనుల హితం కోరిన దార్శనికుడు, స్ఫూర్తి ప్రదాత, ఆయన రాజ్యాంగంలో ముందు చూపుతో పొందపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ ఏర్పాటు జరిగినందున కృతజ్ఞతగా 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు. సీఎం కేసీఆర్ ఆలోచన, దృఢ సంకల్పంతో ఆయన మార్గదర్శత్వంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేయడం కోసం మొక్కవోని దీక్ష, అలుపెరగకుండా పని చేసి దిగ్విజయంగా పూర్తి చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అభినందనలు తెలియజేస్తున్నాం. డా.బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో దళితులు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థిక స్వేచ్ఛ సాధించి ఆత్మ గౌరవంతో జీవించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు యూనిట్లను పెంచి ప్రతి ఒక్క దళిత కుటుంబానికి ఇవ్వాలి" అని కోరారు. కార్యక్రమంలో అంసా రాష్ట్ర నాయకులు దుగ్గి సురేష్, మంచాల శంకర్, రాహుల్ మద్దూరి, నామ సైదులు, గోలి ప్రవీణ్, మాల యువసేన నాయకులు దుబ్బాక నవీన్, చేతన్, ఆదర్శ్ మౌర్య పాల్గొన్నారు.

ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేసేందుకు కేంద్ర సంస్థల దుర్వినియోగం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



దేశంలోని ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేసేందుకు సీబీఐ, ఈడీ లాంటి కేంద్ర సంస్థలను ప్రధాని మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందనీ, దేశవ్యాప్తంగా ఆదరణ పొందుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ముందుగా లక్ష్యంగా చేసుకుని బూటకపు కేసులు బనాయించి, ఇరికించే కుట్రలు పన్నుతోందని ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. ప్రతిపక్షాలపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం వేధింపులు, తప్పుడు కేసులను ప్రజలు గమనిస్తున్నారనీ, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఘోరంగా ఓడించి గోరి కడుతారన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సీబీఐ విచారణకు సమన్లు జారీ చేయడం, గంటల తరబడి విచారణ చేపట్టడం, వేధింపులను నిరసిస్తూ ఆమ్ ఆద్మీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు డాక్టర్ దిడ్డి సుధాకర్ తో పాటు ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఎస్.ఆర్.కె.అన్సారీ, భూక్య శోభన్ బాబు నాయకత్వం వహించారు. మోడీ హటావ్ దేశ్ బచావ్, బూటకపు కేసులు నశించాలి, మోడీ డౌన్ డౌన్ అంటూ ఆప్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ బీజేపీయేతర పార్టీల్లో చీలికలు సృష్టించడం, కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేయడం ద్వారా రాష్ట్రాల్లో వారి ప్రభుత్వాలను పడగొట్టడం ప్రధాని మోడీకి 'వర్కింగ్ స్టైల్' గా మారిందనీ, ఇది దేశానికి ప్రమాదకరమన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌కు మద్యం పాలసీ కుంభకోణం కేసు సంబంధమేలేదనీ, కేవలం బీజేపీ ప్రభుత్వ తప్పిదాలపై ప్రశ్నిస్తే సీబీఐ, ఈడీలను ఉపయోగించి గొంతు నొక్కుతున్నారన్నారు. ప్రతిపక్ష నేతలపై కేంద్ర సంస్థల కఠోరమైన దుర్వినియోగం ప్రజాస్వామ్యం నుండి నిరంకుశ పాలనకు మారినట్టు సూచిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదనీ, ఎన్ని బూటకపు కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటూనే ఉంటామనీ, మోడీ నిరంకుశత్వాన్ని అంతం చేయడానికి బలమైన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు మజీద్, అబ్దుల్ ముక్తధీర్, మాలె మధు, రణధీర్ సింగ్, జనార్దన్ రెడ్డి, డా.సోలమన్ రాజ్, ఆఫ్జల్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

చీర్యాలలో డిప్యూటీ మేయర్ దంపతుల పూజలు



నవతెలంగాణ-ఓయూ

చీర్యాల శ్రీ లక్ష్మీ నసింహ్మ స్వామి దేవస్థానం పంచదశ 15వ వార్షిక బ్రహ్మోత్సవాలకు నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మి నసింహ స్వామివారిని దర్శించుకోగా వేద పండితులు డిప్యూటీ మేయర్ దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యాదాద్రి తర్వాత మరో యాదాద్రిగా చీర్యాల విలసిల్లుతోందన్నారు. తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాలకు చెందిన ప్రజలు కూడా ఇక్కడికి వస్తుండటం ఆలయ ప్రాశస్త్యాన్ని తెలియజేస్తోందన్నారు. భక్తుల కోసం చలువ పందిళ్లు, తాగు నీటి సౌకర్యం, తదితర ఏర్పాట్లు చేసినందుకు ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులను డిప్యూటీ మేయర్ అభినందించారు. తదనంతరం డిప్యూటీ మేయర్ దంపతులను కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి, ఎల్‌డీపీ కీసర మండల ప్రెసిడెంట్ ఇందిరా లక్ష్మి నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-హైదరాబాద్



అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జై భీమ్ జై భీమ్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అభివద్ధి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎస్ పప్పు అన్నారు. సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆగాపురలోని ఉస్మాన్ పుర, చాదర్ఘాట్‌లో కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్థానిక కమిటీ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.మహేష్, వెంకటేష్, ఉపాధ్యక్షులు శ్రీధర్, శివ రాకేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మార్వాడి సమాజ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరంతమ తమ పార్టీ పోరాడుతుందన్నారు. ప్రజా ఏక్తా పార్టీకి మార్వాడి ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తూ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని వారికి హామీనిచ్చారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పార్టీలో చేరికలు ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా బోనాల శ్రీనివాస్‌ను విష్ణు సింగ్ రాజ్ పురోహిత్ బృందం సన్మానించింది. ఈ కార్యక్రమంలో నికేశ్ రాజ్‌పురోహిత్ బంధోల, మంగళ్ సింగ్ రాజ్‌పు రోహిత్, విష్ణు సింగ్ రాజ్‌పురోహిత్, జలం సింగ్ రాజ్‌పురోహిత్, ప్రకాష్ సింగ్, సురేష్ సింగ్, రాజ్‌పురోహిత్, విక్రమ్ సింగ్ రాజ్‌పురోహిత్. జితూ సింగ్ రాజ్‌పురోహిత్, మదన్ సింగ్ రాజ్‌పురోహిత్, జబర్ సింగ్ రాజ్‌పురోహిత్, నరపత్ సింగ్ ఠాకూర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ గొప్ప మానవతా వాది



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ జూలూరి రఘు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మానవతా వాది అన్నారు. భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడిని చెప్పారు. అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఉండాలన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్ పర్సన్ యాదయ్య గౌడ్, రామ్ ప్రసాద్, జె.టి.విద్యాసాగర్, నవభారత క్లబ్ అధ్యక్షుడు సి.హెచ్.గోపాలకృష్ణ, లయన్ బి.వినయ్, లయన్ డా.హిప్నో పద్మా కమలాకర్, లయన్ పి.స్వరూపారాణి, లయన్ జి.కృష్ణవేణి, హర్ష, గీత, వాణి, సుజాత పాల్గొన్నారు.



సోమాజిగూడ డివిజన్ శాంతి శిఖర అపార్ట్మెంట్‌లో జాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, ప్రెసిడెంట్ కొండ బిక్షపతి, వైస్ ప్రెసిడెంట్ వాల్దారి శ్రీకాంత్, సెక్రెటరీ నిష, జాయింట్ సెక్రెటరీ దీప బుచ్చి రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్యాక్స్ హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న గౌలిగూడ ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్. ఆదివారం అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా హాస్పిటల్‌లో అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహించి వివిధ సూచనలు ఇచ్చారు. నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం

- మళ్లీ అధికారంలోకి రావడానికి కృషి చేద్దాం
- రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం
- ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సప్తపది గార్డెన్స్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిజాంపేట్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్‌కు కార్యకర్తలే బలం అన్నారు. రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడానికి కేసీఆర్ ఒక విజన్‌తో పని చేస్తున్నారని చెప్పారు. ప్రజల్లో బీఆర్ఎస్‌కి ఉన్న ఆదరణను జీర్ణించుకోలేని స్థితిలో ప్రతిపక్షాలు ఉన్నాయన్నారు. మన రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇతర రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడిన నాటి నుంచి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామనీ, భవిష్యత్తు కాలంలో పార్టీ మరింత బలపడి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో మూడోసారి కూడా బీర్ఎస్‌ను అధికారంలోకి రావడానికి మన మందరం కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు భవిష్యత్ కార్యాచరణకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సమావేశంలో ఎన్ఎంసీబీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ఎన్ఎంసీ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడుతాం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులను పూర్తి చేసి నియోజకవరాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడుతామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సాయి ప్రశాంత్ నగర్, శ్రీనివాస కాలనీ, నాగార్జున హెూమ్స్, నందమూరి నగర్ లలో రూ 88 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో, మంత్రి కేటీఆర్ దిశానిర్దేశంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపడుతున్నట్టు చెప్పారు. బీఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీల్లో అభివృధి పనులు పక్కగా పూర్తి చేస్తామన్నారు. మౌలికవసతులు కల్పనకు పెద్దపీట వేస్తామనీ, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఎల్లప్పుడూ డివిజన్ అందుబాటులో ఉంటూ సమ్యస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ గోవర్ధన్, ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, డివిజన్ గౌరవ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పోతుల రాజేందర్, సీనియర్ నాయకులు అష్రఫ్, నక్క శ్రీను, నవీన్, సుబ్బారావు, వెంకట రత్న కుమార్, రామ రాజు, కుమార స్వామి, హరి ప్రసాద్, ఖదీర్, చందు నాయక్, సిందం శ్రీకాంత్, రాజు సాగర్, మహిళ నాయకురాలు ప్రమీల, విమల, స్వప్న, రేణుక, ఎలెంద్ర, జ్యోతి, జుబేద బేగం, బిజన్ బీ, లక్ష్మి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను తరలిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు



నవతెలంగాణ-బాలానగర్

నిషేధిత డ్రగ్స్‌తో సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను బాలానగర్ ఎస్ఓటీ సబ్ ఇన్‌స్పెక్టర్ సి.శరత్ కుమార్ ద్వారా విశ్వసనీయ సమాచారం అందడంతో విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేసాడు. వారి అనుమతితో తన బృందం, క్లూస్ టీమ్ సభ్యులతో కలిసి నర్సాపూర్ ఎక్స్ రోడ్, బాలానగర్‌కు వెళ్లి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వల్లపోగు క్రాంతి కుమార్, మహబూబ్‌నగర్ జిల్లా కొండాపురం గ్రామానికి చెందిన వేలుపూరి దుర్గా ప్రసాద్, యూసుఫ్‌గూడ బస్తీలో నివాసం ఉంటూ ఆఫీస్ భాయిగా పని చేస్తున్నాడు. శనివారం అనుమానాస్పదంగా తిరుగుతుండగా కొందరు వ్యక్తుల సమాచారం మేరకు ఎస్ఓటీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారివద్ద 12 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మిథిలిన్ డయోక్సీ మెథాంఫెటమైన్ ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించడం కోసం అవసరమైన వారికి విక్రయించేందుకు కర్ణాటకలోని బెంగళూరు నుండి వారు కొనుగోలు చేశారని తెలిపారు. ఎస్ఐ సి.శరత్ కుమార్ వారివద్ద నుంచి 2 స్మార్ట్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. సీఐ కె. భాస్కర్ నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లు అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

రంజాన్ మాసంను పురస్కరించుకుని ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాక్లను నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి బంజారా హిల్స్ డివిజన్‌లోని శ్రీరామ్ నగర్, బోలానగర్, ఖాజానగర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలకు ప్రభుత్వం తరుపున రంజాన్ తోఫాలను ప్రతి ఏడాదీ అందజేస్తున్నమని తెలిపారు. ముస్లింలకు షాదీ ముబారక్ లాంటి పథకాలను అందిస్తున్నామన్నారు.



యాదవులు రాజ్యాధికారం వైపు అడుగులేయాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

యాదవులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలనీ, ప్రజా పార్టీని యాదవులు సొంతం చేసుకోవాలనీ, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా పార్టీ ఆధ్వర్యంలో యాదవులకు 30 అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తామని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని వైష్ణవి ప్యాలెస్‌లో యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దశ-దిశ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యాదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీలను కలుపుకుని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలన్నారు. అజయ్ కుమార్ యాదవ్ యాదవ సమాజానికి, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చేసిన సేవలను మాజీ మంత్రి కృష్ణ యాదవ్ కొనియాడారు. యాదవ సేవా సంఘం సభ్యులు దశ- దిశ కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ క్రమంలో ప్రజా పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు అంజి యాదవ్, ప్రశాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీలో ఒరాఫో జ్యువెలరీ షోరూం ప్రారంభం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీలోని ఫోరం మాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒరాఫో జ్యువెలరీ షోరూంను ఆదివారం బలగం చిత్రం ప్రముఖ జంట ప్రియ దర్శిణి, కుమారి కావ్య, కళ్యాణ్ రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓరాఫో అక్షయ తృతీయ సందర్భంగా అన్ని వర్గాల వారి కోసం ప్రత్యేకంగా రూపొందించిన వినూత్న శ్రేణి ఆభరణాలను ప్రదర్శిస్తుందన్నారు. ప్రతి కొనుగోలుపైన బంగారు, వెండి నాణాలను అందిస్తుందన్నారు. ఎంపిక చేసిన అభరణాలపై 20 శాతం తగ్గింపు అందిస్తుందన్నారు. ఒరాఫో జ్యువెలరి షోరూం డైరెక్టర్ కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఇది నాలుగో షోరూం అన్నారు. సోమాజీగూడ సర్కిల్, సుచిత్ర క్రాస్ రోడ్స్, ఎఎస్.రావునగర్లలో మా షోరూంలు ఖాతాదారులకు స్వచ్ఛమైన అభరణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులకు చేరువగా ఉండాలనే సంకల్పంతోనే కేపీహెచ్బీ ప్రాంతంలో తమ 4వ షోరూంను ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి పరిచే విధంగా విభిన్నమైన వెండి అభరణాలను, వెండి ఉత్పత్తులను ఒరాఫో జ్యువెలరి అందించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఖాతాదారులందరూ ఈ సువర్ణ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.

భగత్‌సింగ్‌నగర్ నూతన అడ్‌హక్ కమిటీ నియామకం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం కాలపరిమితి ముగిసిన సందర్భంగా స్థానిక కాలనీ నివాసుల ఆదివారం సాయంత్రం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. త్వరలోనే నూతన కమిటీని త్వరలోనే ప్రకటిస్తామని కాలనీ పెద్దలు తీర్మానించారు. ఈ సందర్భంగా నూతన అడ్‌హక్ కమిటీని ప్రకటించారు. కమిటీ సభ్యులుగా అప్పన్న గారి భూపాల్ రావు పంతులు, ఎన్.దేవయ్య జి.సుభాష్, పి.వెంకట్ రెడ్డి, ఎ.రవీందర్, పి.నరసింహ, ఎస్.పుండరీకం, ఎ.వెంకటేశం, ఈ.శ్రీనివాస్ రెడ్డిలను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ సత్యం, ఎ.రవీందర్ రెడ్డి, గడ్డం రామ్, వరదరాజ్, సామ్రాట్, మల్లేష్, ప్రభాకర్ యాదవ్, శ్రీనాథ్ రావు, బిసు వెంకటేశం గౌడ్, రాజిరెడ్డి, ప్రతాపరెడ్డి, రత్నం, శివ, నరసింహ, కృష్ణారెడ్డి, నరేష్, రాఘవేంద్ర స్వామి, మణికంఠ, సుమిత్ర, శివకుమారి, లక్ష్మమ్మ, భాగ్యమ్మ, విద్య, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు బస్తీలు, కాలనీలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మౌళిక సదుపాయాలను కల్పించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు. నవతెలంగాణ-దుండిగల్

దళిత రత్న అవార్డులు అందజేత



నవతెలంగాణ-మేడ్చల్

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బక్క నరేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా పలువురికి దళిత రత్న,దళిత యువ రత్న అవార్డును అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, గజ్వేల్ నియోజకవర్గం ఇన్‌చార్జి కనిగిరి వెంకటేశం, సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ అశోక్, వరంగల్ ఇన్‌చార్జి నేహా మియా, మేడ్చల్ జిల్లా కార్యదర్శి మల్లిగారి మహేష్, మేడ్చల్ మండల అధ్యక్షుడు చిన్నోళ్ల పరమేష్ నాని, మండల ఉపాధ్యక్షుడు దుడ్డు మాణిక్యరావు, మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల హరి, మండల కార్యదర్శి బాసరగాడి స్వామి, మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కమలుద్దీన్, బీసీ విభాగం మేడ్చల్ మండల అధ్యక్షురాలు సంగీత లక్ష్మి, మూసాయిపేట్ మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ ఉన్నారు. అవార్డులు అందుకున్న నాయకులను ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి, డబిల్ పూర్ గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీత భాగ్యరెడ్డి, పూడూరు ఎంపీటీసీ రఘు, మాజీ సొసైటీ డైరెక్టర్ గోంగళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మేడ్చల్ మండలాధ్యక్షుడు దయానంద్‌యాదవ్ అభినందనలు తెలియజేశారు.

కౌసల్య కాలనీలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం



నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కౌసల్య కాలనీలో ఇంటింటా తెలుగుదేశ కార్యక్రమం భాగంగా మొట్టమొదటిసారిగా కాలనీ మొత్తం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ ఇంచార్జ్ వారణాసి రాము, అధ్యక్షులు పాలేటి ఉపేందర్, జనరల్ సెక్రెటరీ వేముల శ్రీనివాసరావు, హరి బాబు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు డివిజన్ వాసులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కట్టమైసమ్మ పండుగ



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో సర్పంచ్ సింగం ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం కట్టమైసమ్మ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాగా శివసత్తుల పూనకాలు, పోతరాజుల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గంగపుత్రు సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గుండ్లపల్లి మల్లేష్ గౌడ్, ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, సర్పంచులు జామ్ రవి, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ వైద్యనాథ్, వార్డు సభ్యులు, యువ నాయకులు క్యాతం మధుకృష్ణ, చినలచ్చ శ్రీనివాస్, రైతులు మాడబోయిన సత్యనారాయణ, కిసరి నర్సింలు, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గౌటే శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే.



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ శ్రీనివాస్‌నగర్ కాలనీలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, సురేష్ రెడ్డి, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసీ ప్రెసిడెంట్ రంగ రాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ సోమేష్ యాదవ్, జగన్ యాదవ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కొంపల్లిలో 'హాల్ ఆఫ్ గేమింగ్ జోన్' ప్రారంభం



నవతెలంగాణ-అంబర్‌పేట

సరికొత్త క్రీడా వినోదాన్ని పంచేందుకు కొంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన హాల్ ఆఫ్ గేమ్ గేమింగ్ జోన్‌ను సినీనటుడు, డీజే టిల్లు ఫేం సిద్దు జొన్నలగడ్డ, ప్రముక బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సానియా మీర్జా సోదరి ఆనం మీర్జా ప్రారంభించారు. దాదాపు 100 క్రీడలు, వీఆర్ గేమ్స్, బౌలింగ్ ఆలే, పార్టీ వేడుకలకు సంబంధించిన జోన్‌లను ఇక్కడ ఏర్పాటు చేసి పిల్లలకు, యువతకు పూర్తి వినోదాన్ని అందించేలా దీన్ని తీర్చిదిద్దారు. ఆదివారం ఈ గేమింగ్ జోన్‌ను ప్రారంభించిన సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. ఆనందం రెట్టింపు చేసే ప్రాంతం ఇది అన్నారు. చిన్నారులకు, యువతను ఈ ప్రాంతం ఖచ్చితంగా కట్టి పడేస్తుందన్నారు. శరీరానికి, మెదడుకు పదును పెట్టేలా ఇక్కడ క్రీడా ప్రాంగణాన్ని తీర్చిదిద్దారని చెప్పారు. హాల్ ఆఫ్ గేమ్ డైరక్టర్ హితేష్ చందానీ మాట్లాడుతూ ఇక్కడ సరికొత్త గేమింగ్‌ను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఒక కొత్తదనాన్ని సృష్టించి అందుబాటులోకి తీసుకురావడం వెనుక ఎంతో కష్టం ఉందన్నారు. కుటుంబంతో కలిసి వచ్చి ఇక్కడ ఆనందంగా సమయం గడపవచ్చన్నారు. ఇక్కడ ఆటలు ప్రతి ఒక్కరినీ ఖచ్చితంగా కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయని తెలిపారు. నాలుగు లేన్ల బౌలింగ్ ఆలేతోపాటు పార్టీ జోన్లు, ఫుడ్ కోర్టులు ఇలా అన్నింటిని ఇక్కడ అందుబాటులో తీసుకొచ్చామన్నారు. అంతులేని ఆనందాన్ని అనుభవించడానికి ప్రతి ఒక్కరూ ఇక్కడికి ఖచ్చితంగా రావాలని ఆనం మీర్జా అన్నారు. ఇది ఖచ్చితంగా ఒక సరికొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టినట్టు ఉంటుందన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని జీడిమెట్ల హరిజన్ బస్తీలో డ్రయినేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని బస్తీ వాసులు తెలియజేయడంతో బస్తీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో బీరప్ప, అరవింద్, శ్యామల, కిషోర్, శ్రీకాంత్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ-అంబర్‌పేట

సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ సత్తిబాబు నేతృత్వంలో ఈ సంస్థ ఆభరణాల విభాగంలో ప్రవేశించింది. సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ హైదరాబాద్‌లో తమ 12వ స్టోర్‌ను ఏఎస్‌రావు నగర్‌లో ఏర్పాటు చేసింది. సినీ నటి శ్రీలీల జ్యోతి ప్రజ్వలన చేయగా.. ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఏఏ ఎస్ రావు నగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ "కాలాతీత డిజైన్లకు సుప్రసిద్ధమైనది సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ. బంగారం ఆభరణాలను హెచ్‌యుఐడీ, వజ్రాలను ఐజీఎస్ సర్టిఫికెట్‌తో అందిస్తారు. ఇక్కడ ఆభరణాలు కేవలం ఆభరణాలు మాత్రమే కాదు అవి విలువైన ఆస్తులు, ఎన్నో కుటుంబాల్లో అంతర్లీనంగా దాగిన భావోద్వేగాల ప్రతీకలు. ఒక తరం నుంచి మరో తరానికి వీరి ఆభరణాలు వెళ్తూనే ఉంటాయి. ప్రతి ఆభరణాన్నీ అనుభవజ్ఞులైన, చక్కటి పనితనం గల స్వర్ణకారులు తీర్చిదిద్దారు. ఇవి సీఎంఆర్ పనితనం, విలువ, వినూత్నమైన డిజైన్ సున్నితత్వపు హామీతో వస్తాయి" అని అన్నారు. సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్తిబాబు మాట్లాడుతూ " ఏఎస్ రావు నగర్ వద్ద సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉన్నాం. హైదరాబాద్‌లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఇది ఒకటి. మా వినియోగదారుల్లో అధిక శాతం మంది ఈ ప్రాంతంలో మా స్టోర్‌ను ప్రారంభించమని కోరడం వల్ల ఇక్కడకు వచ్చాం. ఏఎస్ రావు నగర్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని ఆభరణాల ప్రేమికులు మా నూతన డిజైన్‌లను సొంతం చేసుకుంటూనే పాత ఆభరణాలను కొత్తవాటితో మార్చుకోనూవచ్చు. ఈ నూతన స్టోర్‌ను సందర్శించిన ప్రతి ఒక్కరికీ అద్వితీయమైన అనుభూతులను అందించగలమనే వాగ్దానం చేస్తున్నాం. హైదరాబాద్‌లో మా సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ స్టోర్లను మరిన్ని ప్రారంభించనున్నాం. వ్యక్తిగతీకరించిన షాపింగ్ అనుభవాలను సొంతం చేసుకునేందుకు సీఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీని సందర్శించండి" అని అన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల



నవతెలంగాణ-సిటీబ్యూరో

అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కే.ఆర్.రాజ్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, వెంకట్, బాలాజీ గోస్వామి, గిరి, బాబు, నరేష్ గౌడ్, రవి, రాజు, వెంకట్ రాజ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ముంబయి మురిసింది

- ఛేదనలో సూర్యకుమార్, ఇషాన్ మెరుపులు
- వెంకటేశ్ అయ్యర్ శతక విధ్వంసం వృథా
- కోల్‌కతపై ముంబయి ఇండియన్స్ గెలుపు

బాధ్యతలు కొందరికి భారంగా అనిపిస్తే, ఆ బాధ్యతలే కొందరిలో ఉత్తమ ప్రదర్శన బయటకుతీస్తాయి. సూర్యకుమార్ యాదవ్ (43) విషయంలో ఇదే రుజువైంది. కెరీర్ తీవ్ర వైఫల్యంలో ఉన్న సూర్యకుమార్ యాదవ్ తొలిసారి కెప్టెన్‌గా అదరగొట్టాడు. సారథ్య బాధ్యతలు సూర్యలో పాత విధ్వంసకుడిని బయటపెట్టాయి!. ఇషాన్ కిషన్ (58) సైతం అర్థ సెంచరీతో మెరవటంతో కోల్‌కత నైట్‌రైడర్స్‌పై ముంబయి ఇండియన్స్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. కోల్‌కత బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ (104) శతక విధ్వంసం వృథా అయ్యింది.

నవతెలంగాణ-ముంబయి

ముంబయి ఇండియన్స్ మరో విజయం సాధించింది. జోరుమీదున్న కోల్‌కత నైట్‌రైడర్స్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. 186 పరుగుల ఛేదనలో ఓపెనర్ ఇషాన్ కిషన్ (58, 25 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (43, 25 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), తిలక్ వర్మ (30, 25 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) కదం తొక్కారు. 17.4 ఓవర్లలోనే ముంబయి ఇండియన్స్ లాంఛనం ముగించి సీజన్లో రెండో విజయం నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ 20 ఓవర్లలో 185/6 పరుగులు చేసింది. ఇంపాక్ట్ ఆటగాడు వెంకటేశ్ అయ్యర్ (104, 51 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతక విధ్వంసంతో చెలరేగాడు. ముంబయి బౌలర్ల దెబ్బకు కోల్‌కత బ్యాటర్లు చేతులెత్తేసినా.. వెంకటేశ్ అయ్యర్ వన్ మ్యాన్ షోతో కోల్‌కత నైట్‌రైడర్స్‌కు మంచి స్కోరు అందించాడు.

మెరిసిన సూర్య, కిషన్ : 186 పరుగుల ఛేదనలో ముంబయికి మెరుపు ఆరంభం దక్కింది. రోహిత్ శర్మ (20), ఇషాన్ కిషన్ (58) పవర్‌ప్లేలో ధనాధన్ జోరు చూపించారు. ఓపెనర్ల మెరుపులతో ఆరు ఓవర్లలోనే ముంబయి 72 పరుగులు పిండుకుని, ఈ సీజన్లోనే పవర్‌ప్లేలో ఉత్తమ ప్రదర్శన చేసింది. ఇషాన్ కిషన్ ఐదు ఫోర్లు, ఐదు సిక్సర్లతోనే 50 పరుగులు పూర్తి చేశాడు. తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (43) ఫామ్‌లోకి వచ్చాడు. నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో మెప్పించాడు. తెలుగు తేజం తిలక్ వర్మ (30, 25 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సూర్య.. ముంబయి ఇండియన్స్ విజయాన్ని లాంఛనం చేశాడు. చివర్లో సూర్య, తిలక్ నిష్క్రమించినా.. టిమ్ డెవిడ్ (24 నాటౌట్, 13 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) మరో 14 బంతులు మిగిలిఉండగానే ముంబయికి విజయాన్ని అందించాడు. కోల్‌కత బౌలర్లలో సుయాశ్ శర్మ (2/27) రాణించాడు.

అయ్యర్ అదుర్స్ : టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన కోల్‌కత నైట్‌రైడర్స్‌కు మంచి ఆరంభం లభించలేదు. ఓపెనర్ ఎన్.జగదీశన్ (0) డకౌట్‌గా నిష్క్రమించాడు. మరో ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ (8) క్రీజులో నిలిచినా.. పరుగుల వేటలో నిరాశపరిచాడు. వెంకటేశ్ అయ్యర్ (104) వన్ మ్యాన్ షోతో కోల్‌కత ఇన్నింగ్స్‌ను నడిపించాడు. పవర్‌ప్లే అనంతరం కోల్‌కత 57/2తో నిలువగా.. అందులో సింహభాగం పరుగులు వెంకటేశ్ అయ్యర్ సాధించినవే!. ఓ వైపు సహచర బ్యాటర్లు ముంబయి బౌలర్లకు దాసోహం అవుతుండగా.. మరో ఎండ్‌లో వెంకటేశ్ అయ్యర్ భిన్నమైన ప్రదర్శన చేశాడు. ముంబయి బౌలర్లపై పంజా విసిరిన అయ్యర్ నాలుగు సిక్సర్లు, ఐదు ఫోర్లతో 23 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. వెంకటేశ్ అయ్యర్ దూకుడుతో కోల్‌కత నైట్‌రైడర్స్ భారీ స్కోరు దిశగా సాగుతున్నప్పటికీ.. ఇతర బ్యాటర్ల నుంచి సహకారం కొరవడింది. కెప్టెన్ నితీశ్ రానా (5), శార్దుల్ ఠాకూర్ (13), రింకూ సింగ్ (18) నిరాశపరిచారు. ఒంటరి పోరాటం చేసిన వెంకటేశ్ అయ్యర్ ఐదు ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో 49 బంతుల్లోనే శతకం సాధించాడు. ఈ సీజన్ ఆరంభం నుంచీ గొప్ప ఫామ్‌లో ఉన్న వెంకటేశ్ అయ్యర్ ఐపీఎల్ కెరీర్‌లో తొలి వంద పరుగుల ఇన్నింగ్స్‌ను నమోదు చేశాడు. మూడంకెల స్కోరు అందుకోగానే వెంకటేశ్ అయ్యర్ నిష్క్రమించాడు. చివర్లో అండ్రీ రసెల్ (21 నాటౌట్, 11 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) మెరుగైన ముగింపు అందించాడు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో హృతిక్ షోకీన్ (2/34) రెండు వికెట్లతో మెరువగా.. డ్యూన్ జాన్సెన్ (1/53) ధారాళంగా పరుగులు సమర్పించాడు. 20 ఓవర్లలో 6 వికెట్లకు కోల్‌కత నైట్‌రైడర్స్ 185 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ 203.92 స్ట్రయికురేట్‌తో పరుగులు చేయగా.. మిగతా కోల్‌కత నైట్‌రైడర్స్ బ్యాటర్లు అందరూ కలిసి 97 స్ట్రయికురేట్‌తో పరుగులు సాధించారు.

సూర్య సారథ్యం

పేలవ ఫామ్‌తో తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న సూర్యకుమార్ యాదవ్.. ఐపీఎల్‌లో తొలిసారి సారథ్య పగ్గాలు అందుకున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ ఉదర సంబంధ సమస్యతో ఇబ్బంది పడటంతో సూర్యకుమార్ యాదవ్ కోల్‌కతతో మ్యాచ్‌లో కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. వరుస వైఫల్యాలు చవిచూసిన సూర్యకుమార్ సారథ్యంతో మళ్లీ పూర్వ వైభవం దిశగా ముందడుగు వేశాడు. నైట్‌రైడర్స్‌పై మెరుపు ఇన్నింగ్స్ నమోదు చేసిన సూర్య విజయంలో కీలక పాత్ర పోషించాడు. రోహిత్ శర్మ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్ చేశాడు. ఇక ఈ మ్యాచ్‌లోనే క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు.



స్కోరు వివరాలు :

కోల్‌కత నైట్‌రైడర్స్ : రెహ్మానుల్లా గుర్బాజ్ (సి) జాన్సెన్ (బి) చావ్లా 8, జగదీశన్ (సి) హృతిక్ (బి) కామెరూన్ గ్రీన్ 0, వెంకటేశ్ అయ్యర్ (సి) జాన్సెన్ (బి) రిలె మెరెడిత్ 104, నితీశ్ రానా (సి) రమణ్‌దీప్ (బి) హృతిక్ 5, శార్దుల్ ఠాకూర్ (సి) తిలక్ వర్మ (బి) హృతిక్ 13, రింకూ సింగ్ (సి) నేహల్ (బి) జాన్సెన్ 18, రసెల్ నాటౌట్ 21, సునీల్ నరైన్ నాటౌట్ 2, ఎక్స్‌ట్రాలు : 14, **మొత్తం : (20 ఓవర్లలో 6 వికెట్లకు) 185.**

వికెట్ల పతనం: 1-11, 2-57, 3-73, 4-123, 5-159, 6-172.

బౌలింగ్ : అర్జున్ టెండూల్కర్ 2-0-17-0, కామెరూన్ గ్రీన్ 2-0-20-1, డ్యూన్ జాన్సెన్ 4-0-53-1, పియూశ్ చావ్లా 4-0-19-1, హృతిక్ షోకీన్ 4-0-34-2, రిలె మెరెడిత్ 4-0-40-1.

ముంబయి ఇండియన్స్ : రోహిత్ శర్మ (సి) ఉమేశ్ యాదవ్ (బి) సుయాశ్ శర్మ 20, ఇషాన్ కిషన్ (బి) వరుణ్ చక్రవర్తి 58, సూర్యకుమార్ యాదవ్ (బి) గుర్బాజ్ (బి) శార్దుల్ 43, తిలక్ వర్మ (బి) సుయాశ్ 30, టిమ్ డెవిడ్ నాటౌట్ 24, నేహల్ (సి) గుర్బాజ్ (బి) ఫెర్గుసన్ 6, కామెరూన్ గ్రీన్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 4, **మొత్తం : (17.4 ఓవర్లలో 5 వికెట్లకు)**

వికెట్ల పతనం : 1-65, 2-87, 3-147, 4-176, 5-184.

బౌలింగ్ : ఉమేశ్ యాదవ్ 2-0-19-0, శార్దుల్ ఠాకూర్ 2-0-25-1, సునీల్ నరైన్ 3-0-41-0, సుయాశ్ శర్మ 4-0-27-2, వరుణ్ చక్రవర్తి 4-0-38-1, లాకీ ఫెర్గుసన్ 1.4-0-19-0, అండ్రీ రసెల్ 1-0-17-0.

అమ్మాయిల జెర్సీతో..

ముంబయి ఇండియన్స్ ఆటగాళ్లు కోల్‌కత నైట్‌రైడర్స్‌తో మ్యాచ్‌కు ముంబయి ఇండియన్స్ మహిళల జట్టు జెర్సీతో బరిలోకి దిగారు. ముంబయి ఇండియన్స్ యాజమాన్యం రిలయన్స్ ఫౌండేషన్ బాలికల విద్య కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో ఆదివారం నాటి మ్యాచ్‌కు మెన్స్ జట్టు అమ్మాయిల జెర్సీ ధరించింది. వివిధ ఎన్‌జీవోల ద్వారా సుమారు 19,000 మంది బాలికలు ముంబయి ఇండియన్స్, కోల్‌కత నైట్‌రైడర్స్ మ్యాచ్‌కు హాజరయ్యారు. దీంతో కోల్‌కతతో మ్యాచ్‌కు సాధారణ అభిమానులకు ఎటువంటి టిక్కెట్లు అందుబాటులో ఉంచలేదు. పూర్తిగా అమ్మాయిలతో వాంఖడే మైదానం నిండిపోయింది. 2023 డబ్ల్యూపీఎల్ విజేత, ముంబయి ఇండియన్స్ మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తోడుగా ముంబయి ఇండియన్స్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టాస్‌కు వచ్చారు.

ఐపీఎల్‌లో నేడు
బెంగళూర్ X చెన్నై
వేదిక : బెంగళూర్, సమయం : రా: 7.30
స్టార్‌స్పోర్ట్స్,జియో సినిమాలో ప్రసారం

అధ్యక్ష పదవికి పోటీ చేయను!

- జాతీయ స్పోర్ట్స్ కోడ్‌ను గౌరవిస్తాను
- బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్



గోండా (ఉత్తరప్రదేశ్) : లైంగిక వేధింపులు, నిధుల దుర్వినియోగం, హత్యాయత్న బెదిరింపుల ఆరోపణలతో భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ) అధ్యక్ష పదవికి దూరంగా ఉన్న బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్.. రాబోయే ఫెడరేషన్ ఎన్నికల్లో పోటీ చేయనని వెల్లడించారు. ఎంసీ మేరీకోమ్ సారథ్యంలోని డబ్ల్యూఎఫ్‌ఐ పర్యవేక్షణ కమిటీ ఇటీవల విచారణ నివేదికను కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖకు అందజేయగా.. నివేదికలోని అంశాలను మంత్రిత్వ శాఖ కార్యాలయం బయటకు వెల్లడించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో ఆదివారం భారత రెజ్లింగ్ సమాఖ్య అత్యవసర జనరల్ కౌన్సిల్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సమాఖ్య ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయగా.. 12 ఏండ్లుగా భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా కొనసాగుతున్న బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మళ్లీ అధ్యక్ష పదవికి పోటీ చేయనని ప్రకటించారు.

పోటీకి అనర్హుడు : బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ గత 12 ఏండ్లుగా డబ్ల్యూఎఫ్‌ఐ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జాతీయ క్రీడా నిబంధనల ప్రకారం వరుసగా మూడు పర్యాయాలు పదవిలో కొనసాగితే మరోసారి పదవికి పోటీచేసేందుకు అనర్హులు అవుతారు. బ్రిజ్ భూషణ్ గత మూడు పర్యాయాలుగా 12 ఏండ్లు పని చేశారు. ఆఫీస్ బేరర్‌గా పోటీ చేసేందుకు అతడు మరో నాలుగేండ్లు ఎదురు చూడాలి. అధ్యక్ష పదవికి పోటీ చేయకపోయినా.. డబ్ల్యూఎఫ్‌ఐ వర్కింగ్ కమిటీలో బ్రిజ్ భూషణ్ కొనసాగే అవకాశం కనిపిస్తోంది. బ్రిజ్ భూషణ్ తనయుడు ఉత్తరప్రదేశ్ రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడు కరణ్ ప్రెసిడెంట్ పదవికి పోటీ చేసేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయి. 'రాబోయే ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేయను. కానీ ఎన్నికల్లో పోటీ చేస్తాను. డబ్ల్యూఎఫ్‌ఐతో నాతో బంధం కొనసాగుతుంది. జాతీయ స్పోర్ట్స్ కోడ్‌ను గౌరవిస్తాను. నా తనయుడు సమాఖ్య నిబంధనల మేరకు పని చేశాడు. సాక్షి మాలిక్ సహా ఇతర రెజ్లర్లు నాపై చేసిన ఆరోపణలు హాస్యాస్పదం. నేను వేధింపులకు గురి చేస్తే వారి వివాహానికి ఎందుకు ఆహ్వానించారు? నా ఇంటికి వచ్చి నా కొడుకు, కోడలుతో కలిసి ఆతిథ్యం ఎలా స్వీకరించారు?. ఒలింపిక్ సంఘం, పర్యవేక్షణ కమిటీ ఎదుట విచారణకు హాజరయ్యాను. నాలుగు వారాల పాటు పదవి బాధ్యతలకు దూరంగా ఉండాలని క్రీడాశాఖ లిఖితపూర్వకంగా కోరింది. తర్వాత మరో రెండు వారాలు కొనసాగించారు. ఆ సమయం ముగిసింది. డబ్ల్యూఎఫ్‌ఐ అధ్యక్షుడిగా నా బాధ్యతలు నిర్వర్తించకుండా నన్ను ఎవరూ ఆపలేరు' అని బ్రిజ్ భూషణ్ అన్నారు.

ఈ ఏడాది మే 7న భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు జరుగనున్నాయి. ఓవైపు రెజ్లర్లు చేపట్టిన ఆందోళనపై నియమించిన పర్యవేక్షణ కమిటీ నివేదికను అందజేసినా.. వివరాలు బయటకు రాలేదు. క్రీడాశాఖ నుంచి డబ్ల్యూఎఫ్‌ఐ ఆఫీస్ బేరర్ల గురించి తదుపరి సమాచారం రాకుండానే బ్రిజ్‌భూషణ్ ఏకంగా అత్యవసర జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశాడు. దీనిపై క్రీడాశాఖ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

రంజీ విజేతకు రూ.5 కోట్లు


- దేశవాళీ టోర్నీల ప్రైజ్‌మనీ భారీగా పెంపు
- భారత క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం



న్యూఢిల్లీ : స్వదేశీ క్రికెట్ సీజన్, ఐపీఎల్ ద్వారా రూ. వేల కోట్లు ఆర్జిస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆ సొమ్మును క్రికెట్ వ్యవస్థలోకి పంపేందుకు అడుగులు వేస్తోంది. రూ.500 కోట్లతో ఐదు స్టేడియాలను ఆధునీకరించాలని ఇటీవల నిర్ణయించిన బీసీసీఐ.. తాజాగా దేశవాళీ క్రికెట్ టోర్నీల నగదు బహుమతులను భారీగా పెంపుదల చేసింది. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీ చాంపియన్ ఈ ఏడాది నుంచి రూ.5 కోట్ల నగదు బహుమతి అందుకోనుంది. రూ. 2 కోట్లుగా ఉన్న ప్రైజ్‌మనీని బోర్డు భారీగా పెంచేసింది. సీనియర్ మహిళల వన్డే టోర్నీ విజేత ఇప్పటివరకు రూ.6 లక్షల నగదు బహుమతి అందుకుంటుండగా.. ఇక నుంచి ఆ ప్రైజ్‌మనీ రూ.50 లక్షలుగా ఉండనుంది. రంజీ ట్రోఫీ రన్నరప్ రూ.3 కోట్లు, సెమీఫైనలిస్ట్‌లు రూ.1 కోటి చొప్పున దక్కించుకోనున్నాయి. దులీప్ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ విజేతలు రూ. 1 కోటి దక్కించుకోనుండగా.. రన్నరప్ జట్లు రూ. 50 లక్షల చొప్పున ఖాతాలో వేసుకోనున్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ నగదు బహుమతి రూ.20 లక్షల నుంచి రూ.80 లక్షలకు పెరుగగా, సీనియర్ మహిళల టీ20 టోర్నీ విజేత నగదు బహుమతి రూ.5 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంపుదల చేశారు.

నవచిత్రం

భారీ తొలి షెడ్యూల్ పూర్తి



'గబ్బర్ సింగ్' తర్వాత పవన్‌కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్‌లో మరో మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ప్రధాన తారాగణం, ఇతర ముఖ్య నటీనటులపై తెరకెక్కించిన కీలక సన్నివేశాలతో ఈ సినిమా మొదటి షెడ్యూల్ ముగిసింది. ఎనిమిది రోజుల పాటు జరిగిన మొదటి షెడ్యూల్‌లో స్టంట్ డైరెక్టర్ ద్వయం రామ్-లక్ష్మణ్ పర్యవేక్షణలో పవన్ కళ్యాణ్, వెయ్యి మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొనగా హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు తెరకెక్కించారు అలాగే భారీగా రూపొందించిన పోలీస్ స్టేషన్ సెట్‌లో మరికొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. నాయిక శ్రీలీలతో పాటు నర్రా శ్రీను, చమ్మక్ చంద్ర, గిరి, టెంపర్ వంశీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి పలువురు నటీనటులు ఈ షెడ్యూల్‌లో పాల్గొన్నారు.

172 అడుగుల ఎత్తు నుంచి దూకేశాడు

అఖిల్, సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'ఏజెంట్'. ఈనెల 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమా ప్రమోషన్ జోరుని పెంచారు. ఇందులో భాగంగా ఆదివారం విజయవాడలో వైల్డ్ పోస్టర్‌ని చాలా క్రేజీగా లాంచ్ చేసింది ఏజెంట్ టీమ్. అఖిల్ పోస్టర్ లాంచ్ సందర్భంగా నెవర్ బిఫోర్ ఫీట్ చేశారు. 172 అడుగుల ఎత్తు నుంచి రోప్ సహాయంతో ఏజెంట్ మోడ్‌లో అఖిల్ డైవ్ చేస్తూ కిందకు దిగిన రియల్ స్టంట్ అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. వైల్డ్ పోస్టర్‌లో అఖిల్ లుక్ మెస్మరైజ్ చేసింది. వైల్డ్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌లో అఖిల్ మాట్లాడుతూ, 'ట్రైలర్ డేట్, టైం లాంచ్ ఇంత వైల్డ్‌గా చేశామంటే.. ట్రైలర్ ఎంత వైల్డ్‌గా ఉండబోతుందో ఊహించుకోండి. 18న ట్రైలర్ లాంచ్. అందరం కాకినాడలో కలుద్దాం' అని చెప్పారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈచిత్రం పలు భాషల్లో విడుదల కానుంది.



మనోకి డాక్టరేట్

ప్రముఖ గాయకుడు మనోకి అరుదైన గౌరవం లభించింది. రిచ్‌మండ్ గాబ్రియేల్ యూనివర్సిటీ ఆయన్ని డాక్టరేట్‌తో సత్కరించింది. 'భారతీయ సంగీత పరిశ్రమలో గాయకుడిగా, సంగీత దర్శకుడిగా 38 ఏళ్ళలో 15 భాషల్లో 25 వేలకు పైగా పాటలను అందించినందుకు డాక్టరేట్ దక్కటం ఆనందంగా ఉంది' అని సంబంధిత పట్టాతో దిగిన ఫొటోను మనో అభిమానులతో షేర్ చేశారు.



అత్యంత పరాక్రమవంతుడు

సూర్య నటిస్తున్న తన 42వ చిత్రానికి 'కంగువ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ని మేకర్స్ ఖాయం చేశారు. 'కంగువ' అంటే అగ్ని శక్తి ఉన్న వ్యక్తి, అలాగే అత్యంత పరాక్రమవంతుడు అని అర్థం. 10 భాషల్లో రూపొందుతున్న ఈ 3డీ సినిమాకి అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా కామన్ టైటిల్ పెట్టడం విశేషం. దిశా పటాని, యోగి బాబు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న దీనికి శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ గోవా, చెన్నైతో పాటు పలు లొకేషన్లలో జరుగుతోంది. ఇప్పటికే 50 శాతం పూర్తయ్యింది. 3డీలో మోస్ట్ పవర్‌ఫుల్ మాస్‌ఎంటర్‌టైనర్‌గా ఉండే ఈ చిత్రాన్ని 2024 ప్రారంభంలో విడుదల చేస్తామని దర్శకుడు శివ తెలిపారు.



ప్రతి భారతీయుడూ హీరోనే..

నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండప్, సుభా రంజన్, మహేందర్ బర్గాస్ హీరోలుగా, సమైరా సందు, రాజేశ్వరి చక్రవర్తి, పెడెన్ నాంగ్యాల్ హీరోయిన్లుగా నటించిన సినిమా 'భారతీయన్స్'. భారత్ అమెరికన్ క్రియేషన్స్ పతాకంపై డాక్టర్ శంకర్ నాయుడు అడుసుమిల్లి నిర్మించారు. 'ప్రేమించుకుందాం రా, కలిసుందాం రా' చిత్ర రచయిత దీన్ రాజ్ ఈ దేశభక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రాన్ని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఆదివారం ఉదయం ప్రసాద్ లాబ్స్‌లో ప్రత్యేకంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'దేశ సమైక్యత, భారతీయ సైనికుల వీరగాథ గురించి ఇటువంటి మంచి దేశభక్తి సినిమా తీయడం అభినందనీయం. దర్శక, నిర్మాతలు యువతకు చక్కటి సినిమా అందిస్తున్నారు' అని అన్నారు. 'నా దృష్టిలో ప్రతి భారతీయుడు రియల్ హీరోనే. సామాన్య స్త్రీ మదర్ ఆఫ్ ఇండియా. భారతీయులు ప్రతి ఒక్కరి గుండెల్లో ఉన్న ఫిలాసఫీని 'భారతీయన్స్' ద్వారా గుర్తు చేస్తున్నాం. ఇది పాన్ ఇండియా సినిమా. మేలో అన్ని భాషల్లో విడుదల చేయాలనుకుంటున్నాం' అని నిర్మాత డా. శంకర్ నాయుడు అడుసుమిల్లి చెప్పారు. దర్శకుడు దీనరాజ్ మాట్లాడుతూ, దేశభక్తి సినిమాతో దర్శకుడిగా పరిచయం కావాలని ఈ కథ రాశా. ప్రతి ఒక్కరిలో దేశభక్తిని గుర్తు చేసే, పెంపొందించే చిత్రమిది. దేశభక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడండి. ఫ్యామిలీ కలిసి చూదాల్సిన సినిమా' అని అన్నారు.


నీరోజ్ పుచ్చా, సమైరా నందు, వెంకయ్యనాయుడు


మరోసారి ఘన విజయం..

తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో 2023-2025 సంవత్సరానికిగాను ఫెడరేషన్ అధ్యక్షుడిగా అనిల్ కుమార్ వల్లభనేని, సెక్రటరీగా పీఎస్ఎన్ దొరను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కోశాధికారిగా సురేష్ పోటీలో గెలిచారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్‌కుమార్ మాట్లాడుతూ, 'మరోసారి మా ప్యానెల్ పై నమ్మకం ఉంచి ఘన విజయాన్ని అందించిన కార్మిక సోదర సోదరీమణులకు, 24 కార్మిక సంఘాల నాయకులకు, తోటి కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు. ఇండస్ట్రీలో ఉన్న 25 వేల మంది కార్మికుల కష్టనష్టాలు తెలిసిన నాయకులుగా మరొకమారు మమ్మల్ని కార్మికులు గుర్తించారు. ఫెడరేషన్‌కు, సినిమా కార్మికులకు తగు న్యాయం చేస్తాం' అని చెప్పారు.


పీఎస్ఎన్ దొర, అనిల్‌కుమార్, సురేష్

దొరల అరాచకాలకు ప్రతిబింబం

జగపతి బాబు, ఆశిష్ గాంధీ, మమతా మోహన్ దాస్, విమల రామన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'రుద్రంగి'. ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రమిది. 'బాహుబలి, ఆర్.ఆర్.ఆర్' చిత్రాలకు రైటర్‌గా పని చేసిన అజయ్ సామ్రాట్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే అన్ని పాత్రల ఫస్ట్ లుక్ పోస్టర్స్‌తో ఆసక్తిని పెంచిన ఈ సినిమా టీజర్ విడుదలైంది.


'రుద్రంగి' చిత్రంలోని ఒక దృశ్యం

నాటి తెలంగాణాలో దొరల ఆగడాలు ఎలా ఉన్నాయి?, వీళ్ళకి ఎదురు తిరిగిన మల్లేష్ అనే యువకుడిని ఏం చేశారనేది ఈ టీజర్‌లో చూపించారు. ఇందులో జగపతి బాబు భీం రావు దేశ్ ముఖ్ అనే క్రూరమైన దొర పాత్రలో కనిపిస్తున్నాడు. జ్వాలాబాయి దేశ్ ముఖ్‌గా మమతా మోహన్‌దాస్ అహంకారానికి ప్రతీకగా, దొరలకు ఎదురు తిరిగే మల్లేష్‌గా ఆశిష్ గాంధీ నటించారు. రసమయి ఫిలిమ్స్ బ్యానర్ నుంచి భారీ నిర్మాణ హంగులతో తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే నెల 26న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ప్రగతి సింగారంలో దర్జాగా ప్రభుత్వ భూముల కబ్జా

చేతులు మారుతున్న లావణి పట్టా భూములు

- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- ఎమ్మెల్యే 'చల్లా' స్వగ్రామంలో పరిస్థితి
- క్వారీ భూముల అమ్మకాలు, క్రీడా ప్రాంగణ భూముల ఆక్రమణ

నవతెలంగాణ-శాయంపేట

వ్యవసాయ భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో భూ కబ్జాదారులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ, లక్షలాది రూపాయలకు భూములు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. క్రషర్ యజమానులు క్వారీల్లో బండరాళ్లను తొలగించడంతో గుట్టలు కనుమరుగు కాగా, భూ కబ్జాదారులు యథేచ్ఛగా చెరువులోని పూడికతీత మట్టితో గుంతలను పూడ్చి, వ్యవసాయ భూములుగా మార్చివేసి విక్రయాలు చేపడుతున్నారు. సర్వే నెంబర్ 138లో లావణి పట్టా భూములను విక్రయిస్తూ లక్షల్లో లాభాలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. కాగా, ఈ భూమి పరకాల ఎమ్మెల్యే స్వగ్రామం ప్రగతి సింగారంలోనిది కావడం విశేషం.

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వగ్రామమైన మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో సర్వే నెంబర్ 138లో 53 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలోనే పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, రైతు వేదిక నిర్మాణాలను చేపట్టారు. అప్పయ్య పల్లె గ్రామానికి చెందిన గుజ్జుల కాశీరాంకు ప్రగతి సింగారం శివారులో వ్యవసాయ భూములు అధికంగా ఉండటంతో 30 ఏండ్ల కిందట దళితులు అతనిపై పోరాటం చేయడంతో 2-10 ఎకరాల భూములను దళితులకు అప్పగించారు. మిగతా పట్టా భూములను, అసైన్డ్ భూములను విక్రయించుకున్నాడు. వీరి వద్ద భూములు కొనుగోలు చేసిన రైతులకు, అసైన్డ్ భూములను సాగు చేస్తున్న దళితులకు గొడవలు తలెత్తుతున్నాయి. చిలికి చిలికి గాలి వానలా భూ పంచాయితీ చివరికి అధికార పార్టీ నాయకుల వద్దకు శు క్రవారం చేరగా భూమికి సంబంధించిన కాగితాలు తీసుకురావాలని, క్షేత్రస్థాయిలోకి వెళ్లి చుట్టుపక్కల రైతులను విచారించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.



క్వారీ భూములు కబ్జా..

ప్రగతి సింగారం గ్రామ శివారులో ఉన్న క్వారీల్లో క్రషర్ యజమానులు గుట్టల్లో బాంబు పేలుళ్ల చేసి బండరాళ్లను తొలగించి కంకర, డస్ట్ తయారు చేసి విక్రయిస్తుండటంతో గుట్టలు కరిగిపోయి మైదాన ప్రదేశాలు వచ్చాయి. కాశి కుటుంబీకులు పెద్దపెద్ద బండ రాళ్లను యంత్రాల సహాయంతో కట్టుబడి రాళ్లగా తయారుచేసి విక్రయించుకుంటున్నారు. భూ కబ్జాదారులు ఈ భూములపై కన్నేసి మైదానంలో ఏర్పడిన గుంతలను గ్రామంలోని చెరువుల నుంచి తోడిన మొరం మట్టితో పూడ్చివేసి వ్యవసాయ భూములుగా మార్చారు. ఈ భూములను లక్షలాది రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

మూడు కుంటలు అక్రమణ..

ప్రగతి సింగారం గ్రామంలోని పోచమ్మ కుంట, కరక్కుంట, ఇప్పలకుంట చెరువులను సమీపంలోని భూములను కబ్జా చేసి కుంటల విస్తీర్ణాన్ని పూర్తిగా కుదించారు. కుంటలు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నా నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో రాబోయే రోజుల్లో కుంటలు అంతరించిపోయే ప్రమాదం ఉందని రైతులు పేర్కొనడం గమనార్హం. కుంటలు అంతరించిపోతే కుంటల కింద సాగయ్యే ఆయకట్టు రైతుల పరిస్థితి ఏమిటని, పంట సాగు ఎలా చేసుకోవాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి స్వగ్రామమైన ప్రగతి సింగారం గ్రామంలో ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు యధేచ్ఛగా కబ్జా చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూక బ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపా డాలని ప్రజలు కోరుతున్నారు.

క్షేత్రస్థాయి విచారణలో చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసినా రిజిస్ట్రేషన్ జరగదు. పీఓటీ -1977 యాక్ట్ ప్రకారం ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయడంతో గతంలో వారికే పాస్ పుస్తకాలు జారీ చేస్తాం. కుంటలను సమీప రైతులు కబ్జా చేసినా, వాటి హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కాపాడుతాం. క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయకుండా అధికారులను అడ్డుకుంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.

\- చలమల్ల రాజు, తహసీల్దార్

క్రీడా ప్రాంగణ భూముల కబ్జా..

ప్రగతి సింగారం గ్రామంలోని ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించి క్రీడా ప్రాంగణ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. దాంతో స్థానిక సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి అధికారులు సూచించిన స్థలంలో క్రీడా ప్రాంగణం పనులు మొదలు పెట్టగా ఆ స్థలం తమదేనంటూ స్థానిక కాలనీవాసులు అడ్డుకున్నారు. ఇదే విషయమై సర్పంచ్.. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు క్రీడా ప్రాంగణం బోర్డు, పరికరాలను తీసుకురాగా స్థానికులు బోర్డును ఏర్పాటు చేయకుండా అడ్డుకోవడంతో నేలపైనే బోర్డు దర్శనమిస్తుంది. ఇదే విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీవో క్రీడా ప్రాంగణ భూములను ఆక్రమించుకున్న వారి నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. డీపీవో ఆదేశాల మేరకు రెండు గుడిసెలను తీసివేసినప్పటికీ, మరొకరు అడ్డుకోవడంతో క్రీడా ప్రాంగణ పనులు నిలిచిపోయాయి. దాంతో యువకులకు క్రీడా ప్రాంగణం అందుబాటులో లేకుండా పోయింది.



24, 25వ తేదీల్లో.. యాదగిరిగుట్టలో ఐద్వా రాష్ట్ర కమిటీ సమావేశాలు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఈనెల 24, 25వ తేదీల్లో యాదగిరిగుట్టలో ఐద్వా రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మీ పిలుపునిచ్చారు. ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకొచ్చాక మహిళల హక్కులపై దాడి జరుగుతున్న పరిస్థితి ఉందన్నారు. లైంగికదాడులు కూడా బాగా పెరిగి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల పట్ల చిన్నచూపు చూసే సంస్కృతి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సమస్యలపై రెండురోజుల పాటు జరిగే సమావేశంలో చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. సమావేశాలకు ఐద్వా జాతీయ సహాయ కార్యదర్శి సుధా సుందరరామన్, జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతితో పాటు ఇతర నాయకులు హాజరవుతారన్నారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టిపల్లి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్సుల కోసం గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేయాలి

- డాక్టర్ బి.భాస్కర్ రావు


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అవయవాల రవాణా కోసం ఏర్పాటు చేస్తున్నట్టుగానే అంబులెన్సుల కోసం గ్రీన్ కారిడార్‌లను రూపొందించాలని కన్సార్టియం ఆఫ్ అక్రెడిటెడ్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్ కాన్ఫరెన్స్ -2023 చైర్మెన్ డాక్టర్ బి.భాస్కర్ రావు సూచించారు. ఆదివారం హైదరాబాద్ కాన్ఫరెన్స్ ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అత్యధికంగా హైదరాబాద్‌లో ఒక ఏడాదిలో 100కు పైగా ఊపిరితిత్తుల మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని తెలిపారు. ఇవే కాకుండా కాలేయం, కిడ్నీ, ఎముక మజ్జ మార్పిడి చికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్ విజయ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి 2024లో సదస్సు కోల్‌కతాలో జరుగుతుందని నిర్వాహకులు ప్రకటించారు.

గురుకుల విద్యార్థి అదృశ్యం విషాదాంతం

- రామసముద్రం చెరువులో మృతదేహం లభ్యం
- అనుమానం వ్యక్తం చేస్తున్న కుటుంబీకులు

నవతెలంగాణ-నారాయణఖేడ్



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ గురుకుల విద్యార్థి అదృశ్యమైన ఘటన విషాదంగా ముగిసింది. రెండ్రోజుల కిందట ప్రిన్సిపాల్‌కు తెలియకుండా నలుగురు విద్యార్థులు బయటకు వెళ్లారు. ముగ్గురు తిరిగి రాగా.. 9వ తరగతి విద్యార్థి మహేష్ కనిపించకుండా పోయాడు. గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందజేయగా.. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా ఆదివారం రామసముద్రం చెరువులో అనుమానాస్పదంగా మహేష్ మృతదేహం లభ్యం అయింది. దాంతో మృతుని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. అయితే విద్యార్థి మృతిపై వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తన కుమారుడి మృతికి కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వారికి విద్యార్థి సంఘాలు, వివిధ రాజకీయ సంఘాలు మద్దతు తెలిపాయి. విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ఆయా సంఘాల నాయకులు భరోసానిచ్చారు. విద్యార్థి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గురుకుల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి మృతి గురించి ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి తెలియగా.. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా అంత్యక్రియల కోసం ఆర్సీఓ రూ.20వేలు అందజేశారు. మృతుని ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్టు సమాచారం.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్రంలో విద్యార్థుల జీవితాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి అన్నారు. ఆదివారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అడపా సంతోష్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా ఆర్ఎల్ మూర్తి హాజరై 'ప్రస్తుత రాజకీయం విద్యారంగంపై ప్రభావాలు' అంశంపై మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలు చేస్తూ చదువుకున్న విద్యార్థులకు ఉపాధి కల్పించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. పేపర్ లీకేజీలతో నష్ట పోయిన నిరుద్యోగులకు నష్ట పరిహారం ఇవ్వకుండా, విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా, గురుకుల విద్యార్థులకు వేసవి సెలవులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ చట్టం తీసుకు రాకుండా విద్యారంగం పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పెండింగ్ మెస్, కాస్మొటిక్, మధ్యాహ్న భోజనం బిల్లులు విడుదల చేయాలని కోరారు. సెలవుల్లో ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు నడపకూడదని చెబుతూనే.. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో సమ్మర్ క్లాస్‌లు ఎట్లా బోధిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దమెర కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి రాజు, బోడ్డు స్మరన్, బోడ్డు కిషోర్, జిల్లా కమిటీ సభ్యులు రాజు, రిత్విక్, విష్ణు, అంజి, సాగర్, శేఖర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రూ. వెయ్యి కోట్ల విలువైన స్థలాలు వెనక్కి

- లీజు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు : మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లీజు నిబంధనలు ఉల్లంఘించి ప్రాజెక్టులు చేపట్టిన వారిపై కేసులు నమోదు చేసినట్టు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వారికి కేటాయించిన రూ.1,000 కోట్ల విలువైన రెండు స్థలాలను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని చెప్పారు. ఏడాది కాలంలో రూ.50 కోట్ల పాత బకాయిలను వసూలు చేసినట్టు తెలిపారు. ఆ భూములను ప్రభుత్వానికి స్వాధీనం చేయడంలో కృషి చేసిన పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎండీ మనోహర్, ఓఎస్‌డీ సత్యనారాయణ, లీగల్ ఆఫీసర్ ఆదిల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. శామీర్‌పేట్, జవహర్‌నగర్‌లోని సర్వే నెంబర్ 12లో సికింద్రాబాద్ గోల్ఫ్ కోర్స్ అభివ ృద్ధి పేరుతో ప్రజయ్ ఇంజనీర్స్ సిండికేట్ సంస్థ 130 ఎకరాల టూరిజం శాఖకు చెందిన భూమిని 2004 సంవత్సరంలో తీసుకుని లీజు నిబంధనలు పాటించలేదని మంత్రి తెలిపారు. సికింద్రాబాద్‌లోని యాత్రి నివాస్ పక్కన ఉన్న 4,600 గజాల విలువైన భూమిని ఇ-సిటీ జెయింట్ స్క్రీన్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ లీజుకు తీసుకుని నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిందని తెలిపారు.

ఆ రెండు సంస్థలు ఎలాంటి ప్రాజెక్టు చేపట్టలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ పర్యాటక సంస్థ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మనోహర్ , ఓఎస్ డీ సత్యనారాయణ, లీగల్ ఆఫీసర్ ఆదిల్ పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్ట్

14 రోజులు రిమాండ్ విధించిన సిబిఐ కోర్టు

అమరావతి: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప వైసిపి ఎంపి తండ్రి వైఎస్.భాస్కర్‌రెడ్డిని సిబిఐ అరెస్టు చేసింది. ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు పది మందితో కూడిన సిబిఐ అధికారుల బృందం రెండు వాహనాల్లో పులివెందులోని భాస్కర్‌రెడ్డి ఇంటికి వచ్చింది. కొన్ని నిమిషాలపాటు ఆయనను విచారించింది. ఆ సమయంలో ఇంట్లోకి ఎవరినీ అనుమతించలేదు. తన వ్యక్తిగత న్యాయవాదిని అనుమతించాలని భాస్కర్‌రెడ్డి కోరినా సిబిఐ అధికారులు స్పందించలేదు. ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఆయన సెల్ ఫోన్‌ను సీజ్ చేశారు. అనంతరం ఆయనను అరెస్ట్ చేసి 120 బి సెక్షన్ కింద రెడ్‌విత్, 302, 201 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు పెట్టారు. ఈ విషయాన్ని వైఎస్ భాస్కర్‌రెడ్డి భార్య లక్ష్మి సమీప బంధువు జనార్ధన్‌రెడ్డికి అరెస్టు మెమోలో తెలియజేశారు. పులివెందుల నుంచి రోడ్డు మార్గంలో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి భాస్కర్‌రెడ్డిని తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. ఆ తర్వాత సిబిఐ కోర్టు న్యాయమూర్తి నివాసంలో జడ్జి ఎదుట హాజరు పర్చారు. ఆయనను విచారిస్తే వివేకానంద రెడ్డి హత్య కుట్రలో కీలక వివరాలు తెలిసే అవకాశం ఉందని, పది రోజులు తమ కస్టడీకి ఇవ్వాలని జడ్జిని కోరారు. అరెస్టు అక్రమమని, రిమాండ్‌ను తిరస్కరించాలని భాస్కర్‌రెడ్డి తరుపు న్యాయవాదులు వాదించారు. అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని, ఎక్కడా ఆగకుండా సుదీర్ఘ ప్రయాణంతో సిబిఐ అధికారులు హైదరాబాద్ తరలించారని జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి... భాస్కర్‌రెడ్డికి ఈ నెల 29 వరకు (14 రోజులు) రిమాండ్ విధించారు. చంచల్‌గూడ జైలుకు తరలించాలని ఆదేశించారు.


జడ్జి ఇంటి నుండి భాస్కర్‌రెడ్డిని జైలుకు తరలిస్తున్న దృశ్యం


పులివెందులలో సిఎం క్యాంపు కార్యాలయం వద్ద అవినాష్ రెడ్డి

కీలక అంశాలు విస్మరిస్తున్న సిబిఐ : అవినాష్ రెడ్డి

మాజీ మంత్రి వై.ఎస్.వివేకానంద హత్య కేసు దర్యాప్తులో సునీతతో సిబిఐ కుమ్మక్కు అయిందని ఎంపి వై.ఎస్.అవినాష్ రెడ్డి ఆరోపించారు. ధైర్యాన్ని కోల్పోకుండా నిజాయితీని నిరూపించుకుంటా మన్నారు. ఆదివారం తన తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి అరెస్ట్ వార్త తెలియగానే వెంటనే పులివెందులకు మధ్యాహ్నం 3.30 గంటలకు చేరుకున్నారు. పులివెందులలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. వివేకా కుమార్తె సునీత చెప్తున్న కోణంలోనే సిబిఐ దర్యాప్తు చేస్తోందని, కీలక అంశాలను విస్మరిస్తోందని ఆరోపించారు. వివేకా ఆస్తికి సంబంధించిన దస్త్రాలను, పేరు మార్పు పత్రాలను దాచి పెట్టమని ఆయన పిఎ కృష్ణారెడ్డికి వివేకా అల్లుడు రాజశేఖర్‌రెడ్డి చెప్పారని ఆరోపించారు. జమ్మలమడుగు ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న సమయంలో వివేకా బావమరిది నరేడ్డి శివ ప్రకాష్ రెడ్డి తనకు ఫోన్ చేసి వివేకా చనిపోయిన విషయం చెప్పారని తెలిపారు. తన తండ్రి భాస్కర్ రెడ్డిని ఊహించని విధంగా సిబిఐ అరెస్ట్ చేసిందన్నారు. వివేకా హత్య విషయాన్ని పోలీసులకు ముందు చెప్పింది తానేనని తెలిపారు. సమాచారం ఇస్తే తననే దోషిగా చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గాలి మాటలు, గాలి కబుర్లు చెప్పడం లేదని, సాక్షుల స్టేట్‌మెంట్ ఆధారంగానే చెప్తున్నానని అన్నారు. దస్తగిరి స్టేట్‌మెంట్లో కీలక అంశాలను సిబిఐ విస్మరించిందని విమర్శించారు. వాస్తవాల ఆధారంగా విచారణ జరపాలన్నారు. అప్రూవర్‌గా మారిన దస్తగిరి ముందస్తు బెయిల్‌కు సిబిఐ సహకరించిందని ఆరోపించారు. దస్తగిరికి బెయిల్ విషయంలో సునీత ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. రెండో భార్యకు ఆస్తి రాసి ఇవ్వాలని వివేకానంద రెడ్డి అనుకున్నారని, ఈ నేపథ్యంలో 2010లో షేక్ మహమ్మద్ అక్బర్‌గా పేరు మార్చుకున్నారని తెలిపారు. దీనికి సంబంధించి స్టాంప్ పేపర్ చోరీ జరిగిందన్నారు. దీనిపైనా, ఏప్రిల్ 3న సిబిఐ దృష్టికి తాను తీసుకొచ్చిన అభ్యర్థనలపైనా విచారణ ఎందుకు

భాస్కర్‌రెడ్డి ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జైలు అధికారులకు సూచించారు. కస్టడీ పిటిషన్‌పై భాస్కర్‌రెడ్డి తరపు న్యాయవాదులు సోమవారం సిబిఐ న్యాయస్థానంలో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయనున్నారు. భాస్కర్‌రెడ్డిని చంచల్‌గూడ జైలుకు సిబిఐ అధికారులు తరలించారు.

బీజేపీది అబద్ధాల మార్చ్

- ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలేవి?
- నిరుద్యోగుల గురించి మాట్లాడే హక్కులేదు
- పేపర్ లీకువీరుల మార్చ్ హాస్యాస్పదం: ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యంవినయ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'వరంగల్‌లో బీజేపీ రాజకీయ నిరుద్యోగుల మార్చ్ జరిగింది. అది అబద్ధాల మార్చ్. ఆ పార్టీకి నిరుద్యోగుల గురించి మాట్లాడే హక్కు లేదు. తెలంగాణలో కాదు ఢిల్లీలో చేయాలి. మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. వాటిపై మోడీని నిలదీయాలి. పేపర్ లీకు వీరులు నిరుద్యోగ మార్చ్ చేయడం హాస్యాస్పదం అందులో నిరుద్యోగులు లేరు.. అడ్డమీద కూలీలే ఉన్నారు' అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్ కె.వాసుదేవరెడ్డితో కలిసి బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగులు ప్రభుత్వం కల్పించిన వసతులతో పరీక్షలకు సిద్ధమవుతున్నారని, రోడ్ల మీదకు ఎవ్వరూ నిరుద్యోగులు రారని అన్నారు. పదో తరగతి పేపర్ల లీకేజీ కుట్రదారు అని వాట్సాప్ చాట్‌లతో రుజువైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌ది గాంధీ సిద్ధాంతం, బీజేపీది గాడ్సే సిద్ధాంతమని విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో బీజేపీ చిచ్చు పెట్టాలనుకుంటోందని విమర్శించారు. విభజన చట్టం అమలుకు ఢిల్లీలో బీజేపీ ధర్నా చేస్తే తామూ మద్దతు ఇస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం దగ్గరకు బీజేపీ నేతలు వస్తే అభివద్ధిపై చర్చిద్దామని సవాల్ విసిరారు. మతం, కులం ఆధారంగా బీజేపీ ప్రజలను విడగొడుతున్నదని, ఆ కుట్రలను బీఆర్ఎస్ తిప్పి కొడుతుందని చెప్పారు. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ బీజేపీకి దమ్ముంటే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యోగాల భర్తీపై తమ పార్టీ ఇప్పటికే శ్వేత పత్రం ప్రకటించిందని గుర్తుచేశారు.

టీడీపీ రాష్ట్ర నూతన కార్యవర్గం

- రెండో విడతలో 31 మందికి చోటు

నవతెలంగాణ - హైదరాబాద్

తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గంలో రెండో విడతలో 31 మందికి, అనుబంధ విభాగాల్లో 36 మందికి చోటు కల్పించారు. అందులో ఉపాధ్యక్షులు- డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, బండి పుల్లయ్య, అలీ మస్కతీ, ప్రధాన కార్యదర్శులుగా - జక్కలి ఐలయ్య యాదవ్(భువనగిరి),ఏ కే గంగాధర్, టీ.మధుసూదన్‌రెడ్డిను ఎంపిక చేశారు. అధికార ప్రతినిధులు నెల్లూరి దుర్గాప్రసాద్, శ్రీనివాస్ నాయుడు, దామెర సత్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కనగాల సాంబశివరావు, మద్దూరి సాయి తులసీ, రవీంద్రచారి, సైదేశ్వర్‌రావు, కళ్యాడపు ఆగయ్య, సంధ్యపోగు రాజశేఖర్, పీ.స్వామి ముదిరాజ్, కార్యదర్శులుగా కొలన్ నర్సింహారెడ్డి, నిరంజన్ ముదిరాజ్, షేక్ బాబా ఖాదర్ అలీ, కొల్లంపల్లి వెంకట్రాములు, ఆత్రం జ్ఞానసుధ, మన్నె సంజీవరావు, డాక్టర్ భరత్ ప్రకాష్, శ్రీమతి అన్నపూర్ణ, నాగండ మురళీ,మీడియా కమిటీ చైర్మన్‌గా టీ.ప్రకాష్‌రెడ్డి, మీడియా వ్యవహారాల కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్ ఎంపిను చేశారు.

ఇండ్లు, వ్యాపారాలు కోల్పోతున్నాం

- ఎంపీ అరవింద్‌కు బ్రౌన్ హైవే విస్తరణ బాధితులు వినతి

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న బ్రౌన్ హైవే విస్తరణతో ఇండ్లు, భవనాలు, వ్యాపారాలు, ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు కోల్పోతున్నామని పలువురు బాధితులు వాపోయారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన పలువురు బాధితులు బీజేపీ నాయకులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డితో కలిసి ఎంపీ అరవింద్‌ను ఆదివారం ఆయన నివాసంలోకలిసి వినతిపత్రం అందజేశారు. బ్రౌన్ హైవే కేంద్ర ప్రభుత్వం పరిధిలోనిదని, కాబట్టి సంబంధిత కేంద్ర మంత్రితో మాట్లాడి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ అరవింద్ తప్పకుండా ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం, మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పినట్టు బాధితులు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో రేంజర్ల గంగారం, గుండోజీ దేవేందర్, చింత ప్రవీణ్, చింత తిరుపతి, హొటల్ రఘు, టీవీఎస్ ధరి, రమణయ్య, చంద్రశేఖర్, రమేష్, తదితరులు ఉన్నారు.

స్టేజీ కూలడంతో.. మంత్రి గంగులకు గాయాలు



నవతెలంగాణ-కరీంనగర్ రూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి గ్రామానికి వెళ్లిన మంత్రి గుంగుల కమలాకర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామంలో చిరుతల రామాయణం నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి గ్రామస్తులను కలుసుకోవాలని భావించారు. చిరుతల రామాయణం జరుగుతున్న వేదికపైకి మంత్రి చేరుకోగానే ఆయన వెంట ద్వితీయ శ్రేణి నాయకులు పెద్ద ఎత్తున స్టేజీ పైకి ఎక్కారు. ఓవర్ లోడ్ కారణంగా డయాస్ కిందకి జారడంతో మంత్రి గంగుల కమలాకర్ కాలికి స్వల్ప గాయం కాగా వెంటనే కరీంనగర్‌లోని ప్రయివేటు ఆస్పత్రికి తీసుకువచ్చి పరీక్షలు నిర్వహించారు. కాలికి ఫ్యాక్చర్ ఏమి కాలేదని నిర్ధారించిన వైద్యులు క్రేప్ బ్యాండేజ్ వేసి రెస్ట్ తీసుకోవాలని సూచించినట్టు సమాచారం. మంత్రి గంగుల కమలాకర్ కాలికి గాయాలైన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, మేయర్ సునీల్ రావు.. మంత్రి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

యూపీలో దారుణ హత్యలను ఖండించండి

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ప్రకటన

న్యూఢిల్లీ : పోలీసు కస్టడీలో ఉన్న అతీక్ అహ్మద్, ఆయన సోదరుడు అష్రఫ్‌లను మీడియా ముందే దారుణంగా హత్య చేయడం ఉత్తర ప్రదేశ్ పూర్తిగా చట్టవిరుద్ధ రాష్ట్రంగా మారినట్టు సూచిస్తుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇద్దరు వ్యక్తులను హత్య చేసిన తీరు అధికారులు కుమ్మక్కయిన పరిస్థితిని సూచిస్తుంది. ఎన్‌కౌంటర్ హత్యలు పునరావృతమవుతుండటం న్యాయవ్యవస్థకు అతీతంగా జరుగుతున్న హత్యలే. ఈ పరిస్థితికి ఆదిత్యనాథ్ ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహించాలి. హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ఉన్నతస్థాయి విచారణ జరగాలి. ఈ హత్యల వెనుక ఉన్న వారందరినీ గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలి.' అని సిపిఎం డిమాండ్ చేసింది.